శ్రీ ర స్తు.

వైద్యశిఖామణియగు
శ్రీమత్సుకల సీతారామాత్మజ పండిత
రఘునాధప్రసాదవిరచిత

# వాజీకరకల్పద్రుమము.

ఆయుర్వేదాద్యనేకగ్రంథంబుల నవలోకించి

## వైద్యులకుమాత్రము

వుపయోగమగునటుల
పిడుగు-సుబ్బరామయ్యగారిచే
ఆంధ్రవచనరూపముగవ్రాయబడి
పండితోత్తములచే పరిష౯రింపబడి

## పిడుగు - సుబ్బరామయ్య

అండ్ సన్ గార్లచే
హిందూరత్నాకర ముద్రాక్షరశాలయందు
మొదటితూరి
ముద్రింపబడి ప్రచురింపంబడియె.

S. No. 697
Acc. No. 26379

౧౯౦౧సం॥ డిసంబరునెల ౧౦ వ తేది
MADRAS.

( All Rights Reserved )

శ్రీరస్తు.

## వాజీకర కల్పద్రుమ విషయసూచిక.


| | పుటసంఖ్య. | | పుటసంఖ్య. |
|---|---|---|---|
| మంగళాచరణము | ౧ | వృద్ధాగుణము | ,, |
| కవిప్రియాప్రార్థన | ,, | తరుణీ - వృద్ధాగుణములు | ,, |
| గ్రంథకరణప్రతిజ్ఞ | ౨ | వాజీకరణపూర్వవిధి- సేవన కాలము | ౧౦ |
| కవిప్రియాప్రశ్నము | ,, | | |
| వైద్యపతివుత్తరము | ,, | వాజీకరణములు | ,, |
| షండత్వనిదానములు | ౩ | శిఖరిణి | ౧౧ |
| షండత్వకారణములు | ౪ | బస్తాండయోగములు | ౧౨ |
| స్త్రీసంసర్గనిషేధకాలము | ౫ | యువాద్యపూపయోగము | ,, |
| స్త్రీసంపర్క అనర్హపురుషుడు | ,, | విదార్యాదియోగము | ౧౩ |
| సంపర్క అనర్హ స్త్రీలు | ,, | ఆత్మగుప్తాదియోగము | ,, |
| రజస్వలాదిసంసర్గఫలము | ౬ | విదారియోగము | ,, |
| సంధ్యాకాలాదులయందు స్త్రీసంపర్కజనితదోషములు | ,, | మధుకచూర్ణయోగము | ౧౪ |
| | | కర్కటకశృంగియోగము | ,, |
| దుర్బలాదులకు స్త్రీసంగమము వలన కలుగుదోషములు | ,, | స్వయంగుప్తాదియోగము | ,, |
| | | ఆమలకయోగము | ,, |
| అపరరాత్ర్యాదిసంగమదోషము | ౭ | అశ్వత్థయోగము | ౧౫ |
| మలమూత్రనిరోధసంసర్గదోషం | ,, | విదారీమూలయోగము | ,, |
| సురతనిరోధజదోషము | ,, | మాషపిష్టయోగము | ,, |
| యుక్తసురతగుణములు | ౮ | ఉచ్చటాయోగము | ౧౬ |
| బాలాది స్త్రీభేదములు | ,, | శతావర్యాదియోగము | ,, |
| బాలాగుణము | ,, | వానర్యాదియోగము | ,, |
| తరుణీగుణము | ౯ | ఆత్మగుప్తాదియోగము | ,, |
| ప్రౌఢగుణము | ,, | మాషోచ్చటాదియోగము | ౧౭ |

| | పుటసంఖ్య. |
|---|---|
| శతావరీగోక్షురకాదియోగము | ,, |
| దేవదార్వాదియోగము | ,, |
| మోచరసయోగము | ౧౮ |
| ఆనులకాదియోగము | ,, |
| గోక్షురకచూర్ణయోగము | ,, |
| తిలచూర్ణయోగము | ,, |
| గోఘృతాదియోగము | ౧౯ |
| మత్స్యయోగము | ,, |
| మాషయోగము | ,, |
| వృద్ధశాల్మలియోగము | ,, |
| లఘుశాల్మలియోగము | ౨౦ |
| శతావరీక్షీరయోగము | ,, |
| —(*)— | |
| అనంగచూడమోదకము | ,, |
| యవగోధూమాదిమోదకము | ౨౧ |
| బృహచ్ఛతావరీమోదకము | ,, |
| రతివల్లభమోదకము | ౨౪ |
| రతివృద్ధిమోదకము | ౨౫ |
| బ్రహ్మపుత్రకామేశ్వరమోదకం | ౨౬ |
| కామాగ్నిసందీపనమోదకము | ౨౭ |
| నిత్యనాథకామేశ్వరమోదకం | ౨౮ |
| మాషాదిమోదకము | ౩౦ |
| లఘుకామేశ్వరమోదకము | ,, |
| —(*)— | |
| వానరీవటి | ౩౨ |
| మదనమంజరీవటిక | ౩౩ |

| | పుటసంఖ్య. |
|---|---|
| అన్యచ్చ | ,, |
| —(*)— | |
| రతివల్లభపూగపాకము | ౩౪ |
| పక్వామ్రపాకము | ౩౬ |
| పిప్పలీపాకము | ౩౭ |
| అమృతభల్లాతకపాకము | ,, |
| అశ్వగంధపాకము | ౩౯ |
| ఖండామ్రకం క్షారప్రదీపోక్తం | ౪౧ |
| —(*)— | |
| వ్యోమాద్యంచూర్ణము | ౪౩ |
| నారసింహచూర్ణము | ౪౪ |
| ముసల్యాభ్రకం | ౪౬ |
| గగనాయసం | ,, |
| —(*)— | |
| కూష్మాండావలేహము | ౪౭ |
| మరిచావలేహము | ౪౮ |
| కాశ్మీరకావలేహము | ౪౯ |
| బృహద్గోక్షురాదిలేహ్యము | ౫౦ |
| మన్మథాభ్రరసము శివోక్తం | ౫౧ |
| పంచబాణరసము | ౫౨ |
| చంద్రోదయరసము | ౫౩ |
| పుష్పధన్వరసము | ౫౫ |
| మకరధ్వజరసము | ,, |
| లఘుపుష్పధన్వరసము | ౫౬ |
| హరశశాంకరసము | ౫౭ |
| మదనకామదేవరసము | ౫౮ |





| | పుటసంఖ్య. |
|---|---|
| కామధేనురసము | ౫౯ |
| మదనసుందరరసము | ,, |
| పూర్ణచంద్రరసము | ౬౦ |
| గంధామృతరసము | ,, |
| పూర్ణేందురసము | ౬౧ |
| మదనోదయరసము | ,, |
| సిద్ధశాల్మలీకల్పం | ౬౨ |
| —(*)— | |
| కామవర్ధనచూర్ణము | ౬౩ |
| ధాతుస్తంభకరీవటి | ,, |
| దృఢీకరణము | ౬౪ |
| —(*)— | |
| స్త్రీరోగనిదానచికిత్సం. | |
| శుద్ధార్తవలక్షణము | ౬౫ |

| | పుటసంఖ్య. |
|---|---|
| ప్రదరలక్షణము | ౬౬ |
| అసృగ్దరసామాన్యలక్షణము | ౬౭ |
| వాతజ అసృగ్దరలక్షణము | ,, |
| పైత్తికాసృగ్దరలక్షణము | ,, |
| శ్లైష్మికాసృగ్దరలక్షణము | ౬౮ |
| సన్నిపాతజాసృగ్దరలక్షణము | ,, |
| అసాధ్యఅసృగ్దరరోగలక్షణము | ౬౯ |
| సూతికారోగలక్షణము | ,, |
| ప్రదరచికిత్స | ౭౦ |
| సూతికారోగచికిత్స | ౭౧ |
| సోమరోగనిదానము | ౭౨ |
| సోమరోగచికిత్స | ౭౩ |


—(*)—

వాజీకరకల్పద్రుమ విషయసూచిక ముగిసెను.

శ్రీరస్తు.

## విక్రయమునకు దొరికెడు సంస్కృతాంధ్ర గ్రంథములజాబితా.

| | | | |
|---|---|---|---|
| అనుపానరత్నాకరము - తెనుగుతాత్పర్యసహితము | ౦ | ౧౨ | ౦ |
| కాలజ్ఞానము | ౦ | ౪ | ౦ |
| గుణపాఠము ద్రవ్యగుణముల దెలుపునది | ౨ | ౮ | ౦ |
| చికిత్సారత్నము - స్త్రీరోగ బాలరోగ చికిత్సలుగలది | ౧ | ౧ | ౦ |
| చింతామణి (వైద్యము) | ౬ | ౦ | ౦ |
| ధన్వంతరినిఘంటువు - ద్రవ్యముల పర్యాయనామములను గుణములను దెలుపునది | ౨ | ౮ | ౦ |
| నాడీనక్షత్రమాల - నాడీనిర్ణయము, అశ్వినీదేవతలచే నిర్మింపబడినది | ౦ | ౪ | ౦ |
| బసవరాజీయము | ౭ | ౦ | ౦ |
| వాజీకరకల్పద్రుమము - తెనుగు తాత్పర్యసహితము (నూతనగ్రంథము) | ౦ | ౧౨ | ౦ |
| వైద్యనైఘంటిక పదపారిజాతము అను అకారాది వైద్యనిఘంటువు | ౪ | ౮ | ౦ |
| వైద్యామృతము | ౧ | ౦ | ౦ |
| అధ్యాత్మ రామాయణము - సవ్యాఖ్యానము | ౨ | ౮ | ౦ |
| ఆంధ్రపదపారిజాతము అను అకారాది శుద్ధాంధ్ర నిఘంటువు సోదాహరణముల సహితము | ౨ | ౮ | ౦ |
| శబ్దార్థకల్పతరువు అనగా సంస్కృతపదములకు తెనుగర్థము తెలుపు నిఘంటువు | ౨ | ౮ | ౦ |
| జాతకాలంకారము | ౧ | ౬ | ౦ |
| యవనజాతకము (నూతనగ్రంథము) | ౧ | ౮ | ౦ |
| అష్టోత్తరశతోపనిషత్తు - దళసరికాగితముల ప్రతి | ౬ | ౦ | ౦ |
| డిటో పలచనికాగితముల ప్రతి | ౪ | ౦ | ౦ |
| ధర్మసింధువు | ౨ | ౮ | ౦ |
| భామినీసుగుణమంజరి స్త్రీనీతిశాస్త్రము | ౦ | ౨ | ౦ |

శ్రీరస్తు.

శ్రీమత్త్రిపురసుందర్యై నమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# వాజీకరకల్పద్రుమము.

### మంగళాచరణము.

శ్లో॥ శ్రీసీతాకాంతో మే హృదయాగారే ససీత ఏవాద్ధా । నివసతు మన్మథమన్మథ ఇత్యేతేనైవ మే స్తి సర్వార్థః॥

తా॥ శ్రీ సీతాసమన్వితుండును, మన్మథునికంటె అధికమైన సౌందర్యముగలవాడును నైన శ్రీరామచంద్రుడు నా హృదయగృహమునందు సీతతోడ నెల్లప్పుడును నివసించుగాక. ఇట్లు వసించుటచేతనే నాకు సర్వాభీష్టసిద్ధి నిస్సంశయముగ కలుగును.

(గ్రంథారంభమున తమచే నారంభింపబడు గ్రంథము, నిర్విఘ్నముగ పరిసమాప్తియగుటకై ఇష్టదేవతా నమస్కారము ఆవశ్యకమగుటం జేసి ఈ గ్రంథకర్త, యిపుడు ఆరంభించిన "వాజీకరకల్పద్రుమము" అను నీ గ్రంథము నిర్విఘ్నముగ పరిపూర్తిని జేయుటకై తన యిష్టదేవతయగు శ్రీ సీతారామచంద్రునుద్దేశించి నమస్కారరూపమైన మంగళమును గ్రంథారంభమున జేసెను.)

### కవిప్రియాప్రార్థన.

శ్లో॥ తరుణతరణిరివ తమసాం రుజాం సమూహం వినాశితుం యత్తః ।
వాజీకరాన్సయోగానాఖ్యాహి త్వం తతస్సువైద్యపతే॥

తా॥ ఓ వైద్యపతీ! మధ్యాహ్నమందలి సూర్యుఁడు అంధకార సమూహమును నశింపజేయుభంగి, నీవు మనుజులకుకలుగు నానావిధదారుణరోగసమూహములను నశింపజేయుటకు విశేషసామర్థ్యముగలవాఁడవు. కావున నిపుడు నీవు వాజీకరయోగములనన్నిటిని నాకు విశదముగ జెప్పుము అని వైద్యపతి అను నీ గ్రంథకర్తయొక్క ప్రియురాలు యీ కవిని ప్రార్థించెను.

గ్రంథకరణప్రతిజ్ఞ.

శ్లో॥ జగదుదయాదిమలీలం నత్వా దేవంవరోరుపచయామి । వాజీకరకల్పద్రుమమయేసునయనేకోకిలకలరావే॥

తా॥ సుందరమైన నేత్రములును, కోకిల స్వరమువంటి మనోహరమైన కంఠస్వరమునుగల ఓ ప్రియురాలా! సకలజగత్సృష్టి స్థితి సంహార లీలారసికుండైనభగవంతుని నమస్కరించి "వాజీకరకల్పద్రుమము" అను నీ గ్రంథమును రచియించి నీకు జెప్పెద వినుము, అని కవిప్రియ అను పేరుగల ప్రియురాలికి వైద్యపతియను యీ గ్రంథకర్త చెప్పెను.

కవిప్రియాప్రశ్నము.

శ్లో॥ అయివరదకమలసులోచనమైరపిషంఢోభవేన్నరోల్పబలః । ఆయత్నైస్తానిచమేప్రథమంచాథప్రతిక్రియాంమతిమన్ ॥

తా॥ తామరపుష్పమువంటి సుందరమైన నేత్రములుగల ఓ మనోనాయకా! ఈ లోకమునందు మనుజుఁడు యేకారణములచేత షండుఁడును, దుర్బలుఁడుగను యగుచున్నాఁడో ఆ కారణములను, ఆ షండత్వమును, దుర్బలత్వమును బోగొట్టునట్టి చికిత్సలను నాకు ప్రథమము జెప్పవలెను.

వైద్యపతి వుత్తరము.

శ్లో॥ తరుణకమలదళనయనే ప్రలలితశయనే కేలికల్మాజయనే । శృణుకుంజరవరగమనే షాండ్యనిదానాన్యథప్రతీకారం॥



తా॥ వికసించిన తామర రేకులవంటి నేత్రములు, కేళికయందుశక్తి శ్రేష్ఠమైన ఏనుగ గమనమువంటి గమనముగల ఓ ప్రియురాలా! లోకమునందు మనుజులకు గలుగు షండత్వ నిదానములను ప్రథమమునజెప్పి, అనంతరము వానిచికిత్సలను జక్కగ జెప్పెద వినుము.

షండత్వ నిదానములు.

శ్లో॥ భయశోకక్రోధాద్యైర్మానసదుఃఖైశ్చయోషితాసాకం। ద్వేషాన్వితయాబాలేమైథునయోగేనషండతాభవతి ॥

తా॥ ఓ బాలా! భయము, దుఃఖము, కోపము మొదలగు మనోదోషంబులచేతను, తనయందు ద్వేషముగల స్త్రీతో చేరుటచేతను, మనుజులకు షండత్వము గలుగుచున్నయది. ఇది ప్రథమ నిదానము.

శ్లో॥ కటూష్ణలవణామ్లాద్యైరతిమాత్రోపసేవితైశ్చభవేత్ । పిత్తాద్వీర్యవినాశస్తేనచషాండ్యంద్వితీయకంభవతి ॥

తా॥ కారము ఉష్ణము లవణము పులుసు మొదలగు రసములుగల పదార్థములను అధికముగ సేవించుటచే పిత్తము ప్రకోపించి మనుజులయొక్క వీర్యమును నశింపజేయుచున్నయది. దానిచేత మనుజులకు షండత్వము కలుగుచున్నది. ఇది రెండవ నిదానము.

శ్లో॥ వ్యవాయశీలోత్యర్థంవాజీకరణౌషధానిచేన్నభజేత్ । సచలభతేధ్వజభంగంతేనచషాండ్యంతృతీయకంభవతి ॥

తా॥ విశేషముగ స్త్రీ సంగమము జేయునట్టి స్వభావముగల మనుజుఁడు, శుక్రవృద్ధికి కారణమైన వాజీకరణౌషధములను సేవింపకుండిన వానికి ధ్వజభంగము కలుగుచున్నయది. దానిచేత షండత్వము కలుగును. ఇదిమూఁడవ నిదానము.

శ్లో॥ మేఢ్రగదేనచమహతా గజవరశాబకనికుంభపీనకుచే । మృగవరశాబకనయనే కాంతేషాండ్యం చతుర్థకంభవతి ॥

తా॥ సర్వాంగసుందరియగు ఓ కాంతా ! మనుజులకు కొన్ని కారణములవలన గలిగిన మేహనరోగములచే షంఢత్వము కలుగును. ఇది నాలుగవ నిదానము.

శ్లో॥ వీర్యవహాయాధమనీ తస్యాశ్ఛేదాన్నితంబవిస్తారే। కనకకలశకుచ యుగ్మే కాంతేషాండ్యంచపంచమంభవతి

తా॥ సుందరములైన అంగములుగల ఓ కాంతామణీ ! మనుజులకు వీర్యమును వహించునట్టినాడి యేదోయొక కారణమువలన భిన్నమైనయడల షండత్వముకలుగును- ఇది అయిదవ నిదానము.

శ్లో॥ బహువీర్యస్యబలవత స్సురతేచ్ఛాయామపి బలసంరోధాత్ । స్థిరబలనిమిత్త జాతంలలనేషాండ్యంభవతితథాషష్టమ్ ॥

తా॥ మిక్కిలి బలవంతుడును విశేషవీర్యవృద్ధిగలవాడును నగు మనుజునికి సంగమమునందు యిచ్ఛగలుగుచుండగా, దానిని బలాత్కారముగ నడ్డగించుటవలన షండత్వము కలుగును. ఇది ఆరవ నిదానము.

శ్లో॥ ఆజనుషోయోఽశుక్రస్తస్యసప్తమంయత్షాండ్యంభవతి। తదసాధ్యంగదితంమర్మచ్ఛేదాచ్చయద్భిషగ్వర్యైః ॥

తా॥ మరియు, మనుజులకు జన్మాంతర పాపవిశేషముచేత జననకాలము మొదలుకొనియే శుక్లమే లేకయుండును. ఇది యేడవ నిదానము. ఈ పైజెప్పంబడిన ఏడువిధములగు షండత్వములలో జననకాలము మొదలుకొని కలిగిన షండత్వము, ధమనీభంగమువలన కలిగిన షండత్వము ఈ రెండును చికిత్సలకసాధ్యంబులని వైద్యవరులు వచించెదరు.

షండత్వ కారణములు.

శ్లో॥ పూతిభగేపాయౌవా హస్తవిఘాతైర్నిపాతయేద్ధ్వజం। సోపిలభేద్ధ్వజభంగంయశ్చ్యుతవీర్యంచరోధయేత్సురతే॥

తా॥ యోనిదోషముగల స్త్రీతోఁ జేరుటచేతను గుదసురతముచేతను హస్తసురతముచేతను వీర్యమును వెడలింపజేయుటవలన ధ్వజభంగము కలుగును. మరియు సంసర్గకాలమునందు హృదయాదిశుక్లస్థానములయందుండి వెడలిన వీర్యమును నడ్డగించినచో షండత్వముకలుగును.



స్త్రీ సంసర్గ నిషేధకాలము.

శ్లో॥ గోసర్గేఽర్ధనిశాయాంప్రాతఃకాలేతథాచమధ్యాహ్నే। పర్వసునైవభజేన్నారీమాయుస్సుఖేప్సురబ్జాక్షి ॥

తా॥ తామరరేకులవంటి నేత్రములుగలదానా ! ఆయుర్వృద్ధి సౌఖ్యము వీటినిగోరు పురుషుడు, అపరరాత్రులయందును అర్ధరాత్రియందును ప్రాతఃకాలమునందును మధ్యాహ్నమునందును అమావాస్యా పౌర్ణమి మొదలగు పర్వకాలములయందును స్త్రీతోఁ జేరగూడదు.

స్త్రీ సంపర్క అనర్హపురుషుడు.

శ్లో॥ అత్యాశితః క్షుధార్తశ్శ్రమితశ్చాధృతిః పిపాసితో బాలః। రోగీచాకామార్తోఽకామాం నారీంనచైవసంసేవేత్ ॥

తా॥ ఆహారమును అధికముగభుజించినవాఁడును, విశేషఆకలిగలవాఁడును, బడలికజెందినవాఁడును, ఉత్సాహములేనివాడును,విశేషదప్పిగలవాఁడును, బాలుఁడును,జ్వరాదిరోగముగలవాఁడును, స్త్రీలతోఁ జేరకూడదు, మరియుతనయందిచ్ఛలేనట్టి స్త్రీతోఁ దాను జేరకూడదు .

సంపర్క అనర్హస్త్రీలు.

శ్లో॥ మలినాంరజస్వలామపి రోగార్తామప్రియాంనసేవేత । వృద్ధాంవయసావర్ణైర్వావృద్ధాం యోనిరోగార్తాం ॥ హీనాంగింద్వేష్యామపితథా సగోత్రాంచ గర్భిణీంయోషాం । గురుపత్నీంప్రవ్రజితాం నోపేయాచ్ఛంకితోఽతివైగుణ్యాత్ ॥

తా॥ మలినశరీరముగలదియు, రజస్వలగానుండునదియు. లేకరోగపీడితురాలైనదియును, తనయందిష్టములేక యుండునదియును, తనకన్న అధికవయస్సుగలదియు, వృద్ధురాలుగనుండునదియు, యోనిరోగముచే పీడింపబడుచుండునదియు, పాదాద్యంగములు హీనముగనుండునదియు, తనయందు ద్వేషముగలదియు, స్వగోత్రముగలదియు,

గర్భవతియు, తనకుపూజ్యులైన పెద్దలకు పత్నియును, సన్యాసివేషము ధరించినదియునైన స్త్రీలతో బుద్ధిమంతులైన పురుషులు యెప్పుడున్ను చేరకూడదు.

రజస్వలాది సంసర్గఫలము.

శ్లో॥ రజస్వలాంభజతోనుర్ద్రష్ట్వా యుస్తేజసాంచధర్మస్య । హా నిర్గురుపత్నీమపితథాసగోత్రాం వృద్ధాంప్రవ్రజితాం ॥

తా॥ రజస్వలగనుండుస్త్రీ, గురుపత్ని, స్వగోత్రురాలైనస్త్రీ, వృద్ధస్త్రీ, సన్యాసాశ్రమమునుధరించినస్త్రీ వీరలతోజేరిన, నేత్రములు, ఆయుస్సు, తేజస్సు, ధర్మము ఇవినశించును. గనుకయిటులజేయకూడదు.

సంధ్యాకాలాదులయందు స్త్రీ సంపర్క జనితదోషములు.

శ్లో॥ సంధ్యాపర్వసుహానిర్ధర్మాయుషోర్బలస్యచరోగిణ్యా । గర్భిణ్యాసహసురతేప్రియేభవేదయిపీడాగర్భస్య ॥

తా॥ సంధ్యాకాలములు, పర్వకాలములు వీనియందు స్త్రీలతోజేరిన ధర్మము, బలము, ఆయుస్సు వీటికిహానికలుగును. మరియు రోగముగలస్త్రీతోజేరిన దారుణమైన రోగము సంభవించును. గర్భిణులతోజేరిన గర్భమునకు బాధకలుగును. గనుక నటులంజేయంజనదు.

దుర్బలాదులకు స్త్రీసంగమము వలనకలుగుదోషములు.

శ్లో॥ గతబలతృట్క్షుచ్ఛ్రమిణాంవాయోః కోపస్తథాచవీర్యహతిః । మధ్యాహ్నేమైథునతోరుజినాం వృద్ధిర్గదస్యమోహమృతీ ॥

తా॥ దుర్బలులు, దప్పిగలవారు, ఆకలిగొన్నవారు, బడలికజెందియుండువారు వీరలు స్త్రీతోజేరిన, వాతము ప్రకోపించి వీర్యనాశనమును గలుగంజేయు. మరియు మధ్యాహ్నమున స్త్రీసంగమంబొనర్చిన ఆయుస్సుక్షయించును. రోగి సంగమముజేసిన రోగము వృద్ధిజెందుటయేగాక మూర్ఛ మరణము యివిసగా గలుగును.



అపరరాత్ర్యాది సంగమదోషము.

శ్లో॥ ప్రత్యూషేచనిశీథే పిత్తమారుతప్రకోపసంభవతి । తిర్యగ్యోనావాయాదుష్టభగేకరతలేధ్వజస్యహతిః ॥

తా॥ అపరరాత్రులయందును, అర్ధరాత్రములయందును స్త్రీసంగమంబొనర్చిన వాతము ప్రకోపించి పలువిధరోగములను గలుగంజేయు. తిర్యగ్యోనుల (పశ్వాదుల) తో సంగమముజేసినను, గుదము రోగయుక్తభగము వీనియందు సంపర్కముజేసినను, హస్తసురతము జేసినను ధ్వజభంగము కలుగును. గానవిటులనెన్నటికిని జేయగూడదు.

మలమూత్రనిరోధ సంసర్గదోషము.

శ్లో॥ మలమూత్రవేగయుక్తో నారీంసేవేత్తథైవచోత్తానః । శుక్రాశ్మరీంసలభతే శయానఏవంలభేతకటిపీడాం ॥

తా॥ మనుజుడు మలమూత్రాదుల వేగమునునడ్డగించి సంగమముజేసిన వానికి శుక్రాశ్మరిరోగముకలుగును. శయనవిధితప్ప మరీయేవిధముచేతనైన సంగమంబొనర్చిన నడుమునందు వుపద్రవముకలుగును.

సురతనిరోధజదోషము.

శ్లో॥ సురతేచ్ఛామనుజానాం నిత్యంసంజాయతేకాంతే । తదకుర్వతఃప్రమేహోమేదోవృద్ధిస్తనౌచశైథిల్యం ॥ తస్మాద్యత్నేనితరాంరమయేద్రమణీమనంగమదమత్తః । మత్తోనిశామయత్వంరతయత్నానాంగుణానహంవచ్మే ॥

తా॥ ఓకాంతా ! మనుజులకు ప్రతిదినమందును సురతమందిచ్ఛ గలుగుచుండును. అట్లుకలుగునపుడు దానినిచేయకుండిన ప్రమేహము, శరీరమునమేదోవృద్ధి, ముసలితనముకలుగును. కావున మన్మథోద్దీపనముగలవాడు బహుజాగరూకతతో యౌవ్వనస్త్రీ సంగమంబొనర్చవలయును. అట్టిపురుషులకుకలుగు గుణములను జెప్పెదవినుము.

### యుక్తసురతగుణములు.

శ్లో॥ మందజరాబలవంత స్సువర్ణవపుషఃసుఖంసుజీవంతి। స్థిరోపాచితమాంసాస్తేయేస్యుర్యత్తానరాస్సదాసురతే॥

తా॥ జాగరూకతతోయుక్తమైన స్త్రీలయందు సురతంబొనర్చు పురుషులకు శరీరబలము, ముసలితనమురాకుండుట, బంగారుఛాయ గలకాంతి,శరీరమునదుర్మాంసము వృద్ధిజెందకయుండుట యీగుణములు గలుగుటయేగాక వారు చిరకాలము సుఖముగజీవించియుందురు.

### బాలాది స్త్రీభేదములు.

శ్లో॥ సంతిచతుష్టానార్యోవయః ప్రభేదేనమీనలోలాక్షి । బాలా తరుణీప్రౌఢావృద్ధాస్తాసాంత తేర్గుణాన్వక్ష్యే॥

తా॥ మత్స్యములవలె చంచలముగనుండు నేత్రములుగల ఓ ప్రియురాలా! స్త్రీలువయస్సుయొక్క భేదముచేత బాలా తరుణి ప్రౌఢ వృద్ధ అని నాలుగువిధములుగనుందురు. వార్లతో సురతమునగలుగు గుణములజెప్పెద.

### బాలాగుణము.

శ్లో॥ బాలాషోడశవర్షారుద్ర సమాభ్యస్సమారభ్య । సాసుహితా సర్వర్తుషుబలముత్సాహంవివర్ధయతివీర్యం ॥ అయిశరదంబుజనయనేశరదిగ్రీష్మేవిశేషతస్సైవ । గుణదాపుంసఃక్షణదాక్షణదాయాంక్షణేక్షణే చదివా॥

తా॥ స్త్రీ, పదునొకండవవయస్సు మొదలుకొని పదహారవసంవత్సరము పూర్తియగువరకు "బాలా" యనిజెప్పబడును. అట్టిబాలతో సర్వఋతువులయందును సంగమముజేయవచ్చును. మరియు దానివలన పురుషులకు బలము, పుత్సాహము, వీర్యము యివివిశేషముగ వృద్ధిజెందును. మరియు నాబాలతో శరద్గ్రీష్మ కాలములలో పగటియందును, రాత్రియందును సురతముజేసిన పురుషునికి విశేషసంతోషమును గలుగజేయుటయేగాక శరీరబలపుష్ట్యాదులను గలుగజేయును.



### తరుణీగుణము.

శ్లో॥ షోడశవర్షాదూర్ధ్వం ద్వాత్రింశద్వత్సరావధింతరుణీ । శీతే హితాఽన్యథాసాసు రతాధిక్యాచ్చనాశయేచ్ఛక్తిం॥

తా॥ స్త్రీ,పదహారుసంవత్సరములకుపైన ముప్పదిరెండవవత్సరము వరకు "తరుణి" యనిజెప్పబడును. ఈతరుణియను స్త్రీతో శీతకాలమునమాత్రము సంపర్కముజేసిన హితము కలుగును. ఇతరకాలమున మిక్కుటముగ సురతముజేసిన,పురుషునికి వీర్యశక్తులనునశింపజేయును

### ప్రౌఢగుణము.

శ్లో॥ ద్వాత్రింశద్వర్షేభ్యఃపంచాశద్వత్సరావధింప్రౌఢా! జరాంస ముద్భావయతేహితా వసంతప్రావృడ్వర్షాసు॥

తా॥ స్త్రీ,ముప్పదిరెండవ సంవత్సరము మొదలుకొని యాభైసంవత్సరములవరకు ప్రౌఢయనిబంగు. ఇట్టిస్త్రీతో వసంతవర్షాకాలములయందు సురతంబొనర్పవలయును. అయితే ఇట్టి స్త్రీ సంపర్కము పురుషులకు శీఘ్రములోనే ముసలితనమును పుట్టించును.

### వృద్ధాగుణము.

శ్లో॥ తదుత్తరంస్యాద్వృద్ధాసురతోత్సవేనవర్జితాసాపై । తతోఽహితాసర్వర్తుషునాఽయుస్సాక్షమేకదాపినాసేవేత్॥

తా॥ స్త్రీ,యాభైసంవత్సరములకుపైన వృద్ధయనిపిలువంబడును. అట్టిస్త్రీని సురతంబునందు వర్జించవలయును. ఆయురారోగ్యములను గోరుపురుషుడు ఏకాలములయందును వృద్ధస్త్రీతో సంపర్కము జేయగూడదు.

### తరుణీ - వృద్ధాగుణములు.

శ్లో॥ వృద్ధోఽపిచతరుణత్వంలభేతతరుణీనిషేవణాల్లలనే। స్థవిరాయతేచతరుణోవయోధికాంసంభజేద్దియదినారీమ్॥

తా॥ ఓ కాంతా! యౌవ్వనస్త్రీ సంభోగమువలన వృద్ధుడు యౌవ్వనమును జెందును. వృద్ధస్త్రీ సంభోగమువలన యౌవ్వనపురుషుడు

డు త్వరలోవృద్ధుడునుగనగును. మరియు పురుషుడు యెప్పుడును తనకంటె అధికవయస్సుగల స్త్రీలతోసంపర్కముజేయకూడదు.

### వాజీకరణ పూర్వవిధి, సేవనకాలము.

శ్లో॥ సంశుద్ధశ్చనిరోగోయోగాన్వాజీకరాన్నిషేవేత । షోడశవర్షాదూర్ధ్వంసప్తత్యంతంతతోఽధఊర్ధ్వంన॥

తా॥ పురుషుడు వమనవిరేచనాదులచే శరీరమును శుద్ధిజేసుకొని ఆయుర్వేదములో జెప్పబడియుండు వాజీకరయోగములను, పదహారుసంవత్సరములకుపైన డెబ్బదిస్సంవత్సరములవరకు సేవింపవలయును, పదహారుసంవత్సరముల వయస్సుకుమునుపుగాని, డెబ్బదిసంవత్సరములకు ఆవలగాని వాజీకరయోగములను సేవించిన నిష్ప్రయోజనములగును. మరియు శరీరమున రోగమున్నప్పుడు వాజీకరణయోగములను సేవింపగూడదు.

### వాజీకరణములు.

శ్లో॥ వనంసుందరంసత్తరూద్యానకంచ మనస్సౌఖ్యదంసర్వమారోగ్యదంయత్ । సదాహారకంమద్యపానం విహారంమనోహారిగీతంతథా స్త్రీసుబాలా । విచిత్రాణిభోజ్యాని సుస్పర్శసౌఖ్యంవచాంస్యేవ కర్ణాభిరామాణికాంతే । నిశాచంద్రయుక్తాసుతాంబూలకంచస్రజస్సుప్రసూనావిచిత్రాఃకథాశ్చ । మనోజ్ఞాస్సుగంధాస్సురూపాణి రామేమనోజ్ఞానిచాంజ్యంనవంగోపయశ్చ । ఇమాన్యాహురేతానిసద్వైద్యభూపానరాణాంసువాజీకరాణ్యేవనిత్యం॥

తా॥ ప్రశస్తమైన నానావిధవృక్షసమూహములు గలదియు మనస్సౌఖ్యమునుగలుగజేయునదియు దృష్టికి రమ్యముగనుండు వుద్యానవనము, ఎల్లప్పుడు శరీరారోగ్యమును వృద్ధిజేయునదియు మనస్సుకు ప్రియముగనుండునదియునైన మంచిఆహారము, ఉత్కృష్టములైన మద్యపానము, తనకుసమానవయస్సుగల సన్మిత్రులతో విహారము, మనస్సును అపహరించునట్టి సంగీతము, స్వభావముగానే సర్వాంగ సౌందర్యముగలదిగను, ౧౬ సంవత్సరముల వయస్సుగలదిగను, సంగీతాది



కలాపాండిత్యముగలదిగనునుండు బాలారత్నము, దృష్టికిని మనస్సునకును జిహ్వకును రుచికరంబులైన నానావిధభక్ష్యములు, చెవులకు విశేష ఆనందమును గలుగంజేయునట్టి రసికసంభాషణములు, పూర్ణచంద్రప్రకాశముతో గూడియుండు రాత్రులు, పచ్చకర్పూరము మొదలగు సుగంధద్రవ్యములతోజేరియుండు తాంబూలము, మల్లికా జాజిమొదలగు మనోహరమైన పుష్పమాలికల్లు, మనస్సంతోషము గలుగజేయునట్టి నానావిధకథలు, కస్తూరిమొదలగు మనోహర గంధములు, రోగరహితముగ యౌవ్వనవయస్సు గలదిగనుండు ఆవుపాలు, ఆవునెయ్యి, (అపుడుపితికి కాచినపాలు, అపుడు వెన్నకాచిననెయ్యి,) ఇవియన్నియు సామాన్యముగ వాజీకరణములని వైద్యశ్రేష్ఠులు వక్కాణించుచున్నారు.

### శిఖరిణీ.

శ్లో॥ దధిద్విప్రస్థస్యాజ్జలవిరహితం కంజవదనేసితాప్రస్థంక్షౌద్రంపలపరమితంవిశ్వరజసః । ప్రియేటంకంచూర్ణం మరిచభవమాజ్యంతుపలికంలవంగంకర్షైకం సకలమిదమేకత్రమిలితం ! మృదోభాండేబాలామలయజసునాభ్యబ్జసలిలైర్విలిప్తే సంధూప్తేఽగరుజవరధూమేనలలితే। పటేసూక్ష్మేఘృష్టేర్దలతి యదుహస్తేనవిగదా సువృష్యాబల్యేయంబలవతిరసాలాశిఖరిణీ॥

తా॥ ఉదకముచేర్చని గట్టి ఆవుపెరుగు ౨ ప్రస్థములు, ఖండశర్కర ౧ ప్రస్థము, తేనె ౧ పలము, వస్త్రఘాలితమొనర్చబడిన శొంఠిచూర్ణము ౧ పలము, మిరియాలచూర్ణము ౧ కర్షము, ఆవునెయ్యి ౧ పలము, లవంగచూర్ణము ౧ కర్షము వీటినన్నిటిని సేకముగజేర్చి ఎట్టి కుండలోపలికి పచ్చకర్పూరము చందనము కస్తూరి వీటిని నీళ్లతో చాది చక్కగలేపనముజేసి, మంచి అగరుచెక్కయొక్క ధూపమును పట్టించి, ఆకుండయొక్క మూతికి సన్నగ తెల్లగ నిర్మలముగనుండు వస్త్రముకట్టి దానిపై పైజెప్పిన శొంఠిచూర్ణాదులు చేర్చబడిన గట్టిపెరుగునువుంచి మురికిలేనిహస్తముచే మెల్లగమర్దించిన ఆకుండలోప్ర

లికి జారునట్టి ఆపెరుగురసము రసాలా యనఁబడును. ఇది మనుజులకు సమస్తరోగములనుబోఁగొట్టి శుక్రవృద్ధిని, బలమును గలుగఁజేసును ఇది శిఖరిణి యనియును జెప్పంబడును. దీనిని సురతేచ్ఛగలవారు అవశ్యకముగ ద్రాగవలయును.

బస్తాండయోగములు.

శ్లో॥ యఃఖాదతిబస్తాండేక్షీరసర్పిషాసుసాధితంమనుజః । కృత్వా లవణోపేతేప్రమదాశతకంనిరంతరంగచ్ఛేత్॥

తా॥ మేకవృషణములను, ఆవుపాలలోగాని, ఆవునేతిలోగానిచక్కఁగవుడికించి అందుకొంచము సైంధవలవణమునుజేర్చి సేవించిన విశేషవీర్యవృద్ధి, ధాతుపుష్టి యివిగలుగును.

శ్లో॥ బస్తాండసిద్ధగోక్షీరేభావయేదసకృత్తిలాన్। శిశుమారవసాసిద్ధాశ్శష్కుల్యస్తైస్తిలైఃకృతాః। యస్తాఃఖాదేత్సనాగచ్ఛేత్ స్త్రీణాంశతమపూర్వవత్ । బస్తాండసిద్ధగోక్షీరభావితానసకృత్తిలాన్ । యఃఖాదేత్ససితాన్గచ్ఛేత్స స్త్రీశతమపూర్వవత్॥

తా॥ మేకవృషణములనుజేర్చి కాచబడిన ఆవుపాలలో నల్లనువ్వులను పలుమారు భావనజేసినపిదప నూరి వడలుతట్టి శిశుమారము అనెడు మత్స్యముయొక్కక్రొవ్వులో పాకముజేసి జాఠరాగ్నిబలానుగుణ్యముగ భక్షించిన మనుజులకు అపూర్వమైన ధాతుపుష్టిగలుగును. మరియు పైజెప్పినప్రకారము కాచబడిన ఆవుపాలలో నల్లనువ్వులను పలుమారుభావనజేసి అందు ఖండశర్కరనుజేర్చిభక్షించిన మనుజులకు అద్భుతమైన వీర్యవృద్ధిగలుగును.

యవాద్యపూపయోగము.

శ్లో॥ యవగోధూమశాలీనాంపిప్పలీమాషయోస్సమం । చూర్ణంపూపాలికాస్తస్యపాచయేద్గవ్యసర్పిషా। తాస్సంభక్ష్యపిబేత్క్షీరంశర్కరామధురంప్రియే । రామయేద్రమణీంకామందశవారంనిరంతరం॥



తా॥ యవలు, గోధుమలు, ఎఱ్ఱసంబాబియ్యము, పిప్పళ్లు, మినుములు వీటిని ప్రత్యేకము సమభాగములుగగ్రహించి, చూర్ణముజేసి, అందుపుదకముజేర్చి చక్కఁగమర్దించి, ఆవునేతిలో పిండివంటలుజేసి, భక్షించి, శర్కరజేర్చబడిన ఆవుపాలనుత్రాగిన అతిశయమైన వీర్యవృద్ధిగలుగును.

విదార్యాదియోగము.

శ్లో॥ విదారీపిప్పలీశాలిప్రియాలేక్షురకాద్రుజః । పృథక్స్వగుప్తామూలాచ్చకుడవాంశంతథామధు । తులార్ధంశర్కరాచూర్ణాత్ప్రస్థార్ధంనవసర్పిషః ! సోఽక్షమాత్రమతఃఖాదేద్యస్యరామాశతంగృహే॥

తా॥ నేలగుమ్ముడు, పిప్పళ్లు, ఎఱ్ఱసంబాబియ్యము, సారపప్పు, గొలిమిడివిత్తులు, నల్లదూలగొండివేళ్లు వీటిని ప్రత్యేకము వాకకుడవప్రమాణముగ్రహించి చక్కఁగచూర్ణించి అందులో వాకకుడవముతేనె, అరతులము శర్కర, అర్ధప్రస్థము ఆవునెయ్యి వీటినిచేర్చి చక్కఁగపిసికి, కర్షప్రమాణము సేవించిన విశేషధాతుపుష్టిగలుగును.

ఆత్మగుప్తాదియోగము.

శ్లో॥ సాత్మగుప్తాఫలాన్క్షీరేగోధూమాన్సాధితాన్హిమాన్। మాషాన్వాసఘృతక్షౌద్రాన్ఖాదన్గృష్టిపయోఽనుపః । జాగర్తిరాత్రింసకలామఖిన్నఃఖేదయన్స్త్రియః॥

తా॥ నల్లదూలగొండివిత్తులు గోధుమలు వీటినిగాని, లేక నల్లదూలగొండివిత్తులు- మినుములు వీటినిగాని ఆవుపాలలో బాగుగనుడికించి చల్లారినపిదప దానియందు ఆవునెయ్యి, తేనె వీటినిచేర్చి శరీరబలాద్యనుగుణముగభక్షించి తరిపి దూడలుగల ఆవుపాలును అనుపానముజేసిన ఎప్పుడు తగ్గని వీర్యవృద్ధిగలవాడుగనుండును.

విదారియోగము.

శ్లో॥ చూర్ణంవిదార్యాబహుశఃస్వరసేనైవభావితం । క్షౌద్రసర్పిర్యుతంలీఢ్వాప్రమదాశతమృచ్ఛతి॥

తా॥ నేలగుమ్ముడుగడ్డను తునుకలుగజేసి, నీడనెండించి చూర్ణించి ఆచూర్ణమును పైగడ్డరసములోనే పలుమారుభావనజేసి అందుతో తేనె నెయ్యిచేర్చి సేవించిన నిరంతర వీర్యవృద్ధిగలుగును.

మధుకచూర్ణయోగము.

శ్లో॥ కర్షంమధుకచూర్ణస్యఘృతక్షౌద్రసమన్వితం । పయోనుపానంయోలిహ్యాన్నిత్యవేగస్సనాభవేత్॥

తా॥ యష్టిమధుకచూర్ణమును వాకకర్షముగ్రహించి అందు తేనె నెయ్యిచేర్చిపిసికి సేవించి ఆవుపాలను అనుపానముగా త్రాగిన నిత్యము వీర్యవృద్ధిగలుగును.

కర్కాటకశృంగియోగము.

శ్లో॥ కులీరశృంగ్యాయఃకల్కమాలోడ్యపయసాపిబేత్ । సితాఘృతపయోన్నాశీసనారీషువృషాయతే॥

తా॥ కర్కాటకశృంగిని ఆవుపాలతో చక్కగనూరి, ఆవుపాలలో కల్కముజేసి శరీరబలానుగుణ్యముగ పానముజేసి పిదప సంబాబియ్యపు అన్నమును, ఆవుపాలు, నెయ్యి, శర్కర వీనితోడభుజించిన అపరిమిత ధాతుపుష్టిగలుగును.

స్వయంగుప్తాదియోగము.

శ్లో॥ స్వయంగుప్తేక్షురకయోర్బీజచూర్ణంసశర్కరం । ధారోష్ణేననరఃపీత్వాపయసారాసభాయతే॥

తా॥ నల్లదూలగొండివిత్తులు, గొలిమిడివిత్తులు వీటిని సమభాగములుగ్రహించి చక్కగచూర్ణించి అందుకుసమముశర్కరజేర్చి దానినీ ధారోష్ణమైన ఆవుపాలలోకలిపి పానముచేసిన మిక్కుటమగు యింద్రియపుష్టి గలుగును.

ఆమలకయోగము.

శ్లో॥ ఆమలకానాంచూర్ణంత్రిసప్తకృత్వోవిభావ్యతత్స్వరసైః। సితాజ్యమాక్షికయుక్తంలీఢ్వాక్షీరంపిబేన్నరోగవ్యం । అసీతివర్షోప్యద్ధా



కాంతే కాంతాంయువేవసంరమయేత్ । తరుణోంపంకజనయనాంఘనకుచయుగ్మాంనితంబభారభరాం॥

తా॥ ఉసిరికవరుగును చక్కగచూర్ణించి దానిని వుసిరికపండ్లరసములో ౨౧ మార్లు భావనజేసి అందుశర్కర- ఆవునెయ్యి- మాక్షికమను తేనె వీటినిచేర్చి చక్కగకలిపి సేవించినపిదప ఆవుపాలను త్రాగిన వృద్ధునికి సహితము మిగుల వీర్యవృద్ధికలుగును.

అశ్వత్థయోగము.

శ్లో॥ గజాశనత్వక్ఫలమూలశుంగాసిద్ధంపయఃక్షౌద్రసితాసమేతం। పిబన్నరోహృష్యతిసర్వరాత్రంతారుణ్యగర్వాన్వితయారమణ్యా॥

తా॥ రావిచెట్టుయొక్క పైబెరడు, పండ్లు, వేళ్లు, శుంగము(అనగా మొగ్గవంటి చిగుళ్లు) వీటిని సమభాగములుగ్రహించి ఆవుపాలలోచేర్చి చక్కగకాచి అందుతేనె, శర్కరచేర్చి శరీరబలాద్యనుగుణముగత్రాగిన, పురుషునికి అక్షయమైన ధాతువృద్ధిగలుగును.

విదారీమూలయోగము.

శ్లో॥ విదారీమూలజంకల్కంనరోదుగ్ధసితాన్వితం । వృద్ధోఽప్యక్షమితంపీత్వాయువేవపరిహృష్యతి॥

తా॥ నేలగుమ్ముడుగడ్డను, ఆవుపాలతోనూరి అందు ఆవుపాలు శర్కర వీటినిచేర్చి పానముచేసిన వృద్ధునికి సహితము యౌవ్వనపురుషునికిగల వీర్యపుష్టిగలుగును.

మాషపిష్టయోగము.

శ్లో॥ పలైకంమాషజంపిష్టంఘృతక్షౌద్రాన్వితంలిహేత్ । పిబేచ్చానుపయస్తేనవృద్ధోపితరుణాయతే॥

తా॥ మినుపపిండిని వాకపలముగ్రహించి అందు తేనె- నెయ్యి వీటినిచేర్చి చక్కగపిసికి దానినిభక్షించి పిదప ఆవుపాలనుత్రాగిన వృద్ధుడు సగా యౌవ్వనపురుషునివలె నగును.

### ఉచ్చటాయోగము.

శ్లో॥ ఉచ్చటాచూర్ణమప్యేవంసితాదుగ్ధసమన్వితం । పిబన్నారమణీసార్థంసర్వరాత్రంసుఖంరమేత్॥

తా॥ గుంద్రతుంగముస్తెలచూర్ణము ౧ పలము, మినుపపిండి ౧ పలము, శర్కర ౧ పలము వీటిని ఆవుపాలలోకలిపిత్రాగిన, పురుషునికి వీర్యము క్షయింపకుండును.

### శతావర్యాదియోగము.

శ్లో॥ శతావర్యుచ్చటాచూర్ణంసితాదుగ్ధసమన్వితం । పిబన్వృద్ధోపి తరుణీమానముచ్ఛేదయేద్ధ్రువం॥

తా॥ పిల్లపీచర, గుంద్రతుంగముస్తలు వీటిని దినుసుకు ౧ పలము చొప్పున గ్రహించి చూర్ణించి ఆవుపాలలోకలిపి అందు కొంచము శర్కరచేర్చిత్రాగిన వృద్ధునికి సహితము అద్భుతమైన వీర్యవృద్ధి నిస్సంశయముగ గలుగును.

### వానర్యాదియోగము.

శ్లో॥ వానరీమాషసూపంనాఖాదన్నేవవృషాయతే। వరీచూర్ణం సితాగవ్యక్షీరయుక్తంతథైవచ॥

తా॥ దురదగొండివిత్తులు మినపప్పు వీటిని సమభాగములుగచేర్చి వుడికించి భక్షించినను, లేక పిల్లపీచరచూర్ణమును ఆవుపాలలోకలిపి శర్కరచేర్చి త్రాగినను విశేష వీర్యవృద్ధిగలుగును.

### ఆత్మగుప్తాదియోగము.

శ్లో॥ గుప్తోచ్చటాగోక్షురబీజకాని సంపాచ్యగోదుగ్ధయుతానికాంతే। సంఘట్యదర్వ్యాసితయాసమేతాన్యత్వానరోహృష్యతిసర్వరాత్రం॥

తా॥ దురదగొండివిత్తులు, గుంద్ర తుంగముస్తెలు, పల్లేరుకాయలు, వీటిని సమభాగములుగ గ్రహించి ఆవుపాలలోవైచి చక్కగపాకముచేసి కొయ్యగరిటచే బాగుగ కలియబెట్టి అందు శర్కరచేర్చి భుజించిన మనుజునకు యెల్లప్పుడు క్షయింపని వీర్యవృద్ధిగలుగును.



### మాషోచ్చటాదియోగము.

శ్లో॥ మాషోచ్చటావిదారీఃక్షీరేగవ్యేవిమిశ్ర్యసమధుఘృతాః । పీత్వాశర్కరయానాహృష్యతికాంతేతతోఽఖిలాంరజనీం॥

తా॥ మినపపిండి, గుంద్రతుంగముస్తెలచూర్ణము, నేలగుమ్ముడుగడ్డచూర్ణము, వీటిని ఆవుపాలలోకలిపి అందు శర్కర, తెనె, నెయ్యిచేర్చి త్రాగిన మనుజునికి అతిశయమైన వీర్యవృద్ధిగలుగును.

### శతావరీగోక్షురకాదియోగము.

శ్లో॥ శతావరీగోక్షురుకంగుప్తాబీజంతథేక్షురంబీజం । గాంగేరుకీత్వతిబలా కాంతేసర్వంసుచూర్ణితంపయసా । పీత్వానరోనతృప్తిం నారీబృందైఃప్రయాతిసురతేన । యథావదాన్యోలబ్ధ్వావిత్తందానైర్నతృప్తిమాయాతి॥

తా॥ పిల్లపీచర, పెద్దపల్లేరు, నల్లదూలగొండివిత్తులు, గొలిమిడివిత్తులు, సన్నపల్లేరు, పెద్దముత్తవపులగము, వీటిచూర్ణములను సమభాగములుగగ్రహించి, ఆవుపాలలోకలిపి పానముజేసిన, పురుషునికి "మిక్కుటముగ దానముచేయుటచే విశేషధనముగలవానికి ధనము నశింపనిభంగి" తరుణీ బృందసమాగమముచేత వీర్యము నశింపకుండును.

### దేవదార్వాదియోగము.

శ్లో॥ వృద్ధదారురజోబాలేచత్వారింశదుదుంబరం । తత్సమంవాజిగంధాయాచూర్ణితంఘృతభాజనే । నిధాయౌదుంబరంపీత్వాగవ్యేనపయసానిశి । తృప్తింనయాతినారీభిరగత్వాఽపలితోభవేత్॥

తా॥ దేవదారుచక్కచూర్ణము (౪౦) తులములు అత్తిపండ్లచూర్ణము (౪౦) తులములు పెన్నేరుగడ్డచూర్ణము (౪౦) తులములు వీటినినేకముగజేర్చి, నేతిలోమాగిన కుండయందునిచి స్త్రీ సంగమమునకు మునుపు ఆచూర్ణమును ఆవుపాలలోకలిపిత్రాగిన, పురుషునికి నారీబృందసంగమముచేత తృప్తికలుగకనేయుండును.

### మోచరసయోగము.

శ్లో॥ శర్కరాయాః పలం మోచరసస్యార్ధాక్షమేవచ । గోదుగ్ధేన పిబేచ్ఛీఘ్రంధాతువృద్ధికరంపరం॥

తా॥ శర్కర ౧ పలము, బూరుగరసము ౪ పలము, వీటిని ఆవుపాలలోకలిపి త్రాగిన అతిశీఘ్రముగా ధాతుపుష్టికలుగును.

### ఆమలకాదియోగము.

శ్లో॥ ఆమలకంగోక్షురకంఛిన్నాసత్వంసితాజ్యసంయుక్తం। యోవైనాఽత్తివిలాసినివిలసతివృద్ధోప్యహోయువైవచిరం॥

తా॥ విలాసవతియగు ఓకాంతా ! ఉసిరికచూర్ణము, పల్లేరుచూర్ణము, తిప్పసత్తు వీటినిసమభాగములుగ గ్రహించి, అందుశర్కర, ఆవునెయ్యిచేర్చి, చక్కగకలియబెట్టి, భుజించిన, వృద్ధుడు సగా యౌవ్వనవయస్సుగల పురుషునివలెనగును.

### గోక్షురకచూర్ణయోగము.

శ్లో॥ కర్షైకంగోక్షురంచూర్ణంమాక్షికేనసమంపిబేత్ । అజాక్షీరేణమాసాభ్యాంజయేత్షాంఢ్యంకుయోగజం । హస్తశుక్రనిపాతాద్యజ్జాతంవాగుదమైథునాత్ । అతిమైథునజాతంవారతౌవీర్యనిరోధజం॥

తా॥ పల్లేరుచూర్ణము ౧ కర్షమును మాక్షికమను తేనెలోకలిపి సేవించి మేకపాలను అనుపానముగ త్రాగవలయును. ఇటుల రెండుమాసములుసేవించిన హస్తసురతము గుదసురతము అతిసంభోగము వీర్యనిరోధము వీటివలనజనించిన షండత్వముతొలగును.

### తిలచూర్ణయోగము.

శ్లో॥ త్రిసప్తకృత్వస్సంభావ్యకుక్కుటాండద్రవేణచ । తిలాన్సంచూర్ణ్యదుగ్ధేనపిబన్షాంఢ్యంజయేన్నరః॥

తా॥ కోడిగుడ్డురసములో నల్లనువ్వులను ౨౧ పర్యాయము భావనజేసి, నీడనెండించి పిదప దానిని చక్కగచూర్ణించి ఆవుపాలలోకలిపి త్రాగిన, పురుషునికి నపుంసకత్వములన్నియు నశించును.



### గోఘృతాదియోగము.

శ్లో॥ గోసర్పిశ్చసితాంగోక్షురకంమాక్షికంసమభాగంత్వఖిలం । పీత్వాఽర్ధామ్రమితంగోపయసాసోవీర్యంలభతేనాహరహః॥

తా॥ ఆవునెయ్యి, శర్కర, పల్లేరుచూర్ణము, మాక్షికమను తేనె వీటిని సమభాగములుగ గ్రహించి చక్కగకలిపి అర్ధామ్రప్రమాణము ఆవుపాలలోకలిపిత్రాగిన, పురుషునికి ప్రతిదినము వీర్యవృద్ధి గలుగుచుండును.

### మత్స్యయోగము.

శ్లో॥ ఆర్ద్రాణిమత్స్యమాంసానిసఫరీర్వావిభర్జితా । తప్తేసర్పిషియఃఖాదేత్సగచ్ఛేత్ స్త్రీషునక్షయం॥

తా॥అప్పుడు తెచ్చిన పచ్చిగానుండు మత్సమాంసమునుగాని, సఫరి అను మత్స్యమునుగాని ఆవునేతిలో వేయించి భక్షించిన కొరవడని వీర్యవృద్ధిగలుగును.

### మాషయోగము.

శ్లో॥ ఘృతభృష్టమాషవిదలందుగ్ధేసిద్ధంచశర్కరామిశ్రం । భుక్త్వాసద్వైవకురుతేతరుణీశతమైథునంపురుషః॥

తా॥ మినపపప్పును ఆవునేతిలోవేయించి ఆవుపాలలోవైచి పాకముజేసి, అందు కొంచముశర్కరజేర్చి భుజించిన తరుణీ శతసంగమార్హమైన వీర్యపుష్టికలుగును.

### వృద్ధశాల్మలియోగము.

శ్లో॥ వృద్ధశాల్మలిమూలస్యరసంశర్కరయాసమం । ప్రయోగాదస్యసప్తాహాజ్జాయతేరేతసోంఽబుధిః॥

తా॥ పెద్దబూరుగచెట్టుయొక్క వేళ్లను గ్రహించి, నలియగొట్టిరసమునుదీసుకొని, దానికిసమము శర్కరజేర్చి ఏడుదినములు సేవించిన సముద్రమువలె వీర్యవృద్ధిగలుగును.

### లఘుశాల్మలీయోగము.

శ్లో॥ లఘుశాల్మలిమూలేన తాలమూలీం సుచూర్ణితాం । సర్పిషాపయసాపీత్వారతౌచటకవద్భవేత్॥

తా॥ చిన్నబూరుగవేళ్లు నేలతాటిగడ్డ వీటిచూర్ణములను సమభాగములుగ గ్రహించి, ఆవుపాలలో గలిపి పాలుకుసమము నెయ్యిచేర్చి కలయబెట్టి త్రాగిన చటకపక్షివలె విశేషసురత సామర్థ్యము జనించును.

### శతావరీక్షీరయోగము.

శ్లో॥ శతావరీశృతంక్షీరంప్రపిబేత్సితయాయుతం । రమమాణస్యను స్తస్యమృదుతాంయాతినేంద్రియం॥

తా॥ పిల్లపీచరను ఆవుపాలలో వైచి, చక్కగకాచి, అందు శర్కర జేర్చి త్రాగిన పురుషునికి సురతమున యింద్రియ స్తబ్ధమగును.

### అనంగచూడమోదకము.

శ్లో॥ శతావరీనాగబలాశ్వగంధాబలాత్మగుప్తేక్షురగోక్షురాణాం। సతాలమూలీమధుయష్టికానాం రజస్సమానంసుగవాంఘృతంచ ॥ ఘృతాత్పయశ్చాష్టగుణంగవాంచసితాద్వినిఘ్నాఽఖిలవస్తుతశ్చ । సుమోదకాన్పాకవిధానదక్షోభిషక్ప్రకుర్యాత్పలమానకాంశ్చ ॥ అనంగచూడోఽయమనంగచూడేమతస్సువాజీకరఏవలోకైః । యేఽనంగయుద్ధే శిథిలాస్త్వనేనతేస్యురనంగా ఇవకేలిదక్షాః॥

తా॥ మన్మథునికి శిరోభూషణమువంటిదైన ఓప్రియురాలా ! పిల్లపీచర, పెద్దముత్తవపులగము, పెన్నేరుగడ్డ, చిన్నముత్తవపులగము, దూలగొండివిత్తులు, పల్లేరు, నేలతాటిగడ్డ, యష్టిమధుకము, వీటిచూర్ణములను ప్రత్యేకము సమభాగములుగ గ్రహించి, యిటులచేర్చబడిన చూర్ణములకన్నిటికి సమభాగము ఆవునెయ్యి, ఆనేతికి యెనిమిదింతలు ఆవుపాలు, వీటికన్నిటికిని రెండింతలు శర్కర, యిటులనన్నిటిని నేకము



గజేర్చి విధిప్రకారము పాకముజేసి, బుద్ధిమంతుడగు వైద్యుడు ౧ పల ప్రమాణముగల కుడుములను జేయవలను. ఇది అనంగచూడమనిబరంగు. వాజీకరములో శ్రేష్ఠమైనది. స్త్రీసంగమమున అశక్తులగు పురుషులు దీనిని ప్రతిదినముసాయం ప్రాతఃకాలములయందు వాకటిచొప్పున సేవించిన మన్మథతుల్యులగుదురు.

### యవగోధూమాదిమోదకము.

శ్లో॥ యవగోధూమశాలీనాంసమాషాణాంసుచూర్ణితం। నిస్తుషాణాంకణాచూర్ణంపృథగేవపలంపలం । ఘృతేదశపలేసమ్యగ్భర్జయేచ్చశనైశ్శనైః । సితాత్రింశత్పలాశుభ్రాపచేన్నీరేచతుర్గుణే । తత్రసర్వం రజఃక్షిప్త్వామోదకాన్ పలమానకాన్ ।బంధయేద్భక్షయేత్సాయమేకైకమన్వహంనరః ॥ పీత్వానుకుడవంక్షీరంత్యౌరామ్లావర్జయేత్తతః । రామయేద్రమణీర్బహ్వీరఖేదఃఖేదయంశ్చతాః॥

తా॥ చక్కగ పైపొట్టుతీయబడినయవలు - గోధుమలు- ఎఱ్ఱసంబాబియ్యము - మినుములు వీటిచూర్ణములు ప్రత్యేకము వాకొక్క పలము, పిప్పళ్లచూర్ణము ౧ పలము, వీటిని ౧౦ పలముల ఆవునేతిలో మందాగ్నిచే చక్కగవేయించవలను. పిదప ౩౦ పలముల తెల్లశక్కరను ౧౨౦ పలముల శుద్ధోదకములో వైచి పాకముబట్టి అందులో పై వేయించబడిన చూర్ణములనన్నిటిని జేర్చి చక్కగ కలియబెట్టి ఘట్టిగనగునపుడు దించుకొని ౧ పలప్రమాణముగల వుండలనుజేసి ప్రతిదినము సాయంకాలమున వాకొక్కవుండచొప్పున భక్షించి పిదప ఆవుపాలు ౧ కుడవము అనుపానముగ త్రాగవలయును. ఉప్పు - పులుసు వీటిని వర్జించవలను. ఇటులసేవించిన, విశేషమైన ధాతుపుష్టిగలుగును ఇది యవగోధూమాది మోదకమనబడును.

### బృహచ్ఛతావరీమోదకము.

శ్లో॥ (అథాన్యతంత్రేభ్యః) శతావరీశ్వదంష్ట్రాచబలాచాతిబలాతథా । మర్కటీక్షురబీజంచవిదారీకందజంరజః ॥ ఏతానిసమభాగాని పలికానివిచూర్ణయేత్ । తస్మాచ్చతుర్గుణందేయంత్రైలోక్యవిజయారజః॥

ఏతదేకీకృతంయావ త్తదర్థంమాహిషంపయః । తావన్మాత్రేణదాతవ్యం శతావర్యారస స్తథా ॥ విదార్యాఃస్వరసప్రస్థంసితాపలశతద్వయం। ఖాలయిత్వాసితాంచైవపాత్రేతామ్రమయేదృఢే ॥ పాచయేత్పాకవి ద్వైద్యఃకర్పూరేణాధివాసయత్।త్ర్యూషణంత్రిఫలాదంతీత్రిజాతంసైంధ వంశఠీ ॥ ధాన్యకంబాలకంము స్తంకస్తూరీగో స్తనీతుగా । జాతీకోశఫ లంమాంసీపత్రంనాగేంద్రగ్రంధికం।శతపుష్పాచవీదారుప్రియంగుసలవం గకం। సరలంశైలజంకుంభంజాతీపుష్పంయమానికా ॥ కట్ఫలంకేశరం మేధీమధుకంసురదారుచ । మిశితాలీశపత్రంచఖర్జూరంరసగంధకౌ ॥ చందనంతగరంక్షారంప్రత్యేకంకర్ష సమ్మితం। ఆలోడ్యత్రిసుగంధేనస్థాప యేద్భాజనేశుభే॥ కాంచనేరాజతేవాపి మోదకాన్బంధయే త్తతః। కర్ష ప్రమాణాన్భ క్షైకంక్షీరంచానుపిబేత్పలం॥ ప్రాతర్భోజనకాలేవాభక్ష యేద్రసికోజనః । ప్రమదానాంశతంగత్వానచశుక్రక్షయంలభేత్ ॥ నత స్యలింగశైథిల్యంవృద్ధస్యాపిభవేత్క్వచిత్। మాసైకముపయోగేనజరాం హంతినసంశయః । బల్యోవాతహరశ్చాయంశుక్రసంజనన స్తథా। క్ష యంచైవమహావ్యాధింపంచకాసాన్సుదారుణాన్। వాతజాన్పైత్తికాం శ్చైవకఫజాన్సాన్నిపాతికాన్।హంత్యష్టాదశకుష్ఠానివాతరక్తాదికానిచ ప్రమేహాంశ్లీపదంశోథంరూక్షత్వంవపుషోపిచ । సర్వానరోగదాన్హంతి వృత్రమింద్రాశనిర్యథా ॥ వ్యాదీనోష్టగతాసన్యాన్ జనార్దనఇవాసు రాన్ । నాతఃపరతరఃకశ్చిద్విద్యతేవాజికర్మసు ॥ స్త్రీణాంచైవానప త్యానాందుర్బలానాంచదేహినాం । క్లీబానామల్పశుక్రాణాంజీర్ణా నామల్పచేతసాం ॥ ఓజస్తేజస్స్వరప్రాణబుద్ధ్యాయుఃసంప్రవర్ధనః। బృ హచ్ఛతావరీసంజ్ఞో మోదకోఽయంప్రకీర్తితః॥

తా॥ పిల్లపీచర, పెద్దపల్లేరు,ముత్తవపులగము,పెద్దముత్తవపులగ ము, దూలగొండివిత్తులు, గొలిమిడివిత్తులు, నేలగుమ్ముడుగడ్డ, వీటిచూర్ణ ములు ప్రత్యేకముగ ౪ తులములు, యీచూర్ణములకన్నిటికిని నాలుగిం తలు బంగఆకుచూర్ణము వీటినన్నిటిని నేకముగ జేర్చివుంచి, యిందుకుసగ ము యెనుముపాలు, పాలకుసమము పిల్లపీచరరసము, నేలగుమ్ముడుగడ్డ రసము ౧ ప్రస్థము,ఖండశర్కర ౨౦౦ పలములు,వీటినన్నిటిని కళాయి



పూయబడిన పెద్దరాగిపాత్రలోజేర్చి కలియబెట్టి పాకవిధితెలిసినవై ద్యుడు, మందాగ్నిలో చక్కగ పాకముజేసి దించుకొని,అందు త్రిక టుకములు త్రిఫలములు దంతివేళ్లు, త్రిజాతకము, సైంధవలవణము, కచోరములు, ధనియాలు, కురువేరు, తుంగముస్తెలు, కస్తూరి, ద్రాక్ష పండు, తుగాక్షీరి, జాజికాయ, జటామాంసి, తమాలపత్రము, నాగ కేసరములు, మోడి, సదాప, చవ్యము, దేవదారు, ప్రేంఖణము, ల వంగములు, సరళ దేవదారుచెక్క, శిలాజిత్తు, గుగ్గిలపువిత్తులు,జాప త్రి, ఓమము,కట్ఫలము,కుంకుమ పువ్వు, మెంతులు యష్టిమధుకము, దేవ దారుచెక్క,సోపు,తాళిసపత్రి, ఖర్జూరము,శుద్ధిజేసినరసము, శుద్ధిజేసి నగంధకము,తెల్లచందనము, గ్రంధితగరము, యవక్షారము, వీటిచూర్ణ ములనుప్రత్యేకముగ ౧ కర్షముచొప్పున గ్రహించి పైపాకములోవైచి చక్కగకలియబెట్టి, పచ్చకర్పూరము, త్రిసుగంధము వీటిని యుక్తిచేచేర్చి ౧ కర్షప్రమాణముగ వుండలనుజేసి, వెండిపాత్రలోగాని స్వర్ణపాత్ర లోగాని గాలిచొరనీయక వుంచుకొని, అందులోనొకవుండను ప్రాతః కాలమునగాని లేక భోజనమునకు ముందుగాని భుజించి ఆవుపాలు ౧ పలమును అనుపానముగత్రాగిన, తరుణీసంఖ్యతోజేరిన శుక్రక్షయ ముగాని, లింగశైథిల్యముగాని గలుగదు. పైజెప్పబడినప్రకారము నొ కమాసముసేవించిన ముసలితనము నిస్సంశయముగహరించును.ఓకాం తామణీ! యీశతావరిమోదకము, మనుజులకు శుక్రవృద్ధి, బలపుష్టు లను గలుగజేయును. మరియు క్షయము, పెద్దవ్యాధి, వాతపిత్తశ్లేష్మ సన్నిపాతములవలన జనించిన దారుణములైన పంచకాసములు, పదు నెనిమిది కుష్ఠురోగములు, వాతరక్తాదులు, ప్రమేహము, శ్లీపదము,వా వు, రూక్షత-మూలరోగములు, కోష్ఠగతరోగములు, వీటిని “ఇంద్రు డు వృత్రాసురుని సంహరించిన భంగియును, నారాయణమూర్తి అ సురులను నశింపజేసిన భంగియును” నశింపజేయును. మరియు వాజీకర ణౌషధములలో దీనికన్న శ్రేష్ఠతరమైనది యెద్దియునులేదు. దీనిసేవన వలన గొడ్రాలకు గర్భమును, దుర్బలులకు బలవృద్ధియును, నపుంసకు లులేక అల్పవీర్యముగలవారు వృద్ధులు వీరికి శుక్రవద్ధియును గలుగును

ఓజస్సు, తేజస్సు, సుస్వరము, శరీరపటుత్వము, బుద్ధివృద్ధి, ఆయుర్వృద్ధి యివిగలుగును. ఇది బృహచ్ఛతావరీమోదకమని మహర్షులచే జెప్పబడినది.

## రతివల్లభమోదకము.

శ్లో॥ శక్రాశనస్యబీజానాంసూక్ష్మచూర్ణంపలాష్టకం । హవిషఃకుడవంచైకంసితాప్రస్థంతథైవచ॥ శతావరీరసప్రస్థంతథాశక్రాశనస్యచ। గవామజానాంచపయః ప్రస్థంప్రస్థద్వయంక్రమాత్ ॥ ధాత్రీద్విజీరకంముస్తంత్వగేలాపత్రకేశరం । ఆత్మగుప్తాచాతిబలాతాలాంకురకసేరుకం॥ శృంగాటకంత్రికటుకంధాన్యమభ్రించవంగకం । పథ్యాద్రాక్షాచకాకోల్యౌఖర్జూరంక్షురకంతథా ॥ కటుకామధుకంకుష్ఠంలవంగంసారసైంధవం । యమానీచాజమోదాచజీవంతీగజపిప్పలీ ॥ ప్రత్యేకంకర్ష మేకంతుసూక్ష్మంచూర్ణంప్రకల్పయేత్ । కుడవార్థంపాకశేషేమధునశ్చవినిఃక్షిపేత్॥ మృగాండజంసకర్పూరంయథాలాభంక్షిపేత్తతః।రతివల్లభనామాయంమోదకస్సేవకస్యనుః ॥ పరమోజసకరోబల్యోవాతవ్యాధివినాశనః । రక్తపిత్తహరోవృష్యోదృష్టిసందీపనఃపరః ॥ పిత్తశ్లేష్మహరశ్చైవవిషగుల్మజ్వరాపహః । అగ్నివృద్ధికరశ్చాపిరోగాణాంక్షయహేతుకః ॥ యస్యగేహేప్రియాబహ్వ్యఃపత్న్యస్స్యుస్సుమనోహరాః। తేనసేవ్యస్సదైవాయంమోదకోరతివల్లభః ॥ రతౌస్యాద్వల్లభఃస్త్రీణాందృఢలింగోయతోనరః । అతివృద్ధోఽపిసంహృష్యేత్తతోఽయంరతివల్లభః॥

తా॥ బంగివిత్తులచూర్ణము ౮ పలములు, ఆవునెయ్యి ౧ కుడవము ఖండశర్కర ౧ ప్రస్థము, పిల్లపీచరరసము ౧ ప్రస్థము, బంగిఆకురసము ౧ ప్రస్థము, మేకపాలు ౨ ప్రస్థములు, ఆవుపాలు ౧ ప్రస్థము, వుసిరికవరుగు - జీలకర్ర - నల్లజీలకర్ర-తుంగముస్తలు - లవంగపట్ట ఏలకలు - తమాలపత్రి - నాగకేసరములు - పరికెగడ్డ - త్రికటుకములు-తాటిగడ్డ - నమ్మదుంప - దూలగొండి - పెద్దముత్తవపులగము - ధనియాలు - అభ్రకభస్మము - వంగభస్మము - కరక్కాయ- ద్రాక్షపండు కాకోళి - క్షీరకాకోళి - ఖర్జూరము - గొలిమిడివిత్తులు - కటుక



రోహిణి - యష్టిమధుకము-చెంగల్వకోష్టు-లవంగము-సైంధవలవణము ఓమము - అజామోదము - చిన్నమనుబాల - ఏనుగపిప్పళ్లు - వీటిచూర్ణములు ప్రత్యేకముగ ౧ కర్షము, యిటుల వీటినన్నిటిని నేకముగజేర్చి విధిప్రకారము పాకముజేసి దించుకొని చల్లారినపిదప ౮ తులముల తేనెపోసి కస్తూరి పచ్చకర్పూరము వీటిని యుక్తిచేతచేర్చి కలియబెట్టి తగుమాత్రపు వుంటలనుజేయవలయును. ఇది రతివల్లభమోదకమనబడును. దీనిని సేవించిన అపరిమితమైన ధాతుపుష్టి-శరీరబలము-జాఠరాగ్ని బలము-దృష్టిశక్తి యివికలుగుటయేగాక వాతరోగములు,రక్తపిత్తము, పిత్తశ్లేష్మము, విషము, గుల్మము, జ్వరము యివియన్నియు హరించును. మరియు దీనిని సేవించిన ముసలివానికి సహితము సురతశక్తి లింగదారుఢ్యము యివికలుగును గావున దీనికి రతివల్లభమని పేరుకలిగినది.

## రతివృద్ధిమోదకము.

శ్లో॥ గోక్షురేక్షురబీజానివాజీగంధాశతావరీ । ముసలీవానరీబీజం యష్టీనాగబలాబలా ॥ ఏషాంచూర్ణందుగ్ధసిద్ధంగవ్యేనాజ్యేనభర్జితం। సితయామోదకంకృత్వాభక్ష్యంవాజీకరంపరం ॥ చూర్ణాదష్టగుణంక్షీరం ఘృతంచూర్ణసమంస్మృతం । సర్వతోద్విగుణంఖండంఖాదేదగ్నిబలంయథా ॥ వాజీకరాణిభూరీణిసంగృహ్యారచితోయతః । తస్మాద్బహుషుయోగేషుయోగోయంప్రవరోమతః॥

తా॥ సన్నపల్లేరు - గొలిమిడివిత్తులు - పెన్నేరుగడ్డ - పిల్లపీచర- నేలతాటిగడ్డ - దూలగొండివిత్తులు - యష్టిమధుకము - చిన్నముత్తవపులగము - చిట్టాముట్టి - వీటిచూర్ణములను సమభాగములుగగ్రహించి, యీచూర్ణములకన్నిటికిని యెనిమిదింతల ఆవుపాలలోవైచి గట్టియగువరకుకాచి పిమ్మట అందు, పైచూర్ణములకన్నిటికిని సమభాగముగ నెయ్యినిన్ని, రెండింతలు కలకండపొడిన్నిచేర్చి చక్కగ కలియబెట్టి వుసిరికపండంత వుంటలుజేసి అగ్నిబలమునెఱిగి సేవించిన విశేష

సురత శక్తికలవాడగును. ఈయోగము, అనేకవాజీకరణ యోగములలో సంగ్రహింపబడి చెప్పబడినది, గనుక వాటికన్నిటికంటె శ్రేష్ఠమైనది.

## బ్రహ్మపుత్రకామేశ్వరమోదకము.

శ్లో॥ ధాత్రీసైంధవకుష్ఠకట్ఫలకణాశుంఠీయమానీద్వయం । యష్టిజ్జీరకయుగ్మధాన్యకశటీశృంగీవచాకేశరం । తాలీశంత్రిసుగంధికంసమరిచంపిష్ట్వాతుమేభిస్సమం । చూర్ణీకృత్యమనాక్స్వబీజసహితంభృష్ట్వాతుశక్రాశనం ॥ సర్వేషాంద్విగుణాంసితాంసువిమలాంబంధతుమంనిఃక్షిపేత్।క్షౌద్రంచాపిఘృతంప్రశస్తదివసేకుర్యాచ్ఛుభాన్మోదకాన్। కర్పూరైరధివాసితాన్సుపిహితాన్దత్వాతిలాన్ఘర్జితాన్ । ప్రోక్తోబ్రహ్మసుతేనసర్వసుఖదఃకామేశ్వరో మోదకః ॥ ఆధివ్యాధిహరఃక్షతక్షయహరఃకుష్ఠాపహోబృంహణః । స్త్రీణాంతోషకరోముఖద్యుతికరశ్శుక్రాగ్నివృద్ధిప్రదః । కాసశ్వాసబలాసరోగనిచయప్రధ్వంసనః ప్రాణినాంగోప్యోయంక్షితిమండలేమితధియాపాషండినామగ్రతః ॥ యస్మాన్నవ్యబృహస్పతిస్తనుధియాయస్మాత్సదావీర్యవాన్ యస్మాదున్నదదాక్షిణాత్యయువతీసంభోగకౌతూహలీ। యస్మాత్కావ్యకుతూహలంసుకవితాసంజాయతేఖేలయాశ్రీమద్భిఃప్రతివాసరంక్షితితలేసంసేవ్యతాంమోదకః॥

తా॥ ఉసిరికవరుగు - సైంధవలవణము - చెంగల్వకోష్టు - కాయఫలము - పిప్పళ్లు - శుంఠి - ఓమము - కురాసానిఓమము - యష్టిమధుకము - జీలకఱ్ఱ - నల్లజీలకఱ్ఱ - ధనియాలు - కచోరములు - కర్కాటకశృంగి-వస- నాగకేసరము - తాళిసపత్రి - త్రిసుగంధము - మిరియాలు వీటిచూర్ణములు ప్రత్యేకముగ ౧ కర్షము - వీటిసన్నిటికి సమభాగము బంగచెట్టు యొక్క ఆకు విత్తులు వీటిని వేయించి వస్త్రఘాలితమొనర్చబడినచూర్ణము - పైజెప్పినవాటినన్నిటికి రెండింతలు తెల్లశర్కర-యిటుల వీటినన్నిటిని వొకటిగాచేర్చి తగుమాత్ర తేనె ఆవునెయ్యిపోసి చక్కగపిసికి నల్లనువ్వులను వేయించి అందుచేర్చి వుంటలనుజేసి మంచిపాత్రలోవుంచి పచ్చకర్పూరముచే వాసనగట్టవలయును. ఇది బ్రహ్మపుత్రునిచే జెప్పబడిన కామేశ్వరమోదకమనబడును. దీనిని సేవించుటచే మనోవ్యాధి, జ్వరాదిరోగములు, క్షతక్షయము, కుష్ఠములు, కాసము, శ్వాసము, కఫరోగము, యివియన్నియును హరించును. మరియు, శుక్రవృద్ధి, మంచిముఖకాంతి, జాఠరాగ్నిబలము, శరీరపుష్టి, యివికలుగును. ఇదిమిక్కిలి శ్రేష్ఠమైనది కావున బహుజాగ్రతతో బహురహస్యముగ రక్షింపదగినది - దీనిని ప్రతిదినము శరీరవయోబలాద్యనుగుణముగ సేవించిన బృహస్పతితో సమానమగుబుద్ధి, విశేషధాతుపుష్టి, వుత్సాహము, కావ్యకవితాదులయందు పటుత్వము యివి కలుగును.

## కామాగ్నిసందీపనమోదకము.

శ్లో॥ కర్షోరసోగంధకమభ్రకంచద్విక్షారచిత్రంలవణానిపంచ । శటీయవానీద్వయకీటహారీ తాలీసపత్రాణిపరంవిషంచ। జీరంచతుర్జాతలవంగజాతీఫలంచకర్షత్రయమేవమన్యత్। సువృద్ధసర్వంకటుకత్రయంచతథాచతుష్కర్షమదంనిబోధ । ధాన్యాకయష్టీమధుకంకసేరూపలంపృథక్త్వంచపలంపిదారీ । దంతీకణాచాతిబలాత్మగుప్తాబీజంతథాగోక్షురకస్యబీజం। సబీజపూరేంద్రరజఃసమానంసమాసితాక్షౌద్రయుతాచతుల్యం। కర్షైకమిందోరథమోదకంచకామాగ్నిసందీపనమేనమాహుః । వృష్యంతథాపరతరంసతతం సదీప్యమేనంనిషేవ్యమనుజః ప్రమదాసహస్రం । గచ్ఛేన్నలింగంశిథిలత్వమేవనాగాధిపం విజయతేబలతఃప్రమత్తః । వాతానశీతి మథపిత్తభవాంశ్చరోగాన్మేహాతిసారకృమి హృద్గ్రహణీవికారాన్ । కాసజ్వరశ్వసనయక్ష్మకఫప్రతీశ్యా శూలామవాతసహితాశ్చరుజస్సమస్తాః । హత్వాగదాన్బహువిధాంస్తదపత్యకారీసర్వత్రపథ్యమథసర్వసుఖప్రదాయీ । బల్యంవలీపలితహారిరసాయనస్యాన్మూలంతదేవకథితంపరమంపవిత్రం॥

తా॥ శుద్ధిజేసినపాదరసము (౧) తులము, శుద్ధిజేసినగంధకము, అభ్రకభస్మము, సద్యక్షారము, యవక్షారము, చిత్రమూలము, పంచలవణములు, కచోరములు, ఓమము, కురాసానిఓమము, వాయువిళం

గములు, తాళిసపత్రి, అతివస, జీలకర్ర, చాతుర్జాతకములు, లవంగములు, జాజికాయ, యివిప్రత్యేక ప్రత్యేకము మూడేసితులములు, శొంఠి (౪) తులములు, మిరియాలు (౫) తులములు, పిప్పళ్లు (౬)తులములు, ధనియాలు, అతిమధురము, తామరగడ్డ, యివిప్రత్యేకముగ (౪) తులములు, నేలగుమ్మడుగడ్డ (౫) పలములు, దంతివేరు, పిప్పళ్లు, ముత్తవపులగము, తీటకోలవిత్తులు, పల్లేరుకాయలు, మాదీఫలచూర్ణము యివి ప్రత్యేకము నాల్గేసిపలము, ఈ ఔషధము, యావత్తుకు సమభాగముగ ఖండశర్కర, తేనెచేర్చికలిపి నాలుగుతులములెత్తు చొప్పున వటుకములు చేయవలెను. దీనినే కామాగ్ని సందీపనమోదకమని జెప్పంబడు. ఈఔషధసేవనచే దేహపటుత్వము విశేషముగ అగ్నిదీపనము యివిగలిగి అపారమైన వీర్యవృద్ధిగలవాడగును. లింగశైథిల్యము కలుగనేరదు. ఏనుగతోసమానమైన, బలముకలవాడగును. మఱియు, మొనదైవాతరోగములు, పిత్తరోగములు, ప్రమేహములు అతిసారము కృమిరోగములు, సంగ్రహణి, దగ్గు, జ్వరములు, ఉబ్బసము, క్షయరోగము, కఫరోగములు, శూల, ఆమవాతము, వలీపలితములు, యివిమొదలైన సకలరోగములను నశింపజేసి, సంతానమును వృద్ధిపొందించును. దీనిని రసాయనమనియెదరు.

## నిత్యనాథ - కామేశ్వరమోదకము.

శ్లో॥ శాల్మల్యంఘ్రిఫలత్రికంకపిభవంబీజంచకుష్టాఽమృతా । మేథీమోచగసావిదారిముసలీగోకంటకశ్చేక్షురః । భీరుశ్చైవకసేరుకంయమనికాతాలాంకురంధాన్యకం । యష్టీనాగబలాతిలామధురికాజాతీఫలంచాలకం ॥ భార్గీకర్కటశృంగికాత్రికటుకంజీరద్వయంచిత్రకం । చాతుర్జాతపునర్నవాకరికణాద్రాక్షాశఠీకట్ఫలం। రంభాకందహయాహ్వయాశ్వజమునాసర్వంసమంచూర్ణయే । చ్చూర్ణార్ధంగగనంఘనార్ధవిమలంగంధాశ్మకంనిఃక్షిపేత్ ॥ చూర్ణార్ధావిజయాసితాద్విగుణితామధ్వాజ్యయోఃపిండితం । కర్షాంశాగుటికార్ధకర్షమితికావాభక్షయేత్కాముకః। క్షీరంచానుపిబేత్సితాన్వితమయంవీర్యప్రదస్స్తంభనో। వామావశ్యకరోముఖద్యుతికరోబద్ధాంగనాద్రావణః ॥ క్షీణేపుష్టికరఃక్షతక్షయహరోహన్యాచ్చసర్వామయాన్ । కాసశ్వాసమహాతిసారశమనఃకామాగ్నిసందీపనః । దుర్నామగ్రహణీప్రమేహనివహాన్శ్లేష్మాతిరేకప్రణున్నిత్యానందకరోవిశేషకవితావాచాంవిలాసోద్భవాం ॥ ధత్తేసర్వగుణాన్మహాస్థిరమతిర్బాలోనితాంతోత్సవం। వృద్ధానాంమదనోదయోదయకరఃప్రౌఢాంగనాసంగమే । అభ్యాసేననిహంతిమృత్యుపలితంకామేశ్వరోవత్సరాత్సర్వేషాంహితకారిణానిగదితఃశ్రీనిత్యనాథేనవై॥

తా॥ బూరుగవేళ్లు - త్రిఫలములు - దూలగొండివిత్తులు - చంగల్వకోష్టు - తిప్పతీగె - మెంతులు - బూరుగబంక - నేలగుమ్మడుగడ్డ - నేలతాటిగడ్డ - పెద్దపల్లేరు - గొలిమిడివిత్తులు - పిల్లపీచర - తుంగముస్తెలు ఓమము - తాటిగడ్డలు - ధనియాలు - యష్టిమధుకము - పెద్దముత్తవపులగము - నల్లనువ్వులు - పిన్నసదాప - జాజికాయ - కురువేరు- గంటుభారంగి - కర్కాటకశృంగి - త్రికటుకములు - జీలకర్ర - నల్లజీలకర్ర-చిత్రమూలము - చాతుర్జాతకము - తెల్లగలిజేరు - ఏనుగపిప్పళ్లు - ద్రాక్షపండు - కచోరములు - కట్ఫలము (కాయఫలము) అరటిదుంప- పెన్నేరుగడ్డ - అజామోదము వీటిచూర్ణములు ప్రత్యేకముగ సమభాగములు పైచూర్ణములన్నిటికి అర్ధభాగము అభ్రకభస్మము, అభ్రకభస్మమునకు అర్ధభాగము శుద్ధిజేసినగంధకము, పైవాటికన్నిటికిని అర్ధభాగము బంగిఆకుచూర్ణము, వీటికన్నిటికిని రెండింతలు తెల్లచక్కెర యిటుల వీటినన్నిటిని ఏకముగజేర్చి, అందు తగుమాత్రము తేనె - ఆవునెయ్యిపోసి, చక్కగపిసికి, నాల్గుకర్షప్రమాణములేక అరకర్షప్రమాణముగల గుటికలనుజేయవలయును. పైగుటికలను శరీరబలాద్యనుగుణముగభక్షించిశర్కరజేర్చబడిన ఆవుపాలను అనుపానముగత్రాగవలయును. ఇటులజేసిన, పురుషులకు వీర్యవృద్ధి, ధాతుస్తంభనము, వనితాఅన్యోన్యము, ముఖమునందు మంచికాంతి, విశేషసురతశక్తి, యివికలుగును. మరియు దీనిని సేవించుటవల్ల క్షీణధాతువు కలవారికి ధాతుపుష్టికలుగును. మరియు క్షతక్షయము, కాసము, శ్వాసము, అతిసారము, మూలరోగము

గ్రహణి, ప్రమేహరోగములు, కఫాధిక్యము, యివిహరించును. మరియు కామోద్దీపనము, ఎల్లప్పుడు మనస్సంతోషము, విశేషకవితాసామర్థ్యము, యివికలుగును. మరియు దీనిని సేవించుటవలన బాలురకు విశేషబుద్ధిన్ని వృద్ధులకు మిక్కిలి కామోద్దీపనమున్ను కలుగును. దీనిని వకసంవత్సరము సేవించిన తలవెండ్రుకలు నరసిపోవుట, అపమృత్యువు యివికలుగకయుండును. ఇది హితమును కలుగజేయునిమిత్తమై శ్రీనిత్యనాథునిచే జెప్పబడిన కామేశ్వరమోదకము.

## మాషాదిమోదకము.

శ్లో॥ నిస్తుషంమాషచూర్ణంస్యాత్తథాగోధూమసంభవమ్ । నిస్తుషంయవచూర్ణంచశాలితండులజంతథా । సూక్ష్మంచపిప్పలీచూర్ణంపలికాన్యుపకల్పయేత్ । ఏకచేకీకృతంసర్వంభర్జయేద్గోఘృతేనచ । అర్థమాత్రేణసర్వేభ్యస్తతఃఖండంసమంక్షిపేత్ । జలంచద్విగుణందత్వాపాచయేత్తచ్ఛనైశ్శనైః। తతఃపక్వంసముద్ధృత్యవృత్తాన్కుర్వీతమోదకాన్। భుంక్త్వాసాయంపలైకంచపిబేత్క్షీరంచతుర్గుణమ్ । వర్జనీయావిశేషేణక్షారామ్లాద్వైరసావపి।కృత్వైవంరమయేన్నారీర్బహ్వీర్నక్షీయతేనరః॥

తా॥ పైపొట్టుదీసిన మినపప్పు, పైపొట్టుదీసిన గోధుమలు, పైపొట్టుదీసినయవలు, బియ్యము, పిప్పళ్లు, వీటిని దినుసుకొక్కొక్కపలముచొప్పున చూర్ణముచేసి దీనికి యర్ధాంశముగ ఆవునెయ్యిబోసి వేయించి, దానికి సమంబుగ శర్కర (౨౦) పలములయుదకముబోసి, మందాగ్నిచేపాకముజేసి జక్కగకలియబెట్టి పలప్రమాణముగ మోదకములుజేసి ప్రతిదినము సాయంకాలమునందొక్కొక్క మోదకముచొప్పునసేవించి నాలుగుపలముల ఆవుపాలనుద్రాగి కారము, పులుసు, వీటినివర్జించియుండిన యువతీబృందముతోచేరినను, మనుజునికి బలము తగ్గకయుండును.

## లఘుకామేశ్వరమోదకము.

శ్లో॥ కర్పూరత్రికటూకులింజనశుభేకూష్మాండబీజంనతం తాలిశంకరహాటగ్రంజనభవంబీజంచకౌశాతకం। అశ్వాహ్వాసకతావరీశుకతరోర్విద్యాసవర్షాభువౌత్వక్పత్త్రేల హుతాశపిప్పలిజటాః ప్రత్యేకటంకద్వయం ॥ బీజంహేమభవంచహింగులరజష్టంకద్వయం పారదశ్శుద్ధస్సద్విషనాగఫేనతురకస్యగ్రోధబీజానివై । దిక్టంకైప్రమితానిదేవకుసుమంజాతీచజాతీఫలంబింబీపత్రలతోత్థసత్వమమలంటంకైఃపృథక్పంచభిః॥ టంకార్థైకసురుక్నపత్రవిజయాటంకైస్మృతావింశతి శ్చూర్ణీకృత్యసమస్తమేవవిధినాప్రస్థద్విగోధూమకం । సార్థద్వ్యాఢకఖాఖసంచసలిలేనక్వాథ్యపాదాంశకం నీత్వాప్రస్థయుగంచఖండమమలం సర్పిర్మధుప్రాస్థికం॥ సాంద్రీభూతమథాగ్నియోగవశతశ్శీతేమధుప్రక్షిపేత్ పిండీకృత్యసమస్తమగ్నిబలతఃఖాదేద్బదర్యస్థివత్ । గోదుగ్ధంససితంపిబేదనుయదాకింబ్రూమహేతద్గుణా స్వీర్యాధిక్యమనేకసౌఖ్యజనకః కామేశ్వరోమోదకః ॥ స్తంభోయంసురతేనేనవృద్ధోఽపితరుణాయతే । వామావశ్యకరశ్చాపిసర్వరోగప్రణాశనః॥

తా॥ పచ్చకర్పూరము-త్రికటుకములు- కులింజనము-వెదురుప్పు-పెద్దగుమ్ముడువిత్తులు-గ్రంథితగరము-తాళిసపత్రి- ప్రంగవిత్తులు-ఉల్లివిత్తనములు- పెద్దబీరవిత్తులు - పెన్నేరుగడ్డ- పిల్లపీచర - బూరుగబంక-తెల్లగలిజేరు - లవంగపట్ట - జాపత్రి - ఏలకలు - చిత్రమూలము - మోడి- ఇవిప్రత్యేకముగ రెండుటంకములు, ఉమ్మెత్తవిత్తులు - ఇంగిలీకభస్మము శుద్ధిజేయబడినపాదరసము ఇవిప్రత్యేకముగ ౨ టంకములు, శుద్ధిజేయబడిన వసనాభి - అభిని - గాలిమిడివిత్తులు - మర్రివిత్తులు- యివిప్రత్యేకముగ ౮ టంకములు, లవంగము - జాపత్రి, జాజికాయ, దొండచెట్టుయొక్కసత్తు యివిప్రత్యేకముగ ౫ టంకములు, అపరంజిరేకులు ౧ టంకము, బంగియాకు ౨౦ టంకములు, ఇటుల వీటినన్నిటిని ప్రత్యేకప్రత్యేకముగ చూర్ణముజేయవలయును. పిదప ౨ ప్రస్థములు గోధుమలు, ౨౧ ప్రస్థముగసగసాలు వీటిచూర్ణములను వీటికినాలుగింతల వుదకములోవైచి నాలుగవభాగము మిగులు నటులకాచి అందు పైచూర్ణములనున్ను రెండుప్రస్థముల ఖండశర్కరనున్ను, వొకప్రస్థము ఆవునెయ్యిన్నిచేర్చి,గట్టిపడువరకు మందాగ్నిచే వైద్యుడు పాకముజేసి

చల్లారినపిదప అందువాక ప్రస్థము తేనెచేర్చి, చక్కగకలియబెట్టి, రేగు గింజలంత గుటికలనుజేసి, జాఠరాగ్నిబలానుగుణముగభక్షించి శర్కర జేర్చబడిన ఆవుపాలను అనుపానముగత్రాగిన విశేషవీర్యవృద్ధి, అనేక సౌఖ్యములు కలుగును. ఇదిలఘుకామేశ్వర మోదకమనబడును. దీనిని సేవించిన వృద్ధుడును యౌవ్వనపురుషునివలెనగును, వీర్య స్తంభముకలుగును. ఇది సర్వరోగములను బోగొట్టును.

వానరీవటి.

శ్లో॥ వానరీబీజతఃప్రస్థమేకంప్రియేపాచయేద్గవ్యదుగ్ధశనైరాఢకే। గాఢతాంయాతిదుగ్ధంచయావత్తత స్త్వగ్విహీనానిబీజానికృత్వాశ్మని। పేషయేత్ఖల్వకేచాతిసూక్ష్మం వటీర్మాషయుగ్మాశ్చగవ్యేఘృతేభర్జయేత్। తద్వటీభ్యోద్విభాగాంసితాంపాచయేత్తేనపాకేనగాఢేనసంవేష్టయేత్॥ మాక్షికే తావటీర్యుక్తితోమజ్జయేత్ భక్షయేట్టంకయుగ్మం ద్వికాలం దినే। శీఘ్రపాతీధ్వజోత్థానహీనోనరస్స్మరత్తే కామినీనాంశతంతోషయేత్॥

తా॥ దూలగొండివిత్తులు ౧ ప్రస్థమును, ౧ ఆఢకము ఆవుపాలలోవైచి పాలుయిగురువరకువండి, పిమ్మట ఆవిత్తులయొక్క పైబెరడు తీసి ఆపప్పులను ఖల్వములోవైచి మెత్తగనూరి, రెండుమాషముల యెత్తుగల వటుకములనుజేసి ఆవునేతిలోవేయించవలను - పిదప ఆవటుకములకు రెండ్రింతలు తెల్లశర్కరను తేనెపాకముగబట్టి, కొంచము చల్లారినపిదప ఆపాకమును పైజెప్పినవటుకములకుపైన బట్టించవలను. ఇటుల రెండుమూడురోజులైనతర్వాత ఆవటుకములను మాక్షికమను తేనెలో మునుగునటులవైచి ప్రతిదినమునందును ప్రాతస్సాయంకాలములయందు రెండుటంకములయెత్తు సేవించిన, పురుషులకు శీఘ్రరేతస్ఖలనము - ధ్వజలేపనము లేకయుండుట ఇవిహరించి విశేషమైన సురతశక్తి కలుగును.



మదనమంజరీవటిక.

శ్లో॥ శంకరభూతేర్ముష్టి స్తథామ్రియుగ్మం చరంగభూతేస్స్యాత్। గగనవిభూతేఃకుడవంనారాయణ్యారజప్తైస్తుల్యం ॥ త్వక్పత్రైలాకేసరజాతిపత్రికావ్యోషలవంగానాం। తన్విసజాతిఫలానాంరజశ్చోగ్రాహ్యంపలద్వయంపిపృథక్ ॥ సర్వసమానంసర్పిస్సర్పిస్తుల్యంసుమాక్షికంలలనే। సితాసర్పిషోద్విగుణాపాకవిధిజ్ఞోవిపాచయేచ్చనకైః ॥ అమ్రసమానాక్షరచయేత్ప్రియేమోదకానేకైకంఖాదేత్ । యోనాసాయంసాయంసచైవరమణీఃప్రతోషయేత్సురతే ॥ మదనమంజరీవటికాయశసశరీయంమనోహరేభిషజాం ! మాసంమాసయుగంవాసేవన్నేనాంలభేద్యథోక్తఫలం॥

తా॥ తీగవలెసన్నని శరీరముగల ఓలలనా! పాదరసభస్మము ౧ పలము, వంగభస్మము ౨ పలములు, అభ్రకభస్మము ౧ కుడవము పిల్లిపీచరచూర్ణము పైమూడింటికిసమభాగము, లవంగపట్ట - జాపత్రి ఏలకలు - నాగకేసరములు - త్రికటుకములు - లవంగములు - జాజికాయ - తమాలపత్ర - వీటిచూర్ణములు ప్రత్యేకము రెండేసిపలములు వీటికన్నిటికి సమభాగము ఆవునెయ్యి, ఆవునెయ్యికిసమము మాక్షికమను తేనె, తేనెకు రెండింతలు తెల్లశర్కర, ఇటుల వీటినన్నిటిని నేకముగజేర్చి పాకవిధినిమెరిగిన వైద్యుడు మందాగ్నిచే చక్కగ పాకముజేసి వాక్కొక్క పలప్రమాణముగల వుంటలనుజేసి, దానిని ప్రతిదినము సాయంకాలము వాకొక్కటిచొప్పున సేవించిన, అపరిమితమైన ధాతుపుష్టికలుగును. ఇది మదనమంజరి వటికయనబడు - వైద్యులకు యశస్సునుగలుగజేయును. పైవటికలను ౧ లేక ౨ మాసములు ప్రతిదినము సేవింపవలయును.

అన్యచ్చ.

శ్లో॥ చత్వారోవ్యోమభాగా స్తదనునిగదితంభాగయుగ్మంచవంగం। భాగైకంశంభుబీజంత్రితయమపిమతంతత్సమాసిద్ధమూలీ। చాతుర్జాతంసజాతీఫలమరిచకణానాగరందేవపుష్పం। జాతీపత్రంచభాగద్వితయ

మపిపృథక్సర్వమేకత్రచూర్ణం। సర్వార్థాంశాసితాస్స్యాద్ఘృతమధుసహితం మోదకీకృత్యచైత । ఖాదేదగ్నింసమీక్ష్యప్రసభమభినవానందసంవర్ధనాయ। యోగోవాజీకరాఖ్యోఽయమిహనిగదితోభైరవానందనామ్నా। నిశ్శేషవ్యాధిహంతాదళితబహువధూద్దామకందర్పదర్పః॥

తా॥ అభ్రకభస్మము (౪) భాగములు, వంగభస్మము (౨) భాగములు, చంద్రోదయము (౧) భాగము యీమూటికిసమము గంజాయి, చాతుర్జాతకము,జాజికాయ, నల్లమిరియాలు,సన్నపిప్పళ్లు,శొంఠి, లవంగములు; జాపత్రి యివిప్రత్యేకము రెండేసిభాగములు,వీటిన్నటిని చూర్ణముజేసి యీచూర్ణమునకు సమము కలకండపొడిచేర్చి పిమ్మట నెయ్యి, తేనెవేసికలిపి వటుకములుగావించి అగ్నిబలానుసారముగసేవించిన మిగుల శరీరదార్ఢ్యమును గలుగంజేయు.ఈయోగము భైరవానందయోగిచేత లోకహితార్థమై చెప్పబడినది. ఇది సకలరోగములను బోగొట్టుటయేగాక, ధాతుపుష్టికరయోగములయందు మిగుల సమర్థమైనది.

### రతివల్లభపూగపాకము-

శ్లో॥ పలానాందశకంకాంతేపూగందక్షిణదేశజం । కర్తయేత్సూక్ష్మకంనీరేఖేదయేత్కుట్టయేత్తతః॥ గాలయేత్సూక్ష్మవస్త్రేణగోదుగ్ధేఽష్టగుణేపచేత్ । గోఘృతంకుడవంతత్రశర్కరార్ధతులామతా ॥ కణానాగబలాజాతీఫలైలాపత్రకానిచ । త్వగ్జాతీపత్రికావాంశీ బలావిశ్వముశీరకం ॥ బాలకంవారిదంద్రాక్షాగోక్షురాగ్ర్యాశతావరీః । గుప్తేక్షురకబీజాని ఖర్జూరీఫలమేవచ ॥ కసేరుక్షీరికాజాజీ ధాన్యాకమధుకామిసీః । శృంగాటకంచపృథ్వీకామిధికాకరికేసరం॥ యవానీవరటీమాంసీమరిచంచారబీజకం । గజపిప్పలికచ్చూరంతథాగంధర్వగంధికా॥ విదారీశాల్మలీకందంముసలీపద్మబీజకం। చందనేశ్వేతరక్తాఖ్యేలవంగంచవరాననే ॥ ఏతానిపలమాత్రాణిచూర్ణితానిపృథక్పృథక్ । సూతంవంగంతథానాగంలోహమభ్రంసుమారితం ॥ కస్తూరీఘనసారంచక్షిపేద్బుధ్యాస్వకీయయా। పాకయుక్త్యావిధాయైవమోదకంపలమానకం ॥ భుంజీతాగ్నిబలంజ్ఞాత్వాగసమమ్లంవివర్జయేత్ । పూర్వస్మిక్భోజనేజీర్ణేభోజనాచాచభక్షయేత్ ॥ వాజీవద్రమయేన్నారీంరూపయౌవ్వనగర్వితాం । రతివల్లభపాకోఽయంరతివల్లభవర్ధకః॥

తా॥ ఓకాంతా ! దక్షిణదేశములోఫలించిన పోకలను ౧౦ పలములుగ్రహించి సన్నగకత్తిరించి తగుమాత్రపు వుదకములోవైచి వుడికించి పిదప నీడనెండించి మెత్తగచూర్ణించి వస్త్రఘాలితముజేసి ఆ చూర్ణమును,అంమకుయెనిమిదింతల ఆవుపాలలోవైచి పాకముచేయవలయును. ఆపాకమువచ్చునపుడు ఆవునెయ్యి ౧ కుడవము - శరకర ౧ తులము - పిప్పళ్లు - పెద్దముత్తవపులగము - జాజికాయ - ఏలకలు-తమాలపత్రి - లవంగపట్ట - జాపత్రి - వెదురుప్పు - చిన్నముత్తవపులగము - శొంఠి - వట్టివేరు - కురువేరు - తుంగముస్తలు - ద్రాక్షపండు - పల్లేరు - పిల్లపీచర - దూలగొండివిత్తులు - గొలిమిడివిత్తులు- ఖర్జూరపండు . తుంగముస్తెలు - పాలపండు - జీలకర్ర - ధనియాలు యష్టిమధుకము - పిన్నసదాప - పరికెగడ్డ - నల్లజీలకర్ర - మెంతులు నాగకేసరములు - ఓమము - జటామాంసి - నల్లమిరియాలు - సారపప్పు - ఏనుగపిప్పళ్లు - కచోరములు - పెన్నేరుగడ్డ - నేలగుమ్ముడుగడ్డ - మోదుగగడ్డ. నేలతాటిగడ్డ - తామరవిత్తులు - తెల్లచందనము-రక్తచందనము - లవంగము - వీటిచూర్ణములను ప్రత్యేకముగ వొక్కొక్కపలముచొప్పునచేర్చి దించుకొని కొంచము చల్లారినపిదప, అందుశుద్ధిచేయబడిన పాదరసము-వంగభస్మము - నాగభస్మము-లోహభస్మము - అభ్రకభస్మము - కస్తూరి - పచ్చకర్పూరము- వీటిని తనబుద్ధిచేత తగుమాత్రముగచేర్చి వొకపలమెత్తు కుడుములనుచేయవలయును. ఇది రతివల్లభపూగపాకమనబడును. దీనిని, భుజించిన ఆహారము జీర్ణమైనపిదపను, భోజనమునకు పూర్వకాలమునందును,జాఠరాగ్నివయోబలానుగుణముగ .సేవింపవలయును.పులుసును బొత్తిగా వర్జింపవలయును. ఇటులచేసిన విశేషధాతుపుష్టిగలుగును.

## పక్వామ్రపాకము.

శ్లో॥ ఆమ్రరసోద్రోణైకస్సితాఢకైకా ఘృతంచప్రస్థైకం । మాక్షికమష్టపలికంవిశ్వభేషజంశరావకంకాంతే॥ రజోమారిచంకుడవంకణాద్విపలికాసలిలంచాఢకం । పథ్యాజీరకధాన్యకచిత్రకముస్తాత్వచాంపృథక్పలికం ॥ బృహజ్జీరకంగ్రంథికమేలాబీజంపలంపృథక్తథా । జాతీఫలంలవంగంనాగకేసరంపలంపృథగ్ఘనం ॥ సిద్ధేసుపాకయుత్యాశీతే తస్మింశ్చమాక్షికందద్యాత్ । యథాబలంనాఖాదన్ సురతేవాజీవతోషయేన్నారీమ్ ॥ నిహంతిరోగానిఖిలానాకంతేపక్వామ్రపాకోయం । గ్రహణీంశ్వాసంకాసంక్షయంచపాండుంతథారుచించైవ ॥ అమ్లపిత్తమపిహన్యాత్తథాస్రపిత్తంనిషేవణాన్నిత్యం । మానవవినాప్రయాసం లభేతపుష్టింధునోతినాత్రాసం॥

తా॥ ఓ కాంతా ! చక్కగపండిన మామిడిపండుయొక్కరసము ౧ ద్రోణము, శర్కర ౧ ఆఢకము, ఆవునెయ్యి ౧ ప్రస్థము, మాక్షికమను తేనె ౮ పలములు, శొంఠిచూర్ణము ౪ పలములు, మిరియాల చూర్ణము ౧ కుడవము, పిప్పలిచూర్ణము ౨ పలములు, శుద్ధోదకము ౧ ఆఢకము, కరక్కాయబెరడు - జీలకర్ర - ధనియాలు - చిత్రమూలము తుంగముస్తెలు - లవంగపట్ట - పెద్దజీలకర్ర - మోడి - ఏలకులు - జాజికాయ - లవంగము - నాగకేసరములు - వీటిచూర్ణములు అభ్రకభస్మము - ఇవి దినుసుకు ఒక్కొక్కపలము, ఇటుల వీటినన్నిటిని నేకముగజేర్చి బుద్ధిమంతులగు వైద్యులు జాగరూకతతో యుక్తిచేత పాకముజేసి, దించుకొని చల్లారినపిదప అందు మాక్షికమను తేనెను తగుమాత్రము చేర్చి, జాఠరాగ్ని శరీరాద్యనుగుణముగ భక్షించిన, పురుషునికి విశేష వీర్యపుష్టిగలుగును. ఇది పక్వామ్రపాకమని జెప్పబడును. మరియు ప్రతిదినము దీనిని సేవించిన గ్రహణి, శ్వాసము, కాసము, క్షయము పాండురోగము, అరుచి, అమ్లపిత్తము, రక్తపిత్తము ఇవి హరించుట యే గాక, మనుజునికి అపరిమితమైన ధాతుపుష్టి కలుగును.



## పిప్పలీపాకము.

శ్లో॥ పాంచాలీప్రస్థైకాదుగ్ధేపక్త్వాచతుర్గుణేగవ్యే । ఘృతమర్ధాఢకమబలేసితాఢకైకావిపాచయేచ్చతతః ॥ గాయత్రీనిర్యాసంప్రస్థంగవ్యేనసర్పిషాభ్రష్టం। త్వక్కేసరపత్రైలాః పృథక్పలైకావినిఃక్షిపేచ్చతే యథాబలంఖాదన్నావాజీవాద్ధాప్రతోషయేద్రామాం। జీర్ణజ్వరాగ్నిమాంద్యేక్షయశ్వసనకౌజయేచ్చపాండుగదం ॥ వినాశయేత్ప్లీహానం పిప్పలిపాకోయమాశుపుష్టికరః । పుష్ణాత్యఖిలాన్ధాతూన్ బల్యోవృష్యోభిషగ్జనైఃఖ్యాతః॥

తా॥ ౧ ప్రస్థము పిప్పళ్లను ౪ ప్రస్థముల ఆవుపాలలోవైచి వండి పిదప దానియందు ½ ఆఢకము ఆవునెయ్యిని ౧ ఆఢకము తెల్లశర్కరను జేర్చి మరల చక్కగ పాకముజేసి దించుకొని చల్లారినపిదప ఆవునేతిలోవేయించిన చంద్రబంక ౧ ప్రస్థము, లవంగపట్ట - నాగకేసరములు - తమాలపత్రము అదిలేనిచో జాపత్రి - సన్నఏలకలు, వీటిచూర్ణములు ప్రత్యేకము ౧ పలము, యిటుల వీటినన్నిటిని చేర్చవలెను. ఇది పిప్పలీపాకమనబడును. మనుజులకు శీఘ్రముగపుష్టిని గలుగజేయుట యేగాక, రసాదిధాతువులను వృద్ధిజేసి శరీరమునకు బలమునుగలుగ జేయును. దీనిని అగ్నిబలానుగుణ్యముగ సేవించిన, పురుషునికి విశేష ధాతుపుష్టి గలుగుటయేగాక జీర్ణజ్వరము, అగ్నిమాంద్యము, క్షయ, శ్వాసము, పాండురోగము, ప్లీహరోగము, వీటిని నశింప జేయును.

## అమృతభల్లాతకపాకము.

శ్లో॥ భల్లాతకానాంపవనోత్థితానాంతరుచ్యుతానాంచయదాఢకం స్యాత్ । ఘృష్ట్వేష్టికాచూర్ణకణైర్జలైశ్చప్రక్షాళ్యసంశోష్యచమారుతేన॥ శుష్కాణితానిద్విదళీకృతానివిపాచయేదప్సుచతుర్గుణాసు । తత్పాదశేషమ్పునరేవశీతంక్షీరేణతుల్యేనవిపాచయేత్తత్ ॥ తదర్ధయాశర్కరయానిమిశ్ర్యపశ్చాత్తజేనోన్మథనంవిధాయ । సత్ర్యూషణంత్రైఫలచంద్రమాంసీత్రివృచ్ఛవంశీఖదిరామృతంచ ॥ సచందనాకల్లకణాకబావంసదే

వపుష్పంముసలీద్వయంచ । కంకోలమోచాహ్వయదీప్యయుగ్మంనతం సమాతంగకణావిదారీ॥ జాతీఫలంముస్తకజాతిపత్రీకుబేంజీరాగురుసాబ్ధిశోషం । మేదాద్వయంలోహరసేంద్రవంగంమభ్రింతథాకుంకుమకం చకర్ణం ॥ తత్సర్వతరాత్రాదతిజాతవీర్యంసుధారసాదప్యధికంవదంతి। ప్రాతఃప్రబుద్ధఃకృతదేవకార్యోమాత్రాంభజేత్సాత్మ్యశరీరయోగ్యాం॥ నచానుపానేపరిహార్యమస్తివచాతపేనాధ్వనిమైధునేచ । యథేష్టచేష్టోపిచరేత్ప్రయోగాన్నరోభవేత్కాంచనరాశిగౌరః ॥ అనేనమేధానరసింహవీర్యోవృద్ధేంద్రియోవ్యాధిగతస్సుబుద్ధిః । దన్తావిశీర్ణాఃపునదేవదివ్యాఃకేశాశ్చశుభ్రాఃపునరేవకృష్ణాః । నీలాంచనాభిప్రతిమాభవన్తిత్వచోవిశీర్ణాఃపునరేవభవ్యాః। విశీర్ణకర్ణాంగుళినాసికోపికృమ్యర్దితోభిన్నగలోఽపికుష్ఠీ ॥ శుష్కఃపునఃస్యాద్గతమూలశాఖస్తరుర్యథాభాతినవాంబునిక్తః । బృహస్పతేరప్యధికోహిబుధ్యాగ్రంథంవిశాలంచనవంకరోతి॥ గృహ్ణాతిసద్యోనచవిస్మృతించకరోతికల్పాయురనల్పవీర్యం। కుర్వన్నిమంకల్పమనల్పబుద్ధిర్జీవన్నరోవర్షశతంసుఖీస్యాత్॥

తా॥ పండియెండి చెట్టునుంచి రాలినజీడిగింజలు (౪) సేర్లనుయిటుకరాయిపొడితో చక్కగరుద్ది నీళ్లతోకడిగి గాలికి నీడనుయెండించి. పిమ్మట వాటిని పగలగొట్టి (౧౬) సేర్లనీళ్లలోవైచి నాలుగుసేర్లుగాకాచి చల్లారినపిదప,మరల నాలుగుసేర్లపాలలోవైచికాచి అందురెండుసేర్లకలకండపొడినివైచి ఖల్వమునమర్దించి, పిమ్మట శొంఠి, పిప్పలి,మిరియాలు, కరక, తాండ్ర, యుసిరికలు, కర్పూరము, జటామాంసి, తెల్లతెగడ, వెదురుప్పు, చంద్రచావపొడి, తిప్పతీగ, మంచిగంధపుచెక్కపొడి అక్కలకర్ర, పిప్పళ్లు, చలవమిరియాలు, లవంగాలు,నల్లనేలతాడిగడ్డ, తెల్లనేలతాటిగడ్డ,తక్కోలము, అరటిదుంపరసము,ఓమము,అజామోదము, గ్రంధితగరము, ఏనుగపిప్పలి, నేలగుమ్ముడుగడ్డ,జాజికాయ,తుంగముస్తెలు, జాపత్రి, కలుక్రాముగ, జీలకర్ర, అగరు, సముద్రఫేనము మేధ, మహామేధ, లోహభస్మము, పూర్ణచంద్రోదయము, వంగేశ్వరము, అభ్రకము, యివియన్నియు,ప్రత్యేకముగ (౧) తులము, కుంకుమపువ్వు (౧) వరహాయెత్తు వీటినన్నిటిని నేకముగజేర్చి దళమైనబట్టను వాళినగట్టిపుంచి యేడుదినములు గడచినపిమ్మట ఆయౌషధమును, అమృతమునకన్న నధికముగ వీర్యవృద్ధినిజేయునదిగ జెప్పుచున్నారు. గాన ప్రాతఃకాలమునందు నిద్రలేచి తనకుకలిగిన నిత్యకర్మలనుతీర్చుకొని పిమ్మట శరీరదార్ఢ్యమునకు తగినట్లుసేవించవలయును. ఇందుకు అనుపానమునక్కరలేదు. దీనిని సేవించునపుడు యెండలోతిరుగుట దారినడచుట వీటినివర్జించవలయును. సంపర్కముమొదలైన యథేష్టకార్యములను చేసినయడల ఆధికవీర్యవృద్ధిగలిగి అతిసమర్థుడగును. మఱియు బంగారుతో సమానమైన దేహకాంతి అధికబుద్ధి నరసింహ పరాక్రమము యింద్రియపటుత్వము యివికలుగుటయేగాక సకలరోగములు నశించి పరిశుద్ధుడగు.ఇంతచెప్పనేల ! పండ్లురాలిపోయినను మరలమొలచును. వెండ్రుకలు తెల్లనైనను మరల నలుపుచారి కాటుక తుమ్మెదలు వీటితో సమానమైనరంగుగలిగియుండును. తోళ్లు ముడతలుపడినను మరల ఆముడతలుబోవును.చెవులు వేళ్లు ముక్కు యివియూడిపొయి పురుగులుపడె కంఠస్వరముచెడి కుష్ఠరోగము కలవాడైనను "ఎండి వాడిపోయినచెట్టు నీళ్లతడితగిలినవెంటనే యెటులచిగిర్చునో" ఆరీతిగ రోగవిముక్తుడగు.మఱియును బృహస్పతితో సమానమైన బుద్ధిగలవాడై నూతనగ్రంథమునుచేయుటయందు సామర్థ్యముకలవాడగును. మరుపు వుండదు. ఈయోగమునుసేవించునరుడు నూరుసంవత్సరములు సుఖముగా జీవించును.



## అశ్వగంధపాకము.

శ్లో॥ అశ్వగంధారజోబాలేచత్వారింశదుదుంబరం । వింశచూర్ణంతువింశాత్మంకణాచూర్ణందశాత్మకం ॥ ఆమ్రైకంమారిచంచూర్ణంత్వక్చూర్ణస్యచతుర్థికా । ఏలాచూర్ణస్యబిల్వైకంశ్రీపుష్పస్యరజఃపలం। ద్విశతీమాహిషందుగ్ధంమాత్మికంతుశతాత్మకం । పంచాశదత్మకంసర్పిః ప్రియేఖండందశాత్మకం ॥ పయఃఖండాజ్యమాత్రికంచ త్వాన్యేకత్రకారయేత్ । కటాహేమృణ్మయేతామ్రేవంగలిప్తేతువాక్షిపేత్ ॥ తా

వద్వహ్నౌంశనైర్దద్యాద్యావదుత్కలితంభవేత్ । వాజిగంధాదికంచూర్ణంకించిత్క్షీరేణఘోలయేత్ ॥ తస్మిన్నేవకటాహేతుసంక్షిప్యపాచయేత్తతః। దర్వీప్రలేపేసంజాతేచాతుర్జాతంవినిఃక్షిపేత్ ॥ యదాస్యాత్తందులాకారంచైకతాఘృతదుగ్ధయోః । తతశ్చోత్తారయేద్భూమావేతేషాంరజఆక్షిపేత్ ॥ జీరకంగ్రంధికంచైవవత్సాదనీచందనంశ్రీఫలంముస్తకంధాన్యకంధాత్ర్సారంపూతాశంశివంధాతకీమేఘసారం విశాలాక్షీవంశోద్భవా ॥ బస్తగంధావరీబాలకంశ్రీసుమంసేవ్యజాతీఫలేబర్హిణంకృష్ణకః । కోలమాత్రంత్వమీషాంసుచూర్ణంపృథక్సంక్షిపేచ్చాపిసంచాలయిత్వాభృశం ॥ స్యాద్యదాశీతలంస్నిగ్ధపాత్రేతతఃస్థాపయేదర్ధబిల్వంజనోభక్షయేత్ । భోజనాదీన్యథేష్టంచరేదంగనేస్యాద్యవామాసమేకంభజన్వార్ధికే ॥ శ్వాసంకాసంత్వజీర్ణంస్వయథుకఫగదాన్వాతరక్తంచశూలం । ప్లీహానంపాండురోగంగ్రహణిగదమథోవాతరోగానశేషాన్ । వాతార్శశ్చామవాతంజయతిహినితరాంకామలాంహాతగుల్మం । సంభక్షన్నశ్వగంధాఽభిదమయిలలనేపాకమాయుష్యదంచ ॥ మందాగ్నీనాంహితంబల్యంప్రసవేస్తన్యవర్దనం । పంచేషుదీపనంచాలేబాలానామంగవర్దనం ॥ క్షీణానామల్పవీర్యాణాంహితంస్త్రీణాంచపుష్టిదం । సర్వామయహరంకాంతేకాంతిదంచప్రకీర్తితం॥

తా॥ఓ ప్రియురాలా ! ఎనుముపాలు ౨౦౦ తులములు, మాక్షికమను తేనె ౧౦౦ తులములు, ఆవునెయ్యి ౫౦ తులములు, ఖండశర్కర ౪౦ తులములు, వీటిని మట్టిపాత్రలోగాని లేక కళాయపూయబడిన తామ్రపాత్రలోగాని చేర్చి కలియబెట్టి మందాగ్నిచే కొంచము గట్టిపడు వరకు పాకముజేసి పిదప, పెన్నేరుగడ్డచూర్ణము ౪౦ తులములు, శొంఠిచూర్ణము ౨౦ తులములు, పిప్పళ్లచూర్ణము ౧౦ తులములు, మిరియాలచూర్ణము ౧ పలము, లవంగపట్టచూర్ణము ౧ పలము, పిన్నఏలకులచూర్ణము ౧ పలము, లవంగములచూర్ణము ౧ పలము యిటుల వీటిని కొంచము పాలలో మిళితముజేసి పైపాకమునందుజేర్చి గరిటతో కలియబెట్టి అందు చాతుర్జాతకములనుచేర్చి దించుకొని జీలకర్ర-



మోడి-తిప్పసత్తు- తెల్లచందనము-మారేడుగుజ్జు-తుంగముస్తలు- ధనియాలు-చిత్రమూలము - ఉసిరికెవరుగు-ఆరెపువ్వు- పచ్చకర్పూరము- వెదురుప్పు - కుక్కవాయింట - పిల్లిపీచర - కురువేరు - లవంగము- చవ్యము జాజికాయ - గ్రంధితగరము - గలిజేరు - వీటిచూర్ణములు - ప్రత్యేకముగ ౧ కర్షముచేర్చి చక్కగకలియబెట్టి చల్లారినపిదప దానిని నేతిలో పూగినమట్టిపాత్రయందునుచుకొని ౪ పలముచొప్పున ప్రతిదినము భక్షించవలయును. పథ్యములేకనే యథేష్టముగ ఆహారాదులను భుజింపవచ్చును. ఇటుల ౧ మాసముసేవించిన వృద్ధుడు సగా వయస్సుగలవాడగును. మరియు శ్వాసము, కాసము, అజీర్ణము, వాపు, కఫరోగము, వాతరక్తము, శూలలు, ప్లీహారోగము, పాండువు, గ్రహణివాతరోగములు, వాతార్శస్సు, ఆమవాతము, వాతగుల్మము, కామిలయివిహరించును. ఓ వనితా ! అశ్వగంధపాకమనిబరంగు దీనిని సేవించినపురుషులకు ఆయుర్వృద్ధి, జాఠరాగ్ని దీపనము, బలము, స్త్రీలకు స్తన్యవృద్ధి, కామోద్దీపనము, బాలురకు శరీరపుష్టి, యివికలుగును. మరియు క్షీణధాతువు,అల్పవీర్యము యివిగల స్త్రీపురుషులకు వీర్యపుష్టి, సర్వరోగనివృత్తి, శరీరకాంతి యివియును గలుగును.

## ఖండామ్రకం (క్షారప్రదీపోక్తం.)

శ్లో॥పక్వచూతరసద్రోణఃపాత్రంస్యాచ్ఛుద్ధఖండతః।ఘృతమర్ధంతతోగ్రాహ్యంచతుర్థాంశంచనాగరం॥ తదర్ధంమరిచంప్రోక్తంతదర్ధాపిప్పలీమతా । తోయంఖండసమందద్యాత్సర్వమేకత్రమర్దయేత్ । విపచేన్మృణ్మయేపాత్రేయదాదర్వీప్రలేపనం । చూర్ణాన్యేషాంతతోదద్యాత్పత్రంపలచతుష్టయం ॥ గ్రంధికంచిత్రకంముస్తంధాన్యకంజీరకద్వయం।త్ర్యూషణంజాతితాలీశంచూర్ణమేషాంపలంపలం ॥ త్వగేలాకేసరాణాంచప్రత్రేకంపలసమ్మితం । సిద్ధశీతేచమధునఃప్రస్థందత్వావిఘట్టయేత్ ॥ తత్సర్వమేదకఃకృత్వాశుభేభాండేనిధాపయేత్ । భోజనాదావతఃఖాదేత్పలమాత్రప్రమాణతః ॥ గచ్ఛేత్కందర్పదర్పాంధోరాగవేగాకులస్త్రియః। శతంవాపితదర్ధంవారమేస్త్రీణాంప్రమానయం ॥ సంసేవ్యభేషజంచైత

ద్వంభ్యాయాంజనయేత్సుతం । వీరంసర్వగుణోపేతంశతాయుశ్చభవేదయం ॥ మృతవత్సాచయానారీయాచగర్భోపఘాతినీ । సాపిసూతేసుతంరమ్యంనారాయణపరాయణం ॥ వంధ్యాపిలభతేపుత్రంవృద్ధోపితరుణాయతే । తురంగఇవసంహృష్టోమాతంగఇవవిక్రమీ ॥ సదాభేషజసంసేవీభవేన్మారుతవేగవాన్ । హంతిసర్వామయాన్ఘోరాన్కాసశ్వాసక్షతక్షయాన్ ॥ దుర్నామాజీర్ణకంచైవాప్యమ్లపిత్తంసుదారుణం । తృష్ణాంఛర్దించమూర్ఛాంచశూలమష్టవిధంజయేత్ ॥ ఖండామ్రకమితిప్రోక్తంభార్గవేణస్వయంభువా । వయస్యామేధ్యమాయుష్యంసర్వపాపవినాశనం ॥ గ్రహరక్షఃపిశాచఘ్నమపస్మారనిషూదనం । పాండురోగంప్రమేహంచమూత్రకృచ్ఛ్రంచనాశయేత్ ॥ వశ్యాయోషిద్భవేత్పుంసఃపుమాన్వశ్యశ్చయోషితః । దృష్టంవారసహస్రంచకథమత్రవిచారణా ॥

తా॥ చక్కగపండిన మామిడిపండురసము (౧) ద్రోణము(౧౦౨౪ తులములు) శుద్ధమైన ఖండశర్కర ౫౧౨తులములు ఆవునెయ్యి ౧౨౮ తులములు శొంఠి ౬౪తులములు మిరియాలు ౩౨తులములు పిప్పలి ౧౬ తులములు, వీటిచూర్ణములు శుద్ధోదకము ౨౫౬తులములు, ఇటుల వీటినన్నిటిని మట్టిపాత్రములో నేకముగ జేర్చి, చక్కగకలియబెట్టి, మందాగ్నిచేపాకము జేసి, అడుగునంటకుండా గరిటతో కలియబెట్టుచు అందు జాపత్రి(౪)పలములు, మోడి-చిత్రమూలము- తుంగముస్తలు-ధనియాలు- జీలకర్ర-నల్లజీలకర్ర- త్రికటుకములు - జాపత్రి-తాళిసపత్రి-లవంగపట్ట-ఏలకలు - నాగకేసరములు - వీటిచూర్ణములు ప్రత్యేకము వొకొక్కపలముచొప్పునచేర్చి కలియబెట్టి దించుకొని, చల్లారినపిదప, అందు (౧) ప్రస్థము మంచితేనెనుపోసి కలియబెట్టి మంచి మట్టిపాత్రలోవుంచుకొని భోజనమునకు మునుపు వొకపలప్రమాణము భుజించిన అపరిమిత ధాతుపుష్టి కలుగును. దీనిని సేవించి గొడ్రాలతో చేరిన, దానికి సద్గుణములు, దీర్ఘాయుష్యముగలపుత్రుడును జనించును. మరియు మృతశిశువులుగలస్త్రీ, గర్భస్రావముగలస్త్రీ, గొడ్రాలు, వీరలుదీనిని సేవించిన సుగుణములుగల పుత్రునిజెందుదురు. వృద్ధుడు దీనినిసేవించిన యౌవనపురుషునివలెనగును, మరియు దీనిని నిత్యముసేవించు పురుషుడు గాలివంటి



వేగము, తురగమువంటి ధాతుపుష్టి, ఏనుగవంటి పరాక్రమమును గలవాడగును. మరియునీనౌషధము దారుణములగు కాసము, శ్వాసము, క్షతక్షయము, మూలరోగము, అజీర్ణము, అమ్లపిత్తము, దప్పి, వాంతి మూర్ఛ, యెనిమిదివిధములైన శూలలు, గ్రహరాక్షస పిశాచపీడలు, అపస్మారము, పాండురోగము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రములు, వీటినిబోగొట్టును. మరియు ఆయుర్వృద్ధి వయస్సు, బుద్ధిశక్తి, అనుకూల్యత. వీటినిగలుగజేసును. ఇది భార్గవమహర్షి చేజెప్పబడిన ఖండామ్రకము. ఇది అనుభవసిద్ధమైనదీ.

## వ్యోమాద్యంచూర్ణం.

( వృత్తరత్నావల్యాంమణిరామమిశ్రఆహ )

శ్లో॥ నిశ్చంద్రవ్యోమభస్మ త్రిఫలపరమితంయేనకేనాపి సిద్ధమేషాముష్యౌషధానాంసమతులితరజోవ్యోమతుల్యంప్రదేయం । జాతీజాతీఫలంచత్రికటుకముసలీవానరీహస్తికర్ణీగోకంటావాజిగంధాశుకతరుసుజటాదేవపుష్పంత్రిగంధం ॥ ద్వేవాట్యాలేఽజమోదాజలపికనయనేమస్తకీద్వేయవాన్యౌ సౌగంధాఖ్యావరేంద్రాశన బహుపదికాచేతిసర్పిర్మధుభ్యాం । ఖాదేత్కర్షప్రమాణంతదనుచ సుపయోగవ్యమర్ధాఽవశేషం కింబ్రూమస్తద్గుణానాంబహుగుణమధికాశక్తిరస్తిప్రసంగే॥ నారీణాంసౌఖ్యమేకంరసపతి సమతాసర్వరోగప్రహారే వీర్యస్తంభోఽతిహర్షో విమలముఖరుచిస్తేజసఃస్ఫారమోజః । కాసశ్వాసక్షయార్శోవమిముఖనయనఘ్రాణకంఠౌష్ఠరోగాన్వాతోత్థాన్పిత్తజాతానకఫజనితగదాన్ వహ్నిమాంద్యజ్వరాదీన్ ॥ హన్యాదేతాన్నతానిఽంవలిపలితహరం కామినీకామరూపంషండానాంభూయఏవప్రచుర పురుషతాసాగరేప్రోక్తమేతత్ । వ్యోమాద్యంవృష్యముఖ్యంనృపతిరివనృణాంసర్వవృష్యప్రదానాం । సత్యంసత్యంచసత్యంసకలమునిమతంమేఽనుభూతంచభూయః॥

తా॥ శుద్ధమైన అభ్రకభస్మము (౩) పలములు, జాపత్రి - జాజికాయ - త్రికటుకములు - నేలతాటిగడ్డ - దూలగొండి - తెల్లచందనము - పల్లేరు - పెన్నేరుగడ్డ - బూరుగవేరుపట్ట - లవంగము- త్రిసుగం

ధము - చిన్నములక - పెద్దములక - ఓమము - కురువేరు - రుమ స్తకి-ఓమము - కురాసానిఓమము - కామంచిగడ్డి - త్రిఫలములు - బంగిఆకు-పిల్లిపీచర - వీటినిప్రత్యేకముగ సమభాగములుగ చేయబడిన చూర్ణము మూడేసిపలములు, ఇటుల వీటినన్నిటిని వొకటిగచేర్చి తగుమాత్రపు తేనె - ఆవునెయ్యిపోసి చక్కగకలియబెట్టి కర్ష ప్రమాణముభక్షించి ఆవుపాలను అనుపానముగత్రాగిన మిక్కుటమగు వీర్యవృద్ధికలుగును. ఇది సర్వరోగములను బోగొట్టుటయందు రసభస్మమునకు సమానముగనుండును. మరియు వీర్యస్తంభము, అత్యంతసంతోషము, నిర్మలమగు ముఖకాంతి, దేహబలము, ఉత్సాహము, స్త్రీలకు అత్యంతసుఖము, వీటిని గలుగజేయుటయేగాక కాసము, శ్వాసము, క్షయము, మూలరోగము, వాంతి, ముఖజనితరోగములు, నేత్రరోగములు, నాసికాజన్యరోగములు, కంఠరోగములు, ఓష్ఠరోగములు, వాతపిత్త-కఫజనిత నానావిధరోగములు, అగ్నిమాంద్యము, నానావిధజ్వరములు, తలవెంట్రుకలు నరయుట, వీటినిబోగొట్టును. మన్మథునివంటి సౌందర్యమును కలుగజేసును. షండులకు విశేష వీర్యవృద్ధిని గలుగజేసి పురుషత్వమును గలుగజేసును. ఇదివ్యోమాద్యచూర్ణమనబడును. ఇదిరససాగరమను గ్రంథమున జెప్పబడియున్నది. "మనుజులకు రాజుశ్రేష్ఠుడుగానుండుభంగి" వాజీకరయౌషధముల నన్నిటిలో యిది మిక్కిలి శ్రేష్ఠముగను అనుభవసిద్ధముగను నుండును.

## నారసింహచూర్ణము.

శ్లో॥ శతావరీరజఃప్రస్థంప్రస్థంగోక్షురకస్యచ।వారాహ్యావింశతిపలంగుడూచ్యాఃపంచవింశతిః। భల్లాతకానాంద్వాత్రింశచ్చిత్రకస్యదశైవతు।తిలానాంశోధితానాంచప్రస్థందద్యాత్సుచూర్ణితం। త్ర్యూషణస్యపలాన్యష్టౌశర్కరాయాశ్చసప్తతిః। మాక్షికంశర్కరార్ధేనమాక్షికార్ధేన వైఘృతం।శతావరీసమందేయంవిదారీకందజంరజః। ఏతదేకీకృతంచూర్ణంస్నిగ్ధభాండేనిధాపయేత్। పలార్థముపయుంజీతయథేష్టంచాపిభోజనం। మాసైకముపయోగేనజరాంహంతిరుజామపి। వలీపలితఖాలిత్య



మేహపాండ్వాద్యపీనసాన్। హంత్యష్టాదశకుష్ఠానితథాష్ఠాంబుదరాణిచ। భగందరంమూత్రకృచ్ఛ్రంగృధ్రసీంసహలీమకం। క్షయంచైవమహాశ్వాసాన్పంచకాసాన్సుదారుణాన్। అశీతివాతజాన్రోగాన్చత్వారింశచ్చపైత్తికాన్। వింశతిశ్లేష్మికాంశ్చైవసంసృష్టాన్సాన్నిపాతికాన్।

సర్వానర్శోగదాన్హంతివృక్షమింద్రాశనిర్యథా॥ సకాంచనాభోన్నృగరాజవిక్రమస్తురంగమంచాప్యనుయాతివేగతః। స్త్రీణాంశతంగచ్ఛతిసోతిరేకంప్రకృష్టదృష్టిశ్చయథావిహంగః। పుత్రాన్సంజనయేద్వీరాన్నరసింహనిభాంస్తథా। నారసింహమిదంచూర్ణంసర్వరోగహరంనృణాం॥

తా॥ పిల్లిపీచరగడ్డలచూర్ణము (౧) ప్రస్థము, సన్నపల్లేరుచూర్ణము (౧) ప్రస్థము, నేలతాడిగడ్డలచూర్ణము (౨౦) పలములు, తిప్పసత్తు (౨౫) పలములు, నల్లజీడిగింజలు (౩౨) పలములు, చిత్రమూలము (౧౦) పలములు, కడిగిన మంచినువ్వులు (౧) ప్రస్థము, త్ర్యూషణములు అనగా శొంఠి, పిప్పలి, మిరియాలు వీటిచూర్ణములు ప్రత్యేకముగ (౮) పలములు, కలకండ (౭౦) పలములు, తేనె (౩౫) పలములు, ఆవునెయ్యి (౧౭౪) పలము, నేలగుమ్ముడుగడ్డచూర్ణము (౧) ప్రస్థము, వీటినినేకముగజేర్చి పాతకుండయందునిచి ప్రతిదినము ౪ పలము చొప్పున సేవించి యథేష్టముగ భోజనము చేయవలయును, ఇటుల వొకమాసము సేవించినయడల, ముసలితనము, రోగము, వలీపలితములు ఖాలిత్యము, ప్రమేహములు పీనస, అష్టాదశకుష్టువులు, యెనిమిది వుదరరోగములు, భగందరము, మూత్రకృఛ్రము, గృధ్రసీవాయువు, హలీమకవాయువు, క్షయరోగము, మహాశ్వాసరోగములు, పంచకాసలు అశీతివాతరోగములు. నలభైపిత్తరోగములు, యిరువైశ్లేష్మజాడ్యములు సంసృష్టములైన అసాధ్యసన్నిపాతములు, అర్శోరోగము, యివియన్నియు "పిడుగుపడుటచే వృక్షమునశించుచందంబున" నశించు. ఈచూర్ణమును సేవించినమనుజుడు బంగారుతోతుల్యమగు శరీరకాంతిగలవాడును, సింహముతో సమానమైన శరీరదార్ఢ్యముకలవాడును, వేగముగలగుఱ్ఱముతో సమానమైన పరుగుగలవాడునునై అపరిమితమైన

ధాతుపుష్టిగలవాడగును. మఱియు పక్షివలె దూరదృష్టిగలవాడగు. మఱియు నరసింహమూర్తితో సమానమైన పరాక్రమముగల సంతానమును బొందును. ఈనారసింహచూర్ణము, సర్వరోగములబోగొట్టును.

## ముసల్యాభ్రకం.

శ్లో॥ విదారీశాల్మలీమూలంచిత్రకోముసలీద్వయం । వరీచూర్ణం పృథక్కర్షంమృతాభ్రంచషడక్షకం ॥ ముసల్యాభ్రమితిఖ్యాతంపిబేద్దుగ్ధేనయోనిశి । యథాబలంసనాగచ్ఛన్నారీబృందంనతుష్యతి॥

తా॥ నేలగుమ్ముడుగడ్డ - బూరుగవేళ్లు - చిత్రమూలము - తాటిగడ్డ నేలతాటిగడ్డ-పిల్లిపీచర-వీటిచూర్ణములు ప్రత్యేకము వొకొక్కకర్షము, అభ్రకభస్మము (౬) కర్షములు, ఇటుల వీటినన్నిటిని నేకముగ జేర్చవలయును. ఇది ముసల్యాభ్రకమనబడును. దీనిని జాఠరాగ్నివయోబలానుగుణముగ రాత్రులయందు సేవించి ఆవుపాలను అనుపానముగ త్రాగిన, విశేష వీర్యపుష్టిగలుగును.

## గగనాయసం.

శ్లో॥ గగనంరామచంద్రాఖ్యంమృతాయస్తత్సమంప్రియే । ద్రావిడీవంశజాదంతబీజద్రావిడకత్వచాం॥సవిశ్వమాగధీశృంగీవరదానావరాంగనే। తథాలవంగమరిచజాతీజానాంసుచూర్ణితం ॥ పత్రస్యాపిపృథక్కర్షంసితాసర్వసమామతా । యథాబలమిదంచూర్ణంకర్షంవాగగనాయసం ॥ సేవితంవర్ధయేన్నాంసంజనయేచ్చహుతాశనం। హన్యాన్మేహగణాన్కాసాన్సర్వాన్రోగాంశ్చదారుణాన్ ॥ పురుషస్సేవయంశ్చైనద్వాజివత్పరితోషయేత్ । రామారామావరేన్నిత్యంసురతేరతికోవిదః॥

తా॥ ఓలలనామణీ ! శుద్ధిజేయబడిన అభ్రకభస్మము (౩) కర్షములు - లోహభస్మము (౩) కర్షములు - ఏలకలు - జెదురుప్పు-దానింబవిత్తులు - కచోరములు - లవంగపట్ట - శొంఠి - పిప్పళ్లు - కర్కాటకశృంగి - పెన్నేరుగడ్డ - లవంగములు - మిరియాలు - జాజికాయ-జాపత్రి వీటిచూర్ణములు ప్రత్యేకము (౧) కర్షము, పైవాటికన్నిటికిని సమము తెల్లశకర్కర, యిటుల వీటినన్నిటిని నేకముగ జేర్చవలయును.



ఇది గగనాయసమనబడును. యీచూర్ణమును (౧) కర్షప్రమాణముగాని లేక జాఠరాగ్నిబలానుగుణముగగాని సేవించిన, శరీరపుష్టి,అగ్నిదీపనము యివికలుగుటయేగాక, ప్రమేహరోగములు,పంచవిధకాసములు దారుణములైన యితరరోగములు యివిహరించును. మరియు వీనిని క్రమముగస్సేవించు పురుషునికి అపరిమితమైన ధాతుపుష్టి కలుగును.

## కూష్మాండావలేహము (అశ్వినీకుమారసంహితోక్తం.)

శ్లో॥ పురాణంపీనమానీయకూష్మాండస్యఫలంద్దృఢం । తద్బీజాధారబీజత్వక్శిరాశూన్యంచకారయేత్ ॥ తతస్తస్యచఖండానాంతులాంనీరేతులాద్వయే । పచేదర్ధావశేషేకేయత్నాత్తశ్శీతలీకృతం ॥ తాంసకూష్మాండఖండానిపీడయేద్దృఢవాససా । యత్నాతస్తజ్జలంనీత్వాపునఃపాకాయధారయేత్ ॥ ఖండానిశోషయేద్ఘర్మే తామ్రపాత్రేతతఃక్షిపేత్। క్షిప్త్వాతత్రఘృతప్రస్థంతానిఖండానిభర్జయేత్ ॥ మధువర్ణానితానీక్ష్యతజ్జలంతత్రనిఃక్షిపేత్ । సితాయాశ్చతులాంతత్రక్షిప్త్వాతల్లేహవత్పచేత్ ॥ సుపక్వేపిప్పలీశుంఠీజీరాణాంద్వేపలేపృథక్ । పృథక్పలార్ధంధాన్యాకపత్రైలామరిచత్వచాం ॥ చూర్ణమేషాంక్షిపేత్తత్రఘృతార్ధంక్షౌద్రమాక్షిపేత్ । సితోపలామాక్షీకాద్ధాద్రాక్షాక్షౌద్రార్ధికామతా॥ ద్రాక్షార్ధానిలవంగానికర్షంకర్పూరకంశుభం । తద్యథాగ్నిబలంఖాదేద్బలవీర్యవివర్ధనం ॥ వృష్యంపునర్నవకరంబృంహణంస్వరశోధనం । ఉరస్సంధానకరణంరక్తపిత్తక్షయాపహం ॥ కాసశ్వాసక్షతచ్ఛర్దితృష్ణాజ్వరహరంపరం । అశ్విభ్యాంనిర్మితంశ్రేష్ఠంకూష్మాండకరసాయనం॥

తా॥ ప్రాచీనముగను, గట్టిగను, పెద్దదిగనునుండు గుమ్ముడుపండునుగ్రహించి దానిలోపలనుండువిత్తులు - శిరలు మొదలగువాటినిన్ని-పైబెరడునున్నుతీసి పారవైచి మిగతపండును తునుకలుజేసి (౧౦౦)పలములను (౨౦౦) పలముల వుదకములోవైచి సగమునీరు యిగురువరకు వండిదించుకొని చల్లారినపిదప ఆతునకలను యెత్తుకొని ఘట్టియగు వస్త్రములోమూటగట్టి చకక్కగపిసికి రసమునుదీసి వొకపాత్రలోవుంచుకొనవయును. పిదప ఆపిప్పిని యెండలోనెండించవలను, పిమ్మట తా

ద్రుపాత్రలో (౧) ప్రస్థము ఆవునెయ్యిపోసి, అందులో పైనెండించిన పిప్పినివేసి, తేనెవర్ణము కలుగువరకు వేయించివుంచుకొని పైరసములో (౩౦) పలములు తెల్లశర్కరచేర్చి, పాగువచ్చునపుడు అందులో పైవేయించిన పిప్పినివైచి లేహపాకముగవండవలయు. మంచిపక్వము అగునపుడు అందు పిప్పళ్లు, శొంఠి, జీలకఱ్ఱ - నల్లజీలకఱ్ఱ - వీటిచూర్ణములు ప్రత్యేకము రెండేసిపలములు,ధనియాలు - జాపత్రి - ఏలకలు మిరియాలు - లవంగపట్ట - వీటిచూర్ణములు ప్రత్యేకముగ ౪ పలముచొప్పునచేర్చి దించుకొని చల్లారినపిదప ౪ ప్రస్థము మంచితేనె, ౹ ప్రస్థము ఖండశర్కర, ౹ ప్రస్థము ద్రాక్షపండు, ౨ ప్రస్థము లవంగములు,౧ తులము పచ్చకర్పూరము వీటినిచేర్చి కలియబెట్టి మంచిపాత్రలోనుంచుకొని జాఠరాగ్నిబలానుగుణముగసేవించిన బలము, వీర్యపుష్టి, శుక్రవృద్ధి, యౌవ్వనము, శరీరపుష్టి, మంచికంఠస్వరము యివి విశేషముగ కలుగుటయేగాక రక్తపిత్తము, క్షయము, కాసము, శ్వాసము, క్షతము, వాంతి, దప్పి, జ్వరము, యివిహరించును. రొమ్మునందు విశేషబలముకలుగును. ఇది అశ్వినీదేవతలచేజెప్పబడిన కూష్మాండావలేహము అనబడును.

## మరిచాఽవలేహము.

శ్లో॥ శర్కరాక్షౌద్రమరిచైస్తుగాక్షీర్యాచబుద్ధిమాన్ । యుక్త్యాయుక్తంససూక్ష్మైలంనవేకుంభేకుచౌవృతే ॥ భార్జితేప్రక్షిపేచ్చీతేఘృతాఢ్యంషష్టికౌదనమ్॥ తందద్యాద్యుపరిష్టాచ్చరసానంమాత్రయాపిబేత్॥ వర్ణస్వరబలోపేతఃపుమాంస్తేనవృషాయతే॥

తా॥ మిరియాలు - వెదురుప్ప - సన్నయేలకాయలు - వీటిని సమభాగములుగచూర్ణముజేసి యుంచుకొని,యొకమృణ్మయభాండమును నెఱ్ఱగనగునటులకాల్చి కించిదుష్ణముగనుండునపుడు అందు తగుమాత్రముగ శర్కర - తేనె - ఆవునెయ్యి - అఱువదిదినంబులకు పండెడి ధాన్యపు అన్నమునువైచి పైచూర్ణమునుకలిపి యన్నిటిని యేకంబొనర్చి ప్రత్యహముభక్షింపుచుండిన వీర్యవృద్ధిగలుగు.



## కాశ్మీరకావలేహము.

శ్లో॥ వ్యోషంచతుర్జాతఫలత్రికంచలవంగకృష్ణాగరుచందనంచ ॥ ఇక్షూరబీజంకరహాటకంచజాతీఫలంమరకాటికాఫలంచ ॥ శాల్మల్యవిర్యాసబలాశ్వగంధాగోక్షూరబీజంముసలీకృమిఘ్నం । సముద్రశోషంవిషపంజరంచ పుష్కరం సుజాత్యుద్భవకంకబీజం ॥ సర్వైర్వస్సమంయోజ్యాసుకుంకుమంచాసుచూర్ణితంవింశతిభాగయుక్తం । కస్తూరికాషోడశభాగచూర్ణంఖండంచతుర్భాగయుతంవిపక్వం॥ వంగంరసేంద్రంగగనంసులోహంకాంతంహితాభ్రంరవిభాగయుక్తం । దలానిహేమ్నోద్విశతానిదత్వాత్రైవదేయానిచరాజతాని। వీకత్రసర్వంవినిభాయవైద్యోజయూష్టభాగంవిదధీతలేహం । జాతీఫలప్రమాణేనభక్షయేత్ప్రాతరుత్థితః। వీర్యవృద్ధికరోత్యేషసర్వవ్యాధివినాశనః॥ శతంచరమతేస్త్రీణాంకామతుల్యోభవేన్నరః। సర్వాన్వాతామయాన్హన్తిప్రవృద్ధంవాతశోణితం । అస్థిరోగంశిరోరోగంసంధిరోగంచనాశయేత్ । అస్యసేవనమాత్రేణవృద్ధోఽపితరుణాయతే ॥ ధన్యంయశస్కరంసమ్యగాయురారోగ్యవర్ధనం। కాశ్మీరకావలేహోయంబలకాన్తివివర్ధనః॥

తా॥ త్రికటుకములు (అనగా శొంఠి, పిప్పలి, మిరియాలు,) చాతుర్జాతకము (అనగా దాల్చిన్ని, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు,) త్రిఫలములు (అనగా కరక, తాండ్ర, వుసిరికలు,) లవంగములు, కృష్ణాగరు, మంచిగంధము, గొలిమిడివిత్తులు, అకరాలకఱ్ఱ, జాజికాయ, తీటకోవిలవిత్తులు, బూరుగబంక, ముత్తవపులగము పెన్నేరు, సన్నపల్లేరుకాయలు, నేలతాటిగడ్డ, వాయువిళంగములు, సముద్రశోషము, విషపంజరము, జాపత్రి, కంకబీజములు, వీటిచూర్ణములను సమముగజేర్చి,యీచూర్ణములకు (౨౦) యోభాగము కుంకుమపువ్వునుచేర్చి కలిపి, అందు మరల (౧౬) వభాగము కస్తూరినికలిపి, పైభాగములయావత్తుకు నాలుగవవంతు కలకండచూర్ణమునుకలిపి సిద్ధముజేసి, అంనువంగభస్మము, చంద్రోదయము, అభ్రకము, లోహసామ్ము, కాంతసారము, తామ్రభస్మము, వీటినన్నిటిని (౧౨) వభాగ

ము వైచి బంగారు రేకులు (౨౦౦) వెండి రేకులు (౨౦౦) వీటినన్నిటిని యొకటిగా చేర్చి, దీనికి యెనిమిదవవంతు గంజాయి వేసికలిపి, యీ అవలేహమును సిద్ధపరచి గాజుపాత్రలో నిండించి దానిపైన మూత వేసియుంచి, ప్రతిదినము ప్రాతఃకాలమునందు జాజికాయప్రమాణము చొప్పున సేవించిన సకలవ్యాధులను బోగొట్టి వీర్యవృద్ధిని గలుగంజేయు. మరియు మన్మధునితో సమానమైన దేహపటుత్వము కలిగి విశేషవీర్యవృద్ధిగలవాడగును. మఱియు సకలవాతవ్యాధులు, వాతరక్తము, అస్థిరోగము శిరోరోగము, సంధిరోగము, వీటిని నశింపంజేయు. ఈ ఔషధసేవనచే ముసలివాడైనను యౌవ్వనవంతుడగు. మఱియు కీర్తి, ఆయువు, ఆరోగ్యము, బలము, కాంతి వీటిని వృద్ధిబొందించు. ఇది కాశ్మీరకావలేహమని జెప్పంబడు.

## బృహద్గోక్షురాది లేహ్యము.

శ్లో॥ గోకంటకం పలశతం కుశమూలం తథైవచ । పాషాణభేదోష్టపలం గుడూచీపలపంచకం । ఏరండో౽భీరురష్టౌచ మూలం దశఫలం పృథక్ । పద్మమూలంచాశ్వగంధా ప్రత్యేకం పలవింశతిః । సర్వమేకత్ర సంకుట్యా జలద్రోణే విపాచయేత్ । పాదశేషం తు సంగ్రాహ్యా వస్త్రపూతం సమాక్షిపేత్ ॥ గవ్యాజ్యం ప్రస్థమేకం తు శిలాజంచ తథా స్మృతం । ఘనీభూతేతు సంజాతే ద్రవ్యాణి మాని దాపయేత్ । తాలమూలీ శతాహ్వాచ త్రికటు త్రిఫలా తథా। సూక్ష్మైలా భూత కేశీచ హ్రీబేరం నాగకేశరం। పద్మకం జాతిపత్రత్వక్ మధుయష్టిస్సరోచనా। జాతీఫలముశీరంచ త్రివృతా రక్తచందనం । ధాన్యకం కటుకా క్షారౌ నాగవల్లీ చ శృంగికా । పుష్కరాహ్వా౽సరీ దారుసీసం లోహంచ వంగకం । ద్రవ్యాణిమాని సంగృహ్యా ప్రత్యేకం పలమాత్రకం । ఖాదేద్బలాగ్ని సంప్రేక్ష్య పథ్యం సేవేత మానవః। స్నిగ్ధభాండే నిధాయాథ నిత్యం లిహ్యాత్ప్రలోన్మితం । అశ్మరీ మూత్రకృఛ్రించ మూత్రాఘాతో౽పి బంధకః । ప్రమేహావింశతిశ్చైవ శుక్రదోషస్తథైవచ । ధాతుక్షయశ్చోష్ణవాతో వాతకుండలికా చయః। తేసర్వే ప్రశమం



యాంతి భాస్కరేణ తమో యథా । నాతః పరతరం కించిత్కృష్ణాత్రేయేణ పూజితః॥

తా॥ పల్లేరు (౧౦౦) పలములు, కుశదర్భవేరు (౧౦౦) పలములు పాషాణభేది (౮) పలములు, తిప్పతీగ (౫) పలములు, ఆముదపువేరు (౪) పలములు, పిల్లపీచర (౧౦) పలములు, తామరదుంపలు - పెన్నేరుగడ్డ - ఇవి ప్రత్యేకము (౨౦) పలములు, వీటినన్నిటిని చేర్చి నలియగొట్టి, ద్రోణప్రమాణోదకమునందు వైచి, నాలవపాలు మిగులునటుల కషాయము కాచి వడియగట్టి అందు ఆవునెయ్యి (౧) ప్రస్థము, శిలాజితు భస్మము (౧) ప్రస్థము, వీటిని జేర్చి లేహ్యపాకముగ వండి, నేలతాడిగడ్డలు - పిల్లపీచర - త్రికటుకములు - త్రిఫలములు - సన్నఏలకలు - జటామాంసి - కురువేరు - నాగకేసరములు - తామరకాడలు - జాపత్రి - లవంగపట్ట - అతిమధురము - వెదురుప్పు - జాజికాయలు - వట్టివేరు - తెగడ - రక్తచందనము - ధనియాలు - కటుకరోహిణి - యవక్షారము - వెలిగారము - నాగవల్లి - కర్కాటకశృంగి - పుష్కరమూలము - కచ్చూరములు - మానిపసపు - వీటిని ప్రత్యేకము (౧) పలమువంతున చూర్ణించి, నాగభస్మము - లోహభస్మము - వంగభస్మము - వీటిని ప్రత్యేకము (౧) పలము చేర్చి అందు వైచి కలియబెట్టి దానిని, నేతితో మాగిన కుండయందునిచ్చి, పూటకొక పలముచొప్పున సేవించిన, అశ్మరి, మూత్రకృఛ్రము, మూత్రాఘాతము, మూత్రబంధము, వింశతిమేహములు, శుక్రదోషములు, నష్టవీర్యము, ఆమ్లపిత్తము, ధాతుక్షయము, ఉష్ణవాతము, వాతకుండలి, ఇవి నశించు.

## మన్మథాభ్రరసము (శివోక్తం.)

శ్లో॥ రసగంధకయోర్గ్రాహ్యం పలమేకం సుశోధితం । అభ్రం నిశ్చంద్రకం తద్వత్క్షిపేత్తత్ర పలార్ధకం ॥ కర్పూరం తోలకం దద్యాద్వంగంచ కోలసమ్మితం ॥ తామ్రం తోలార్ధకం తత్ర నిశ్శేషం మారితం క్షిపేత్॥ కర్షం లోహం సుజీర్ణంచ వృద్ధదారుక జీరకం। విదారీ శతమూలీ చేక్షుర బీజం బలాం తథా ॥ మర్కట్యాతివిషే చైవ జాతీకోశ ఫలే తథా । లవంగం విజయా

బీజంశ్వేతసర్జంయమానికాం ॥ శాణభాగాన్గృహీత్వైతానేకీకృత్య విపేషయేత్ । తతోగుంజాయుగంభుక్త్వాకోష్ణంక్షీరంపిబేదను ॥ గృహేయస్యశతంస్త్రీణాంవిద్యతేఽతివ్యవాయినః । సచైనంసేవయేన్నిత్యంతోషమేన్మదనోద్ధతః ॥ నతస్యలింగశైథిల్యంకదాచిచ్చాపిజాయతే నచశుక్రక్షయంయాతినబలంహ్రాసతాంవ్రజేత్ ॥ కామరూపీభవేత్సోనావృద్ధోపితరుణాయతే । రసశ్రీమన్మథాభ్రోఽయంమహేశేనప్రకాశితం ॥ అస్యభక్షణమాత్రేణకాష్ఠంజీర్యతితత్క్షణం । నాశయేద్ధ్వజభంగాదీన్రోగాన్స్త్రీకృతానపి॥

తా॥ శుద్ధిజేసినరసము ౧ పలము, శుద్ధిజేసినగంధకము ౧ పలము, శుద్ధాభ్రకము ౪ పలము, పచ్చకర్పూరము ౧ తులము, వంగభస్మము ౪ తులము, శుద్ధతామ్రభస్మము ౪ తులము, లోహభస్మము ౧ తులము, దేవదారుచెక్క - జీలకఱ్ఱ - నేలగుమ్ముడుగడ్డ - పిల్లిపీచర - గొలిమిడివిత్తులు - ముత్తవపులగము - దూలగొండివిత్తులు-అతివస - జాజికాయ - జాపత్రి - లవంగము - బంగివిత్తులు - తెల్లసర్జరసము - ఓమము వీటిచూర్ణములు ప్రత్యేకముగ పావుతులముచొప్పున గ్రహించి, చక్కగమర్దించి, పైరసాదిభస్మములతోచేర్చి రెండుగురిగింజలప్రమాణముచొప్పున భుజించి సుఖోష్ణముగనుండు ఆవుపాలను అనుపానముగత్రాగిన, వీర్యవృద్ధికలుగుటయేగాక, లింగశైథిల్యము శుక్రక్షయము బలహీనము యికకలుగదు. వృద్ధుడు సహితము మన్మథునివంటి సౌందర్యము - యవ్వనము యికకలవాడగును-ఇదిమహేశ్వరునిచే జెప్పబడిన మన్మథాభ్రరసము - దీనిసేవనచే కఠినపదార్థముల భక్షించినను తత్క్షణము జీర్ణమగును. మరియు స్త్రీసంగమము వలన జనించిన ధ్వజభంగాదిరోగములన్నియు నిశ్శేషముగహరించును.

## పంచబాణ రసము.

శ్లో॥ సూతాభ్రలోహనాగవంగశంఖకపర్దికాశ్చైవసమంవిధాయ । సూతార్ధభాగంకనకస్యదద్యాద్వారత్రయంక్షీరవిభావమేత్తత్। పోస్తైస్తథాభావితమేకవింశద్వారంతథాయష్టిసువర్ణకానాం । లవంగ



కాకల్లకవిశ్వజాతీఫలత్రికంకోలకచందనానాం । ఏషాంద్రవైర్భావయసప్తవారంపృథక్పృథక్కంమృగనాభికాయాః। రసోఽయముక్తోపరమేశ్వరేణశ్రీపంచబాణోరతిశక్తిదోన్నృణాం । ఏతస్మాదధికంచనాస్తిభువనేవీర్యాధికంధీప్రదం । ఆయుఃకాంతికరంహితంవసుమతాంన్నాణాముదారాత్మనాం । ఆజ్ఞాసిద్ధమిదంరసాయనవరంబల్యంవయఃస్థాపనం। మేహప్లీహజలోదరాశ్మరిరుజాపస్మారవిధ్వంసనం॥

తా॥ చంద్రోదయము, అభ్రకభస్మము, లోహభస్మము, సీసభస్మము, వంగభస్మము. శంఖభస్మము, గవ్వలభస్మము, వీటిని సమభాగములుగ గ్రహించి చంద్రోదయమునకు సగముభాగము ఉమ్మెత్తవిత్తులచూర్ణము వీటినన్నిటిని ఖల్వమునందునిచి ఆవుపాలతో మూడుమార్లును, పోస్తుకాయలరసముతో (౨౧) మార్లును యష్టిమధుకము, ఉమ్మెత్తవిత్తులు, లవంగములు, అక్కలకఱ్ఱ, శొంఠి, జాజికాయ, జాపత్రి, త్రికంకోలములు, చందనము వీట్లరసముతోనైనను లేకకషాయముతోనైనను వెవ్వేరుగ యేడేసిమార్లును, కస్తూరికలిపిన ఉదకముతో నొకమారును, భావనజేయవలయును. పరమేశ్వరుడు మనుష్యులకురతిశక్తివిశేషముగ కలిగించుటయందలి దయచే యీపంచబాణరసమును జెప్పియున్నాడు. మఱియు ఆయుస్సు, కాంతి, బుద్ధి వీటినికలుగజేసి అధిక వీర్యవృద్ధిని కలుగజేయుటయందు యింతకన్నసెక్కువయైన యౌషధము మఱియొకటిలేదు. ఇది ధనవంతులైన పుణ్యాత్ములయొక్క ఆజ్ఞను నెరవేర్చుటయందు సమర్థమైనది. ఈరసాయనము వళ్ళులనుబోగొట్టి వయస్సునునిలిపి మేహము, ప్లీహము, జలోదరము, అశ్మరి, అపస్మారము వీటిని బోగొట్టును.

## చంద్రోదయ రసము.

శ్లో॥ పలంమృదుస్వర్ణదళం రసేంద్రాత్పలాష్టకంషోడశగంధకస్య। శోణైస్సుకార్పాసభవైఃప్రసూనైస్సర్వంవిమర్ద్యాథకుమారికాద్భిః ॥ తత్కాచకుంభేనిహితంసుగాఢేమృత్కర్పటాభ్యాందివసత్రయంచ । పచేత్క్రమాగ్నౌసితతాఖ్యయంత్రేతతోరసఃపల్లవరాగరమ్యః ॥ నిగృహ్యచైత

స్యాపలంపలానిచత్వారికర్పూరరజ స్తథైవ। జాతీపలంశోషణమింద్రపుష్పంకస్తూరికాయాఇహశాణమేకం ॥ చంద్రోదయోఽయంకథితోఽస్యమాషోభుక్తోఽహివల్లీదళమధ్యవర్తీ । మదోన్మదానాంప్రమదాశతానాంగర్వాధికత్వంశ్లథయత్యకాండే ॥ ఘృతంఘనీభూతమతీవదుగ్ధంపృదూనిమాంసానిసమండకాని । మాషాన్నపిష్టానిభవంతిపథ్యాన్యానందదాయాన్యపరాణిచాత్ర ॥ వలీపలితనాశనస్తనుభృతాంవయస్తంభనఃసమస్తగదఖండనఃప్రచురరోగపంచాననః । గృహేపిగృహభూపతిర్భవతియస్యచంద్రోదయస్సపంచశరదర్పితోమృగదృశాంభవేద్వల్లభః॥

తా॥ మేలైన అపరంజిరేకులు ౧ పలము, శుద్ధరసము ౮ పలములు, శుద్ధగంధకము ౧౬ పలములు, వీటిని ఖల్వములోవైచి అందు ఎఱ్ఱప్రత్తిపుష్పాలనుచేర్చి, కలుబందరసముతోబాగుగనూరి, దానిని దృఢముగనుండుగాజుకుప్పెలోనునిచి, చీలయిచ్చి, వాలుకాయంత్రమున మూడుదినములు క్రమముగ మృదు మధ్యతీక్ష్ణాగ్నులచే పాకముజేయవలయును. పిదపచిగుళ్లువలె నెఱ్ఱగనుండు నారసములో ౧ పలముగ్రహించి అందు పచ్చకర్పూరము ౪ పలములు, జాజికాయ-మిరియాలు-లవంగములు-కస్తూరి-వీటిని ప్రత్యేకముగ తులముచూర్ణముజేర్చి మిశ్రమము జేయవలయును. ఇది చంద్రోదయ రసమనబడును, దీనిని ౧ మాషప్రమాణము తమలపాకులోనునిచి దానితోభక్షించిన అద్భుతమైన ధాతుపుష్టికలుగును. దీనిసేవించునపుడు చక్కగపేరి గట్టిగనుండు నెయ్యి, పాలు, మాంసములు, పెరుగుమీది మీగడ, మినుపప్పుతో చేయబడిన భక్ష్యములు, పుష్టికరమైన అన్నము, పిష్టము, శరీరపుష్టిని గలుగజేయునట్టి యితరపదార్థములు, వీటిని పథ్యములుగభుజించవలెను ఇటుల దీనిని సేవించిన మనుజులకు తలవెండ్రుకలు నరయకుండును. మంచియౌవ్వనముకలుగును - దేహజనితరోగములన్నియు నశించును. ఈ చంద్రోదయమునుండు గృహములో వసించుమనుజులకు విశేష విలాసము కలుగును.



## పుష్పధన్వ రసము.

శ్లో। కనకహరజకాంతంతాప్యకంవృద్ధిభావ్యం ద్విజకువలయయష్టీశాల్మలీనాగవల్ల్యాః। ఘృతమధుపయఃఖండంపుష్పధన్వాద్వివల్లోరమయతిబహుకాలంతాదీర్ఘమాయుర్బలీస్యాత్॥

తా॥ శుద్ధిజేసిన ఉమ్మెత్తవిత్తులు, శుద్ధిజేసినపాదరసము, స్వర్ణమాక్షికభస్మము వీటిని క్రమముగ ౧-౨-౩-భాగములవంతునజేర్చి, తెల్లతామరపుష్పములు - యష్టిమధుకము - బూరుగబంక- తమలపాకులరసము నెయ్యి - తేనె - పాలు - ఖండశర్కర వీటితోభావనజేసి సేవించవలయును. ఈపుష్పధన్వరససేవనచే మిగులవీర్యవృద్ధిగలిగి అధిక ఆయువు బలము యివి కలవాడగును.

## మకరధ్వజ రసము.

శ్లో॥ స్వర్ణాదష్టగుణంసూతంమర్దయేత్త్రికగంధకం । గక్తకార్పాసకుసుమైఃకుమార్యాద్భిర్విమర్దయేత్ ॥ తుషరంకాచఘటీంరుద్ధ్వావాలుకాయంత్రగంహటాత్। భస్మకుర్యాద్రసేంద్రస్యనవారుణకిరణోపమం॥ భాగోఽస్యభాగాశ్చత్వారఃకర్పూరస్యసుశోభనాః । లవంగంమరిచంజాతీఫలంకర్పూరమాత్రయా॥ మేలయేన్మృగనాభించషణ్మాషప్రమితంబుధః। శ్లక్ష్ణపిష్టోరసోనామజాయతేమకరధ్వజః॥ వల్లంవల్లద్వయంవాథతాంబూలీదళసంయుతం । భక్షయేన్మధురంస్నిగ్ధంవృదుమాంసమవాతలం ॥ శృతశీతంసితాయుక్తందుగ్ధంగోభవమాజ్యకం । మధ్వాద్యంమిష్టమపరంమద్యానివివిధానిచ ॥ దదాత్యగ్నిబలంపుంసాంవలీపలితనాశనః । మేధాయుఃకామజననఃకామోద్దీపనకృన్మహాన్ ॥ అభ్యాసాత్సాధకఃస్త్రీణాంశతంజయతినిత్యశః । రతికాలేరతాంతేచపునస్సేవ్యోరసోత్తమః ॥ వర్షవారిస్థావరంచజంగమంకృత్రిమంవిషం । నవికారాయభవతివత్సరాత్సాధకస్యనుః ॥ మృత్యుంజయోయథాభ్యాసాన్మృత్యుంజయతిదేహినః। తథాయంసాధకేంద్రస్యజరామరణనాశనః॥

తా॥ స్వర్ణరేకులు ౧ భాగము, దీనికి ౮ భాగములు శుద్ధిజేసినరసము, రసమునకు మూడింతలు శుద్ధిజేసినగంధకము, వీటినిఖల్వములో

వైచి, ఎఱ్ఱప్రత్తిపూలనుజేర్చి కలుబందరసముచేత గట్టిపడువరకు చక్కగమర్దించి, గాజుకుప్పెలోనునిచి, చీలమన్నుయిచ్చి, యెండించి, పిదప దానిని వాలుకాయంత్రములోనునిచి, తీక్ష్ణాగ్నిచే భస్మముచేయవలను. పిదప బాలసూర్యునివలె ఎఱ్ఱగనుండు నీరసములో ౧ భాగము, శుద్ధమైన పచ్చకర్పూరము ౪ భాగములు, లవంగము - మిరియాలు - జాజికాయ - యివిప్రత్యేకముగ కర్పూరమునకు సమము, కస్తూరి ౬ మాషములప్రమాణము, యిటులపైవాటినన్నిటిని నేకముగజేర్చి చక్కగమర్దించవలను. ఇది మకరధ్వజరసమనబడును - దీనిని ౧ లేక ౨ - గురిగింజలయెత్తును తమలపాకులోనునిచి భక్షించి మధురముగను - స్నిగ్ధముగను - మృదువుగను - వాతమునుగలుగజేయు నదిగనుండు మాంసమునున్ను, కాచి చల్లార్చి శర్కరచేర్చబడిన ఆవుపాలనున్ను, ఆవునెయ్యినిన్ని, మధురముగనుండు నానావిధమద్యములనున్ను, మధురాహారములనున్ను సేవించిన, పురుషులకు విశేషజాఠరాగ్ని దీపనము, బుద్ధి, ఆయుర్వృద్ధి, ధాతుపుష్టి, విశేష కామోద్దీపనము, యివి కలుగుటయేగాక తలవెండ్రుకలు నరయుట, నానావిధరోగములు యివి హరించును. దీనిని క్రమక్రమముగ ప్రతిదినముసేవించి అభ్యాసముచేయువారికి అపరిమిత వీర్యపుష్టిగలుగును. దీనిని సురతకాలమునందును - సురతాంతమునందును సేవింపవలయును. వొకసంవత్సరము దీనిని సేవించిన, స్థావరజంగమ కృత్రిమాది విషములనన్నిటిని బోగొట్టును "ప్రతిదినము మృత్యుంజయుడగు పరమేశ్వరుని సేవించుటవలన మనుజులకు మృత్యువుతొలగుభంగి" ఈరససేవనవలన జరామరణాద్యుపద్రవములు - నిస్సంశయముగ హరించును.

## లఘుపుష్పధన్వ రసము.

శ్లో॥ హరజభుజగలోహాన్యభ్రకంచత్రిభాగం । కనకవిజయయష్టీశాల్మలీనాగవల్ల్యః । సితమధుఘృతదుగ్ధైస్సేవితోవీర్యవృద్ధ్యై । రమయతి బహుకాంతాపుష్పధన్వారసఃస్యాత్॥



తా॥ శుద్ధిజేసినరసము (౧) భాగము, సీసభస్మము (౧) భాగము లోహభస్మము (౧) భాగము, అభ్రకభస్మము (౩) భాగములు వీటి నన్నిటిని ఖల్వములోనునిచి ఉమ్మెత్తవిత్తులు, గంజాయి, యష్టిమధుకము బూరుగ, తమలపాకులు వీటితోభావనజేసి అందు తేనె, ఖండశర్కర పాలు, నెయ్యి, వీటినిచేర్చి సేవించిన మిగుల వీర్యవృద్ధిగలుగును.

## హరశశాంక రసము.

శ్లో॥ శాల్మల్యాస్త్వచమాదాయసూక్ష్మఖండానికారయేత్ । ఛాయాయాంశోష్యతస్యాస్తుసూక్ష్మంకృత్వారజస్తతః ॥ తత్సమంగంధకం శుద్ధంశాల్మల్యాస్త్వగ్రసేనచ । సప్తధాభావయేత్సర్వంతతోమాషద్విమాషకం ॥ యథాబలంత్రిమాషంవాశాణైకంవావిచక్షణః । మధుసర్పిర్యుతంలీఢ్వానిశిక్షీరంగవాంపిబేత్ ॥ మకరధ్వజరూపోఽస్మాత్స్త్రీశతానందవర్ధనః । శతాయుశ్చభవేద్దేవివలీపలితవర్జితః ॥ తేజస్వీబలసంపన్నోవేగేనతురగోపమః। సతతంభక్షయేద్యస్తుతస్యమృత్యుర్నజాయతే॥ నామ్నాహరశశాంకోయంయోగోయోగేశ్వరిప్రియే । నచాస్తిసదృశోఽనేనయోగోఽన్యోభువనత్రయే॥

తా॥ పెద్దబూరుగచెట్టుయొక్క బెరడును గ్రహించి సన్ననితునకలుజేసి నీడనెండించి చూర్ణించి, అందుకుసమము శుద్ధగంధకచూర్ణముచేర్చి దానిని పెద్దబూరుగపట్టరసములో యేడుపర్యాయములు భావనజేయవలయును. ఇది హరశశాంకమను పేరంబరంగు. దీనిని జాఠరాగ్నిబలానుసారము ననుసరించి ౧-౨-౩ మాషప్రమాణములుగాని, శాణప్రమాణముగాని, తేనె - నెయ్యి వీటితోకలిపి రాత్రియందుసేవించి ఆవుపాలను అనుపానముగత్రాగిన, పురుషునికి మన్మథునివంటిసౌందర్యము, ధాతుపుష్టి, ఉత్సాహము, శరీరబలము, తురగమువంటివేగము యివికలుగుటయేగాక, శరీరమునందలి ముడతలు, తలవెండ్రుకలు నరయుట యివిహరించును. దీనినెల్లప్పుడు సేవించునట్టి పురుషునకి ముసలితనము, అకాలమరణము యివికలుగకయుండును. ఈయోగమునకు సమమైనది యీమూడులోకములయందు యెద్దియును లేదు.

## మదనకామదేవ రసము.

శ్లో॥ తారంవజ్రంసువర్ణంచతామ్రంసూతకగంధకమ్ । లోహంక్ర సువిశుద్ధానికుర్యాదేతానిమాత్రయా । విమర్ద్యకన్యకాద్రావైర్న్యసే త్కాచమయేఘటే । విముద్ర్యపిఠరీమధ్యేధారయేత్సైంధవావృతే। పిఠ రీంముద్రయేత్సమ్యక్తతశ్చుల్యాంనివేశయేత్ । వహ్నింశనైశ్శనైఃకుర్యా ద్దినైకంతతఉద్ధరేత్। స్వాంగశీతంచసంచూర్ణ్యభావయేదర్కదుగ్ధకైః। అశ్వగంధాచకాకోలీవానరీముసలీక్షురా । త్రిత్రివేలంరసైరేషాంశతా వర్యాశ్చభావయేత్ । పద్మకందకసేరూణాంరసైఃకాశస్యభావయేత్। కస్తూరీవ్యోషకర్పూరకంకోలైలాలవంగకమ్। పూర్వచూర్ణాదష్టమాం శమేతచ్చూర్ణంవిమిశ్రయేత్ । సర్వైస్సమాంశర్కరాంచదత్వాశాణో న్మితంపిబేత్ । గోదుగ్ధద్విపలేనైవమధురాహారసేవకః । అస్యప్రభా వాత్సౌందర్యంలభతేనాత్రసంశయః । తరుణీరమయేద్బహ్వీశ్శుక్రహా నిర్నజాయతే।

తా॥ రజితభస్మము (౧) భాగము - వజ్రభస్మము (౨) భాగము లు - స్వర్ణభస్మము (౩) భాగములు- తామ్రభస్మము (౪) భాగములు- శుద్ధిజేసిన పాదరసము (౫) భాగములు - శుద్ధిచేసినగంధకము (౬) భాగములు - లోహభస్మము (౭) భాగములు వీటినన్నిటిని ఖల్వమునం దునిచి కలుబందరసముచే మర్దించి - కాచకుప్పెయందునిచి దానినోటికి బట్టచేచీలయిచ్చి బాగుగనెండించి- పిదప నొకకుండనుగ్రహించి దాని గొంతువరకు సైంధవలవణముచేత నిండించి యందాకాచకుప్పెనునిచి యాకుండకుపైన మరియొక చిన్నకుండనుబోర్లించి చీలమన్నుజేసి పొయి మీదనునిచి నొకదినమంతయు కమలాగ్నిచేమంటవేసి నది చల్లారినపిదప యందలి యౌషధమునుగ్రంహించి జిల్లేడుపాలు, పెన్నేరుగడ్డ - కా కోళి (దీని అభావంబున పెన్నేరుగడ్డ) దురదగొండివిత్తులు - నేలతాటి గడ్డలు - పెద్దపల్లేరు - చల్లపిల్లిగడ్డలు - తామరదుంప - తుంగముస్తెలు- రెల్లు - వీటిరసములలో నొక్కొకదానిచే ముమ్మార్లుమర్దించి భా వనజేసి నీరసాయనమున కెనిమిదవభాగము కస్తూరి- శొంఠి_ మిరియా లు - పిప్పళ్లు - పచ్చకర్పూరము - కంకోలములు- ఏలకులు - లవంగములు



వీటినిచూర్ణముజేసి పైభావనజేసిన దానియందుకలిపి యందొకకర్ష ప్ర మాణమునుగ్రహించి అందు కర్ష ప్రమాణము శర్కర- రెండుపలముల ఆవుపాలుజేర్చి పుచ్చుకొనిన శరీరకాంతి - బలము - తేజస్సు యినిగలు గుటయగాక, శుక్రధాతుక్షయముగలుగకయుండు. ఈరసాయనమును సేవించునపుడు పులుసునువర్జించిమధురాహారములను భుజించుట పథ్య కరము.

## కామధేను రసము.

శ్లో॥ గంధకామలకాచూర్ణ్యసప్తధాతద్విభావయేత్ । పృథగ్ధా త్రీరసేనాపిశాల్మలీస్వరసేనచ ॥ సితామధుయుతంలీఢ్వానిత్యంచానుపి బన్పయః । అనేనాశీతివర్షోఽపిస్త్రీణామేవశతంకిల ॥ రామయేత్కా మధేన్వాఖ్యోయోగోయంసుప్రకాశితః । పూర్వవచ్చాపిసంత్యస్యగుణా హరశశాంకవత్॥

తా॥ శుద్ధిజేసినగంధకము - ఉసిరికవరుగు - వీటినిసమభాగములుగ గ్రహించి చక్కగచూర్ణించి, యాచూర్ణమును ఉసిరికపండ్లరసములో ను- బూరుగపట్టరసములోను వేర్వేరుగా యేడుపర్యాయములు భావన జేసి, తెల్లచక్కెర - తేనె వీటిలోకలిపి, ప్రతిదినము శరీరాగ్నిబలాను గుణముగసేవించి ఆవుపాలను అనుపానముగత్రాగిన, వృద్ధునికిసహి తము వీర్యపుష్టిగలుగుటయేగాక, పూర్వముహరశశాంకమునకు జెప్పి యుండుగుణములు సగాగలుగును. ఇదికామధేనురసమని జెప్పంబడును.

## మదనసుందర రసము.

శ్లో॥ గంధకేనరసఃపిష్టఃకల్హారరసమర్దితః। విపక్వోవాలుకాయంత్రే వృష్యోమదనసుందరః॥

తా॥ శుద్ధిజేసినగంధకము - పాదరసము వీటిని వొకటిగానూరి పిమ్మట దానిని ఎఱ్ఱకలువ పూలరసముచేతమర్దించి వాలుకాయంత్రము నందు పచనముజేసిన నది మదనసుందర రసమనంబడు. దీనిని సేవిం చిన విశేషముగ వీర్యవృద్ధిగలుగును.

## పూర్ణచంద్ర రసము.

శ్లో॥ కామదేవఇహాసోచ్చటారసోర క్తపుష్పమునీసారభావితః। పూర్ణచంద్రఇతిఃఖ్యతోరసః ప్రాణినాంచరమధాతుపూరకః ॥ రహస్యం కుసుమాస్త్రస్యశృంగారస్యాధిదైవతం। కార్మ్మణంసుదృశామూ చేరసత్రయమిదంహరః॥

తా॥ పైజెప్పబడిన కామదేవరసమును, ఊడుగురసము- ఎఱ్ఱఅగసి రసము వీటియందు భావనజేసినయెడల పూర్ణచంద్రరసము సిద్ధమగును. ఇది కామదేవరసమునకు రహస్యప్రయోగము. (అనగా శృంగార రసమునకు అధిదేవతయైయున్నది) కామదేవరసము - మదనసుందర రసము- పూర్ణచంద్రరసము యీమూటిని, పురుషులకు ధాతుపుష్టిని గలుగజేయుటకై, ఈశ్వరునిచేత చెప్పబడెను.

## గంధామృత రసము.

శ్లో॥ సూతభస్మద్విధాగంధంకన్యకాద్భిర్ద్విమర్దయేత్। రుద్ధ్వాలఘుపుటేపశ్చాదుద్ధృత్యమధుసర్పిషా ॥ మాషంఖాదేజ్జరామృత్యూహంతి గంధామృతోరసః। సమూలంభృంగరాజస్యచూర్ణంఛాయావిశోషితం॥ తత్సమంత్రిఫలాచూర్ణంసర్వతుల్యాసితాభవేత్। పలైకంభక్షయేచ్చాను సేవకస్య జరాపహం॥

తా॥ రసభస్మము ౧ భాగము, శుద్ధిజేసినగంధకము ౨ భాగములు, వీటిని వొకటిగజేర్చి కలబందరసముతో చక్కగమర్దించి, శరావమునందునిచి చీలయిచ్చి లఘుపుటంబిడిన నది గంధామృత రసమనబడును. గుంటగలగరచెట్టును సమూలముగగ్రహించి, నీడనెండించి చూర్ణించి, ఆచూర్ణమునకు సమము త్రిఫలచూర్ణము, యీరెంటికిసమము తెల్లశర్కర, యిటుల పైవాటినన్నిటిని నేకముగజేర్చి వుంచుకొని పైగంధామృతరసమును ౧ మాషప్రమాణము తేనె - నెయ్యి వీటిలో కలిపిసేవించి, పిదప యీగుంటగలగరాదిచూర్ణము ౪ పలమును భక్షించిన, మనుజునికి జరామరణములు, జ్వరాదిరోగములు, యివి కలుగకనేయుండును.



## పూర్ణేందు రసము.

శ్లో॥ శాల్మల్యాత్థైర్ద్రవైర్మర్ద్యపత్రైకంశుద్ధసూతకం । యామద్వయంపచేదాజ్యేవస్త్రేర్బధ్వాథమర్దయేత్ ॥ దినైకంశాల్మలీద్రావైర్మర్దయిత్వావటీంకృతాం। వేష్టయేన్నాగవల్యాచనిక్షిపేతాంచభాజనే ॥ భాజనంశాల్మలీద్రావైఃపూర్ణంయామద్వయంపచేత్ । వాలుకాయంత్రమధ్యేతుద్రవేజీర్ణేసముద్ధరేత్ । ద్విగుంజంభక్షయేత్ప్రాతర్నాగవల్లీదళాంతరే । ముసలీంసమ్మితాంక్షీరైఃపలైకంపాచయేదను ॥ రసఃపూర్ణేందునామాయంసమ్యక్వీర్యకరోభవేత్ । కామినీనాంసహస్రైకంనరఃకామయతేధృవమ్॥

తా॥ బూరుగవేళ్లరసముతో ౧౫ దినములు మర్దనజేసిన శుద్ధపాదరసమును గుడ్డలోమూటగట్టి ఆవునేతిలో రెండుఝాములువండి పిమ్మట ఆగుడ్డనుతీసివేసి మరల పైరసముతోనే వొకదినము మర్దించి వటుకములుగావించి, ఆవటుకములకు తమలపాకులుజుట్టి వాటిని కాచకుప్పెయందునిచి దానిని పైపట్టరసముచేతనే నిండించి వాలుకాయంత్రమధ్యమునందునిచి రసము యిగురువరకు రెండుయామములుకాచిన సిద్ధమగును. ఇది పూర్ణేందురసమనంబడు. దీనిని ప్రతిదినము ప్రాతఃకాలమునందు రెండుగుంజములయెత్తు తమలపాకులోచుట్టి పుచ్చుకొనవలయును. పిదప పాలలోశుద్ధిజేసిన నేలతాటిచూర్ణము వొకపలము, రెండుపలములు చక్కెర వీటిని మిశ్రితముజేసివుంచుకొని ఔషధమును సేవించునపుడెల్ల (1 తులము) పాలలోవైచి కాచిపుచ్చుకొనవలయును. ఇటులజేసిన మిగుల వీర్యవృద్ధిగలుగును.

## మదనోదయ రసము.

శ్లో॥ శుద్ధంసూతంసమంగంధంరక్తోత్పలదళద్రవైః।యామంమర్ద్యం పునర్గంధంపూర్వాదర్ధంవినిక్షిపేత్ । తద్రవైర్మర్దయేద్దివసంపునర్గంధం చమర్దయేత్ । పూర్వద్రావైర్దినైకంతుకాచకుప్యాంనిరుధ్యచ । దినైకంవాలుకాయంత్రేపక్వముద్ధృత్యభక్షయేత్। పంచగుంజాసితాసార్ధం

రసోఽయంమదనోదయః ॥ సమూలంవానరీబీజంముసలీశర్కరాసమం।
గవాంక్షీరేణతత్పేయంపలార్ధమనుపానకం॥

తా॥ శుద్ధపాదరసము, శుద్ధగంధకము యీరెంటిని సమముగ కజ్జలిజేసి పిమ్మట ఎఱ్ఱకలువపూల రసముచేత నొకయామము మర్దించి మరల పైగంధకమునకు అర్ధభాగము గంధకమును పైకజ్జలితోఁ జేర్చి ఎఱ్ఱకలువపూలరసముతో నొకదినము మరలమర్దించి, మూడవసారి మరల రసమునకు అర్ధభాగము గంధకముచేర్చి, పైరసముచేతనే నొకదినముమర్దించి కాచెకుప్పెయందునిచి ౮ గుడ్డలతో ౮ మార్లు చీల యిచ్చి పిమ్మట వాలుకాయంత్రమునందు నొకదినము పచనజేసి చల్లారినపిమ్మట దించిన సిద్ధమగును. ఇది మదనోదయరసమనంబడు. దీనిని ౫ గురిగింజలయెత్తు ఖండశర్కరతోఁ జేర్చి సేవించినపిదప, దురదగొండి సమూలము, నేలతాటిగడ్డ వీటిచూర్ణములను మిళితముజేసి వుంచుకొని ౨ తులములుచొప్పున పాలలోవైచికాచి పుచ్చుకొనవలయును.

## సిద్ధశాల్మలీకల్పము.

శ్లో॥ భూకూష్మాండంతాలమూలీధాత్రీచైవపునర్నవా।సమభాగం పృథక్సర్వంభాగార్ధంశుద్ధగంధకం ॥ గంధార్ధంపారదంశుద్ధంకజ్జలీకృత్యమేలయేత్ । శ్వేతశాల్మలితోయేనసప్తధాభావయేత్తతః ॥ మాహిషేణచదుగ్ధేనతచ్చూర్ణంభావయేత్పునః। శుష్కంతచ్చూర్ణయేద్యత్నాచ్ఛాణైకంమధుసర్పిషా ॥ లీఢ్వాచానుపిబేద్దుగ్ధంశృణుచాస్యగుణాన్ప్రియే। సుసిద్ధశాల్మలీకల్పోకల్పానాముత్తమస్త్వయం ॥ అనేనాశీతివర్షోఽపిహృష్యతేసురతేనరః। ఊర్ధ్వలింగస్సదాతిష్ఠేత్కామదేవఇవాపరః ॥ స్త్రీణాంశతమనాయాసంభూయోభూయోనతృప్యతి..। జ్వరాదిరోగనిర్ముక్తస్సంసారసుఖభాగ్భవేత్॥

తా॥ నేలగుమ్ముడుగడ్డ - నల్లనేలతాటిగడ్డ - ఉసిరికవరుగు - తెల్లగలిజేరు - వీటినిప్రత్యేకము సమభాగములుగ గ్రహించి, అందు పైవాటి కన్నిటికి సగము శుద్ధిజేసిన గంధకము, గంధకమునకు సగము శుద్ధిజేసి నరసము యిటుల వీటినన్నిటిని చేర్చి చక్కగనూరి కజ్జలిజేసి, దానిని



తెల్లబూరుగపట్టరసములో యేడుపర్యాయములు భావనజేసి, నీడనెండించి, పిదప యెనుపపాలలో యేడుపర్యాయములు భావనజేసి, చక్కగ నీడనెండించిచూర్ణించి ఆచూర్ణమును ౧ కర్షప్రమాణము తేనె ఆవునెయ్యి వీటిలో కలిపిసేవించి ఆవుపాలను అనుపానముగ త్రాగిన వృద్ధునికి సహితము శరీరపటుత్వము, సురతమునందు శక్తి, విశేషధాతుపుష్టి యివిగలుగుటయేగాక జ్వరాదిరోగములు గలుగకుండుట, చిరకాలజీవితము, యివికలుగును. ఇది సిద్ధశాల్మలికల్పమనబడును.

## కామవర్ధనచూర్ణము.

శ్లో॥ జాతీపుష్పంజాతీఫలంచందనంకుంకుమంకణా । అకారకరభం విశ్వంలవంగంచసమాంశకం ॥ సర్వార్ధంనాగఫేనంచసర్వంసంచూర్ణ్యవిమిశ్రయేత్ । గుంజైకంమధునాభుక్త్వాగుంజార్ధంవాయథాబలం॥ నిశాయాంకామకోఽనేనవీర్యస్తంభంలభేత్ఖలు। కాంతాకాంతోభవేచ్చాపిచూర్ణోఽయంకామవర్ధనః॥

తా॥ జాపత్రి - జాజికాయ - తెల్లచందనము - కుంకుమపువ్వు - పిప్పళ్లు - అక్కలకర్ర - శొంఠి - లవంగములు - యివిప్రత్యేకము సమభాగములు, పైవాటినన్నిటిలో సగము నల్లమందు, వీటినన్నిటిని యేకముగచేర్చి చూర్ణించి, యీచూర్ణమును శరీరబలానుగుణముగ ౧ లేక ౪ గురిగింజయెత్తు తేనెలోకలిపి రాత్రులయందు సేవించిన పురుషుడు స్తంభవీర్యముగలవాడగును. ఇది కామవర్ధనచూర్ణమనబడును.

## ధాతుస్తంభకరీవటీ.

శ్లో॥ కుంకుమంనాగఫేనంచపృథక్కర్షంమనోహరే । జాతీఫలంచ మరిచంజాతీపత్రీవరాంగనే ॥ పృథగ్ద్వికర్షంపంచాశంలవంగంగజగామిని । మృగనాభిశ్చకోలైకస్సర్వంసంచూర్ణ్యసూక్ష్మతః ॥ మధునావటికాకార్యావల్లైకప్రమితాసతః।వీర్యస్తంభకరీహ్యేనాభజన్స్వీర్యంనముంచతి

తా॥ ఓ గజగామినీ! కుంకుమపువ్వు - నల్లమందు - ఇవి ప్రత్యేకము ౧ కర్షము, జాజికాయ - మిరియాలు - జాపత్రి - యివి ప్రత్యేకము ౨ కర్షములు, లవంగము ౪ కర్షములు, కస్తూరి ౧ కర్షము, యిటుల వీటినన్నిటిని వొకటిగచేర్చి చక్కగ సన్ననిచూర్ణముచేసి, తేనెపోసి మర్దించి, వల్లప్రమాణముగల వటికలుచేసి దానిని శరీరబలానుగుణముగ సేవించిన వీర్యము స్తంభమగును.

## ధృడీకరణము.

శ్లో॥ సువస్త్రంరవిదుగ్ధాక్తంశోషయిత్వాతుకారయేత్ । ఘృతాక్తాంవర్తికాంతస్యసందంశేనప్రయత్నతః ॥ ధృత్వాప్రజ్వాలయేతుర్యాదధోవక్త్రాంపతేత్తతః । యద్ఘృతంతద్గృహీత్వాచకాంస్యపాత్రేసుశోభనే ॥ తద్ఘృతంమర్దయేచ్ఛిశ్నేమణివర్జంతతోనరః । నాగవల్లిదళంవేష్ట్యవైరండస్యదళంతథా ॥ బంధయేద్వస్త్రసంవిష్టమష్టయామంప్రయత్నతః । హస్తకర్మభవంషాంఢ్యంజిత్వాపుంస్త్వమవాప్నుయాత్॥

తా॥ మురికిలేని తెల్లవస్త్రపేలికను జిల్లేడుపాలలో చక్కగతడిపి యెండించి దానిని వత్తిగాజేసి, ఆవునేతిలో చక్కగతడిపి వెలిగించి, ఆవత్తికొననుండి జారెడినేతిని కంచుపాత్రలోనుంచుకొని, దానిని లింగమణిలో తగలకుండా మేహనమునకు పట్టించి, చక్కగరుద్ది, పైన తమలపాకునుగాని - చిట్టాముదపు ఆకునుగానిచుట్టి, దానిపై మంచి వస్త్రపేలికనుచుట్టి, యెనిమిదియామములు జాగరూకతగా వుంచుకొనియుండిన, హస్తప్రయోగముచే కలిగిన షండత్వముతొలగి పుంస్త్వముకలుగును.

శ్రీరస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

# వాజీకరకల్పద్రుమము.

## స్త్రీరోగ నిదాన చికిత్స.

ప్రశ్నము:—అయిపంకజదళలోచన ప్రమదామనమోచనత్వయా కథితాః । వాజీకరాఃప్రయోగాస్తేసర్వేవైబలప్రదాఃపుంసాం ॥ బలవతిపురుషేనారీచేదబలాస్యాత్తదానసురతేస్యాత్ । సౌఖ్యంతతోబ్జలోచనయోషాపుష్ట్యైవదప్రయోగాంస్త్వమ్॥

తా॥ తామరరేకులవంటి నేత్రములుగలవాడును, యువతీజన మనోహరుడునునైన ఓనాథా! పురుషులకు బలకరములైన వాజీకరయోగములు మీచేచక్కగ చెప్పబడెను. పురుషులు, మిక్కిలి బలవంతులుగానుండగా యువతీజనులు దుర్బలులుగానున్నచో సౌఖ్యముకలుగనేరదు; కావున వనితలకు పుష్టికరములైన యోగములనుజెప్పుము అని కాంత ప్రశ్నజేసెను.

ఉత్తరము:—సరసీరుహాక్షిబలవతి శృణుప్రియేత్వంవదామియత్పృష్టం । నారీరోగనిదానంతద్రూపాదీంస్తథాప్రతీకారం॥

తా॥ తామరరేకులవంటి నేత్రములుగలదియు బలవతియునైన ఓప్రియురాలా! నీవడిగినప్రశ్నకు వుత్తరవుచెప్పెద. అదియెద్దియనిన స్త్రీలయొక్కరోగము, వాటినిదానము, వాటిచికిత్సలు వీటినన్నిటిని చెప్పెదవినుము.

## శుద్ధార్తవ లక్షణము.

శ్లో॥ (చరకే) మాసాన్నిఃపిచ్ఛదాహార్తిపంచరాత్రానుబంధిచ । నైవాతిబహునాత్యల్పంయద్వాసోనవిరంజయేత్ ॥ గుంజాఫలసమానంచపద్మాలక్తకసన్నిభమ్ । ఇంద్రగోపకసంకాశమార్తవంశుద్ధమేవతత్॥

తా॥ ఓకాంతా! స్త్రీలకు, మాసమున కొకపర్యాయము గుహ్యద్వారమునుండి యొకవిధమైన రక్తము బైటికివెడలి, అయిదుదినములవరకు స్రవించుచుండును. అది ఆర్తవమనబడును. నిండా స్వల్పముకాకను, నిండా అధికముకాకను, మంట - నొప్పి యివిలేక స్రవించుచుండునదియును, వస్త్రములో తగిలిన యెఱ్ఱగజేయునదియును, (అనగా మరకకాకుండునట్లు జేయునది) గురిగింజలు లేక యెఱ్ఱతామరపువ్వు - లేక - లక్కు - ఇంద్రగోపమను యెఱ్ఱపురుగు వీటిరంగువంటి రంగుగల ఆర్తవము శుద్ధార్తవమని దెలిసికొనవలయును.

ప్రదర లక్షణము.

శ్లో॥ యఃపూర్వముక్తఃప్రదరఃశృణుహేత్వాదభిస్తతమ్ । యాత్యర్థంసేవతేనారీలవణామ్లగురూణిచ ॥ కటూన్యథవిదాహీనిస్నిగ్ధానిపిశితానిచ । గ్రామ్యౌదకానిసేవ్యానికృసరంపాయసందధి ॥ శుక్తమస్తుసురాదీనిభజంత్యాఃకుపితోఽనిలః । రక్తంప్రమాణమత్రిక్రమ్యగర్భాశయగతాశ్శిరాః । రజోవహాస్సమాశ్రిత్యరక్తమాదాయతద్రజః ॥ యస్మాద్వివర్ధయత్యాశురసభావాద్ధిమారుతః । తస్మాదసద్రజఃప్రాహురేతత్తంత్రవిశారదాః । రజఃప్రదీర్యతేయస్మాత్ప్రదరస్తేనసస్మృతః ॥

తా॥ ప్రదరరోగనిదానాదులను జెప్పెదవినుము. ఉప్పు - పులుసు - కారము, యీరసములనున్ను, గురువుగ - అజీర్ణకారిగ - స్నిగ్ధముగనుండు మాంసములనున్ను, గ్రామములో చేరెడి మలినోదకము, చద్దిపొంగలి - చద్దిపాయసము - పులిసినపెరుగు - నత్తగుల్లలు మొదలైన వాటిలోనిపురుగులు - పులిసినమీగడ - పుల్లనికల్లు వీటిని భుజించుచుండు స్త్రీలకు వాతముప్రకోపించి, రక్తమును చెరచి, గర్భాశయములో రజస్సునువహించునట్టి శిరలను ఆశ్రయించి, ఆరజస్సును దుష్టముగజేసి వృద్ధిపరచి, రక్తరూపముగ అధికముగ వెడలింపజేసును. ఇది దుష్టరజస్సని వైద్యవేత్తలు జెప్పుదురు. వాతముచే దుష్టరక్తము, రజస్సును చెరచి బైలువెడలింపజేయుటవలన, ఆరక్తమునకు ప్రదరమని పేరు కలిగెను.



అసృగ్దర సామాన్య లక్షణము.

శ్లో॥ అసృగ్దరంభవేత్సర్వంసాంగమర్దంసవేదనం । సామాన్యతస్సముద్దిష్టంకారణంలింగమేవచ ॥ చతుర్విధంవ్యాసతస్తువాతాద్యైస్సన్నిపాతతః । అతఃపరంప్రవక్ష్యామిహేత్వాకృతిభిషగ్జితైః ॥

తా॥ సర్వాంగములయందునొప్పి యోనియందుశూల - వీనితోటి దుష్టరక్తమువెడలిన నది అసృగ్దరమనిజెప్పబడును. దీనికికారణము-లక్షణము వీటిని సంగ్రహముగజెప్పితిని. ఇకను విస్తారముగనిదాన- లక్షణ- ఔషధములతో జెప్పెదవినుము. ఈ అసృగ్దరము, వాతజము - పిత్తజము - శ్లేష్మజము-సన్నిపాతజము అని నాలుగువిధములుగనున్నయది.

వాతజ అసృగ్దర లక్షణము.

శ్లో॥ రూక్షాదిభిర్మారుతస్తురక్తమాదాయపూర్వవత్ । కుపితఃప్రదరంకుర్యాల్లింగంతస్యావధారయేత్ ॥ ఫేనిలంతనురూక్షంచశ్యావంచారుణమేవచ । కింశుకోదరసంకాశంసరుజంవాథనీరుజం ॥ కటీవంక్షణహృత్పార్శ్వపృష్ఠశ్రోణిషుమారుతః । కరోతివేదనాంతీవ్రామేతద్వాతాత్మకంవిదుః ॥

తా॥ రూక్షాద్యాహారములను మిక్కుటముగభుజించుస్త్రీలకు వాతము ప్రకోపించి, రక్తమునుచెరచి, ఆదుష్టరక్తమును గ్రహించుకొని గర్భాశయగతములైన రజోవహనాడులనుజేరి, ఆరజస్సునుజెరచి రక్తరూపముగవెడలింపజేసును. అట్టిరక్తము నురుగుతోగూడినదిగ - రూక్షగ - కొంచముతెల్లనిదిగ - ఎఱ్ఱనిదిగ - లేక మోదుగపువ్వువంటిరంగు గలదిగ - నొప్పితోగాని - నొప్పిలేకగాని వెడలును. అపుడు ప్రకోపించిన వాతము, నడుము, గజ్జలు, రొమ్ము, ప్రక్కలు, వీపు, పిరుదులు వీట్లయందు దారుణమగు వేదనలను గలుగజేసును. దీనిని వాతజాసృగ్దరమని వైద్యవరులు వచించుచున్నారు.

పైత్తికాసృగ్దర లక్షణము.

శ్లో॥ అమ్లోష్ణలవణక్షారైఃపిత్తంప్రకుపితంయదా । పూర్వవత్ప్రదరంకుర్యాల్లక్షణంతత్కృతంశృణు ॥ సనీలమథవాపీతమత్యుష్ణమసితంతథా । నితాంతరక్తంస్రవతిముహుర్ముహురథార్తిమత్ ॥ విదాహదా

గతృణ్మోహజ్వరభ్రమసమాయుతం । అస్పృగ్దరంపైత్తికంతుశ్లైష్మికంచ ప్రచక్ష్యతే॥

తా॥ పులుసు - ఉష్ణము - ఉప్పు - కారము - ఇవి అధికముగనుండు అన్నాదులను భుజించినస్త్రీలకు, పిత్తము ప్రకోపించి రక్తమునుచెరచి ఆరక్తముతోడ గర్భాశయమునందలి రజస్సును వహించునట్టి శిరలలో ప్రవేశించి, ఆరజస్సునుచెరచి రక్తరూపంబుగవెడలింపజేసును. ఆరక్తము కొంచము, నల్లగను లేక పసుపువర్ణముగను లేక మిక్కిలి నల్లగను, అత్యుష్ణముగను, లేక మిక్కిలిఎర్రగను, శూలతోపలుమారు స్రవింపుచుండును. అపుడు దేహమున విశేషతాపము - దప్పి - మూర్ఛ - జ్వరము - చిత్తభ్రమను యివికలుగును, దీనిని పైత్తికాసృగ్దరమని ఋషులు చెప్పుదురు.

## శ్లైష్మికాసృగ్దర లక్షణము.

శ్లో॥ గుర్వాదిభిర్హేతుభిశ్చపూర్వవత్కుపితఃకఫః । ప్రదరంకురుతే తస్యలక్షణంతత్వతఃశృణు॥ పిచ్ఛిలంపాండువర్ణంచగురుస్నిగ్ధంచశీతలం। స్రవత్యస్రంకఫేనేదృక్తథామర్మరుజాకరం । ఛర్ద్యరోచకహృల్లాసశ్వాసకాససమన్వితం॥

తా॥ గురుత్వములగు పదార్థములను మిక్కుటముగ భుజించుటచే కఫము ప్రకోపించి రక్తమును దుష్టపరచి ముందువలెనే ఆదుష్టరక్తమును వెడలింపజేసును. ఆరక్తము జిగటగను - తెల్లగను- గురువుగను చల్లగను - స్రవించును. అపుడు మర్మములయందు నొప్పి - వాంతి- అరుచి - హృల్లాసమనురోగము - కాసము - శ్వాసము యివికలుగును. ఇది శ్లైష్మికాఽసృగ్దరమనబడును.

## సన్నిపాతజాసృగ్దర లక్షణము.

శ్లో॥ వక్ష్యతేక్షీణదోషాణాంసామాన్యమిహకారణం।యత్తదేవత్రిదోషస్యకారణంప్రదరస్యతు । త్రిలింగసంయుతంవిద్యాన్నైకావస్థమసృగ్దరం। నారీత్వతిపరిక్లిష్టాయదాప్రక్షీణలోహితా । సర్వహేతుసమాచారాదతివృద్ధస్తథాఽనిలః । రక్తమార్గేణసృజతిప్రత్యనీకగుణంకఫం। దుర్గంధంపిచ్ఛిలంపీతంవిదగ్ధంపిత్తతేజసా । వసాంమేదశ్చయావద్ధిసముపాదాయవేగవాన్ । సృజత్యపత్యమార్గేణ సర్పిర్మజ్జావసోపమం॥



తా॥ సన్నిపాతమువలన జనించిన అసృగ్దరరోగమున, పూర్వము వాతజాద్యసృగ్దర రోగములకు జెప్పియుండు లక్షణములన్నియు గలుగుటయేగాక, అనేకావస్థలతోగూడదుష్టరక్తము విశేషముగ స్రవింపుచుండును. అటుల స్రవించుటచే స్త్రీ మిక్కిలి దుర్బలురాలుగను-రక్తక్షయముగలదిగను నగును. అట్టిసమయమున వాతము, మిక్కుటముగ వృద్ధిజెంది దుర్గంధముతో గూడినదిగను - జిగటగను - పసుపువర్ణము గలదిగను- పిత్తోష్ణముచే విదాహాఽవస్థనుజెందినదిగనునుండు కఫమును వెడలింపజేయును. మరియు నావాతము మిక్కిలి వేగముగలదియై, శరీరమునందు మెదడుయెంతవుండునో వాటినంతయునుచెరచి మేదస్సు, నెయ్యి - క్రొవ్వు - వీటివంటిరంగుతో అపత్యమార్గముగ అనగా గుహ్యమార్గముగ బైలువెడలింపజేసును. ఇది సన్నిపాతజాసృగ్దరరోగమని జెప్పబడును.

## అసాధ్య అసృగ్దర రోగలక్షణము.

శ్లో॥ శశ్వత్స్రవత్యథాస్రావంతృష్ణాదాహజ్వరాన్వితాం । క్షీణరక్తాందుర్బలాంచతామసాధ్యాంవివర్జయేత్॥

తా॥ పలుమారు అధికముగ రక్తముస్రవించుట, దప్పి, సర్వాంగతాపము, జ్వరము, రక్తక్షయము, బలహాని, వీనితోగూడియుండునది అసాధ్య అసృగ్దరమని జెప్పబడును. ఇట్టిలక్షములుగల రోగినిచికిత్సయందు వర్జింపవలయును-

## సూతికారోగ లక్షణము.

శ్లో॥ అంగమర్దోజ్వరఃకంపఃపిపాసాగురుగాత్రతా । శోథశ్శూలాతిసారౌచసూతికారోగలక్షణం॥

తా॥ సర్వాంగములయందునొప్పి - జ్వరము - వణుకు - దప్పి-శరీర

మున గురుత్వము - వాపు - శూల - అతిసారము యివి సూతికారోగ మునకు లక్షణములు.

ప్రదర చికిత్సా.

శ్లో॥ మహానింబప్రవాళానిపిష్ట్వానీరేణగాలయేత్ । వస్త్రేణతజ్జలం పీతంరక్తప్రదరనాశనం॥

తా॥ పెద్దవేపచిగుళ్లనునూరి - ఉదకములోకలిపి వడియగట్టి ఆనీళ్లు త్రాగిన రక్తప్రదరరోగము నశించును. మహానింబఅనగా పెద్దవేప చెట్టు దీనికి పెనువేప - పెద్దమాను - పియ్యాప - విషముష్టి - అని నామములుకలవు.

శ్లో॥ అంబునాతండులిబేచ్చూర్ణంసితోపలాశ్వగంధయోః । యాసా కంజవిశాలాక్షీ ప్రదరాత్పరిముచ్యతే॥

తా॥ తామరరేకులవంటి నేత్రములుగల ఓప్రియురాలా ! కలకండ-పెన్నేరుగడ్డ వీటిని సమభాగములుగగ్రహించి చేయబడిన చూర్ణము వాకతులమును వుదకములోకలిపిత్రాగిన స్త్రీలకు ప్రదరరోగములు హరించును.

శ్లో॥ సీసకంయసదంవంగంత్రీణ్యేతానిసమాంశతః । గృహీత్వాఖర్పరేకృత్వావహ్నౌందత్వావిగాలయేత్ ॥ సర్వతుల్యాంశతీచూర్ణంక్షిప్త్వాతత్రాఽల్పమల్పకం । లోహదర్వ్యాప్రఘర్షేతభూతిస్స్యాత్ప్రహరత్రయాత్ ॥ తతోయామాష్టకంవహ్నౌందద్యాత్తీక్ష్ణతరంభిషక్ । స్వాంగశీతంతుతద్భస్మరక్తికైకాంప్రదాపయేత్ ॥ వంశోద్భవైలాకంకోలలోధ్రచూర్ణైర్మధుప్లుతైః । ప్రదరాణిప్రణశ్యంతిసర్వాణ్యేతత్త్రివంగతః॥

తా॥ సీసము - నల్లసీసము - వంగము - వీటిని సమాంశములుగగ్రహించి ఖర్పరలోవైచి పొయిమీదబెట్టి చక్కగకరిగించి అందు పైమూడింటికిసమము కచోరచూర్ణమును కొంచకొంచముగవేయుచు యినుపగరిటెతో కలియబెట్టుచుండిన - ౩ - యామములలో అగ్నిభస్మమగును, పిదప,యెనిమిదియామములవరకు గాఢాగ్నిమీదవుంచవలను.పిదప స్వాంగశీతలమునదించుకొని, ఆభస్మమును గురిగింజయెత్తుగ్రహించి వెదు



రుప్ప - యేలకలు - తక్కోలాలు - లొద్దుగు - వీటిచూర్ణములతోడ తేనెలోకలిపి సేవించిన పైజెప్పబడిన ప్రదరరోగములన్నియు నిశ్శేషముగహరించును. ఇది త్రివంగభస్మమనబడును,

సూతికారోగచికిత్స.

శ్లో॥ క్వాథఃసహచరస్యైవపిప్పలీచూర్ణసంయుతః । దీపనోజ్వరనుద్భావేసూతికాగదగంజనః॥

తా॥ పచ్చపూలుగల ములుగోరింటకషాయములో పిప్పళ్లచూర్ణమునుచేర్చిత్రాగిన సూతికారోగము,జ్వరము యివిహరించి జాఠరాగ్నిదీపనము కలుగును.

శ్లో॥ పీతకురంటక్వథితంరజనీపర్యుషితపీతమపహరతి । సూతీరోగసహస్రంతన్మూలంచర్వితంతద్వత్॥

తా॥ పసువువర్ణముగల ములుగోరింటకషాయమును సాయంత్రమునకాచి రాత్రియంతయు వూరనిచ్చి మరునాటివుదయమున దానిని పానముజేసినను, ఆములుగోరింటవేళ్లను నమిలిభక్షించినను అనేకవిధములైన సూతికారోగములునశించును.

శ్లో॥ ఆజ్యంస్యాత్పలయుగ్మమత్రపయసఃప్రస్థద్వయంఖండతః । పంచాశత్పలమత్రచూర్ణితమథోప్రక్షిప్యతేనాగరం । ప్రస్థార్థంగుడవద్విపాచ్యవిధినాముష్టిత్రయంధాన్యకా। న్మిశ్యాఃపంచపలంపలంకృమిరిపోస్సాజాజిజీరాదపి॥వ్యోషాంభోదదళోరగేంద్రసుమనస్త్వక్త్వగ్వివిడీనాంపలం। పక్వంనాగరఖండసంజ్ఞకమిదంతత్సూతికారోగహృత్ । తృట్ఛర్దిజ్వరదాహశోషశమనంసశ్వాసకాసాపహం । ప్లీహవ్యాధివినాశనంకృమిహారంమందాగ్నిసందీపనం॥

తా॥ ఆవునెయ్యి ౨ పలములు - ఆవుపాలు ౨ ప్రస్థములు- కలకండచూర్ణము ౫౦ పలములు - శొంఠిచూర్ణము ౪ ప్రస్థము - యిటులవీటిన్నిటిని వాకటిగచేర్చి బెల్లములో పాకముజేసి, అందు ధనియాలచూర్ణము ౩ పలములు, సోపుచూర్ణము ౫ పలములు, వాయువిడంగ

ములు - జీలకఱ్ఱ - నల్లజీలకఱ్ఱ - త్రికటుకములు - తుంగముస్తలు - తమాలపత్రి - నాగకేసరములు - లవంగపట్ట - పిన్నయేలకలు వీటిచూర్ణములు ప్రత్యేకము ౧ పలముచేర్చి కలియబెట్టి దించుకొనవలెను. ఇది నాగరఖండమనిజెప్పబడును. దీనిని శరీరాగ్నిబలాను గుణముగసేవించిన సూతికారోగము, దప్పి, వాంతి, జ్వరము, సర్వాంగతాపము, శోష, శ్వాసకాసములు, ప్లీహరోగము, క్రిమిరోగము అగ్నిమాంద్యము యివి హరించును.

సోమరోగనిదానము.

శ్లో॥ స్త్రీణామతిప్రసంగేనశోకాచ్చాపిశ్రమాదపి । అతిసారకయోగార్వాగరయోగాత్తథైవచ ॥ ఆపస్సర్వశరీరస్థాఃక్షుభ్యంతిప్రస్రవంతిచ । తతస్తాఃప్రచ్యుతాఃస్థానాన్మూత్రమార్గంవ్రజంతిహి ॥ ప్రసన్నావిమలాశ్శీతానిర్గంధానీరుజాస్సితాః । స్రవంతిచాతిమాత్రంతాస్సానశక్నోతిదుర్బలా ॥ వేగంధారయితుంతాసాంనవిందతిసుఖంక్వచిత్ । శిరశ్శిథిలతాతస్యాముఖంతాలుచశుష్యతి । మూర్ఛాజృంభాప్రలాపశ్చత్వగ్రూక్షాచాతిమాత్రతః ॥ భక్ష్యైర్భోజ్యైశ్చపేయైశ్చనతృప్తింలభతేసదా । సంధారణాచ్ఛరీరస్యతాఆపస్సోమసంజ్ఞితాః । తతస్సోమక్షయాత్స్త్రీణాంసోమరోగఇతిస్మృతః॥

తా॥ పురుషసంయోగాధిక్యమువలనను, అతిదుఃఖమువలనను, అధికశ్రమవలనను, అతిసారరోగమువలనను, విషసంబంధమువలనను స్త్రీలయొక్క సర్వాంగమునందలి శరీరధారకమైన ఉదకములు దుష్టంబులై తమతమస్థానములనువిడచి, మూత్రమార్గమును జెంది నిర్మలముగ, చల్లగ నిర్గంధముగ - బాధలేక - తెల్లగ - మిక్కుటముగ స్రవించుచుండును. దీనిచే స్త్రీలుదుర్బలులై ఆమూత్రవేగమును నడ్డగించుటకు అశక్తులై కష్టమును జెందుచుందురు. మరియు అట్టి స్త్రీలకు, తలనొప్పి, ముఖము దవడలు శుష్కించుట, మూర్ఛ, ఆవలింత, పలవరింత, చర్మము రూక్షముగనుండుట, భక్ష్యభోజ్యపేయాదులను విశేషముగ భుజించినను తృప్తిపొందకయుండుట, యిట్టియుపద్రవములుకలుగును. ఇది సోమ



రోగమనీ బరగును. సోమమనగా:—శరీరమును ధరించునట్టి సర్వాంగములలోనుండు వుదకము. అట్టివుదకము క్షయించుటవలన స్త్రీలకుకలుగురోగము సోమరోగమని జెప్పంబడును॥

సోమరోగచికిత్స.

శ్లో॥ కదళీనాంఫలంపక్వంధాత్రీఫలరసంమధు । శర్కరాసహితంఖాదేత్సోమధారణముత్తమం ॥ మాషచూర్ణంసమధుకవిదారీమధుశర్కరాం । పయసాపాయయేత్ప్రాతస్సోమధారణముత్తమం॥

తా॥ బాగుగపండిన అరటిపండు - వుసిరికపండ్లరసము - తేనె- శర్కర వీటినన్నిటినిచేర్చి భక్షించిన సోమరోగము నివర్తియగును. మరియు మినుపపిండి - యష్టిమధుకచూర్ణము - నేలగుమ్మడుచూర్ణము- తేనె - శర్కర - వీటిని వొకటిగకలిపి సేవించి ఆవుపాలనుత్రాగిన సోమరోగము నివర్తియగును.

శ్లో॥ సఏవసరుజస్సోమస్స్రవేన్మూత్రేణశేష్మహుః । తత్రైలాపత్రచూర్ణేనపాయయేత్తరుణీంసురాం॥

తా॥ సోమరోగము, శూలలతోకూడ స్రవింపుచుండినను, మూత్రముతోకూడ పలుమారు స్రవింపుచుండినను, ఏలకలు - తమాలపత్రము వీటినిసమభాగములుగచూర్ణించి మద్యములోకలిపి పానముజేసిన సోమరో॰ము హరించును.

శ్లో॥ శ్రీపర్ణీరసకల్కాభ్యాంతైలంసిద్ధంతిలోద్భవం । తత్తైలంతూలకేనైవస్తనస్యోపరిధారయేత్। పతితావుత్థితౌస్త్రీణాంభవేయాతాంపయోధరౌ ॥ సుతనుకరోతిమధ్యంపీతంమథితేనమాగధీమూలం । స్యాచ్ఛిథిలాపిచగాఢాసురగోపాభ్యంగతోయోనిః॥

తా॥ గుమ్మడుఆకురసము - గుమ్మడుఆకుకల్కము వీటికిసమము నువ్వులనూనె యిటులవొకటిగజేర్చి తైలపాకముగకాచి, ఆతైలమును ప్రత్తిలోతడిపి వాలిన స్తనములపై ధరించుచుండిన నవిదృఢపడి ఊర్ధ్వముఖములుగినగును. నీళ్లుచేర్చకుండా చిలికిన ఆవుపెరుగులో మోడిచూర్ణమునుచేర్చి త్రాగిన శిథిలమైన గుహ్యము దృఢమగును. మరియు సురగోపలను ఓషధినినూరి గుహ్యమునకు లేపనముజేసిన ఘనీడమగును.

END OF
TITLE